
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM








మహబూబ్‌నగర్ : fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 99 పేజీలు : 10+4 వెల : 6.50


# ఫస్టియర్‌లో మేడ్చల్ సెకండియర్‌లో ములుగు టాప్

## ఇంటర్‌లో బాలికలదే ఆధిక్యం

### ఫలితాలు విడుదల చేసిన విద్యామంత్రి సబిత

### అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రెండువారాల్లోనే

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో ఈ ఏడాది కూడా బాలికలే టాప్‌లో ఉన్నారు. బాలుర కంటే బాలికల ఉత్తీర్ణతా శాతం ఎక్కువగా ఉంది. ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలను విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి మంగళవారం నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో విడుదల చేశారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్, సీఈవో జయప్రదబాయి, జాయింట్ సెక్రటరీ (ఎగ్జామ్స్) వై శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ(అడ్మినిస్ట్రేషన్) భీంసింగ్, జాయింట్ సెక్రటరీ(అకడమిక్స్) వసుంధర, సీజీజీ డైరక్టర్ జనరల్ రాజేంద్ర నిమ్జే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో 61.68 శాతం ఉత్తీర్ణత సాధించగా.. ద్వితీయ సంవత్సరంలో 63.49 శాతం మంది పాసయ్యారు. రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 జరిగిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు 9,48,153 మంది హాజరయ్యారు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1473 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. 26000 మంది ఇన్విజిలేటర్లను పరీక్షలకు వినియోగించారు. జవాబు పత్రాల మూల్యాంకనంను 15 కేంద్రాల్లో 13000 మందితో నిర్వహించారు. జూన్ 4 నుంచి ఇంటర్ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను రెండు సెషన్స్‌లలో నిర్వహించనున్నట్టు తెలిపారు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు ఈ నెల 10 నుంచి 16లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ≫2



మంగళవారం హైదరాబాద్‌లో ఇంటర్ ఫలితాలు విడుదల చేస్తున్న మంత్రి సబిత

## నేడు టెన్త్ ఫలితాలు 2లో

## నదిలో పడిన ప్రైవేటుబస్సు

### మధ్య ప్రదేశ్‌లో విషాదం

### 22 మంది మృతి, 20మందికిపైగా గాయాలు

**ఇండోర్, మే 9:** మధ్యప్రదేశ్‌లో ఘోరమైన రోడ్డుప్రమాదం జరిగింది. ఖర్గోన్ జిల్లాలోని ఓ నదీ వంతెనపైనుంచి ప్రైవేటు బస్సు ఒకటి అదుపు తప్పి నదిలో పడింది. ఈ ≫2





## పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టు 5లో

## నేటి నుంచి ఎంసెట్ పరీక్షలు

### నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదన్న నిబంధన

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్-2023 పరీక్షలు నేటి(బుధవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. 14 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. అయితే నేడు(బుధవారం), రేపు(గురువారం)అగ్రికల్చర్,ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఇందుకోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో ≫2

## యధావిధిగా పంచాయతీ కార్యదర్శుల సమ్మె 2లో

## సిఎం కెసిఆర్ ముఖ్య సలహాదారుగా సోమేశ్ 3లో

# 'ఉగ్ర' కలకలం!

### హైదరాబాద్‌లో ఐదుగురు, భోపాల్‌లో 11 మంది అరెస్టు

### పట్టుబడిన వారంతా హెచ్‌యుటి మద్దతుదారులే

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి ఉగ్రకలకలం రేగింది. తెలంగాణరాష్ట్రం ఏర్పాటయ్యాక రెండవసారి హైదరాబాద్ కేంద్రంగా ఉగ్రవాద కార్యకలాపాలు వెలుగు చూశాయి. హైదరాబాద్‌లో పాటు మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో హిజ్బ్ ఉత్ తహరీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన టెర్రరిస్టులు కార్యకలాపాలు సాగిస్తున్నట్లు, యువతను జిహాదీ వైపు మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కేంద్ర నిఘా వర్గాలు అందించిన సమాచారంతో మధ్యప్రదేశ్ యాంటి టెర్ర రిస్టు వింగ్ (ఎటిఎస్), తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ పోలీసులు శివార్లలోని జగద్గిరిగుట్టతో పాటు నగరంలోని దక్షిణ, పశ్చిమ మండల పరిధుల్లో దాడులు నిర్వ హించి ఐదుగురు ఉగ్రవాదులను అరెస్టు చేశారు. ఇదే సమయంలో భోపాల్‌లో అక్కడి ఎటిఎస్ పోలీసులు దాడులు చేసి ఇదే సంస్థకు చెందిన మరో 11 మందిని అరెస్టు చేశారు. కాగా హైదరాబాద్‌లో పట్టుబడ్డ వారిలో మధ్య మండలంలోని ఓ రాజకీయ నేతకు చెందిన వైద్య కళాశాలలో హెచ్ఓడిగా వున్న మహమ్మద్ సలీంతో పాటు దక్షిణ మండల పరిధిలో డెంటిస్ట్‌గా వున్న షేక్ జునైద్, మరో బడా కంపెనీలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్న అబ్దుల్ రహమాన్, రోజువారి ≫2



## బిజెపి, కాంగ్రెస్‌కు అగ్ని పరీక్ష నేడే

### పోలింగ్‌కు కర్ణాటక రెడీ

**బెంగళూరు, మే 9:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం అయింది. బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటలవరకూ పోలింగ్‌నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లుచేసారు. 224 స్థానాలకుగాను ఒకే విడతలో బుధవారం పోలింగ్ జరుగుతుంది. గతంలో 113 స్థానాలు గెలిచిన పార్టీ అధికారంకోసం మరోసారి పట్టుబిగిస్తోంది. ఇప్పటికే ఎన్నికల పోలింగ్‌కుసంబంధించి అన్ని రకాల ఏర్పాట్లుపూర్తిచేసిన యంత్రాంగం ఇవిఎంలను పోలింగ్‌కేంద్రాలకు తరలించారు. బెంగళూరులోని ప్యాలెస్ రోడ్డులోని పోలింగ్‌కేంద్రాల్లో ముఖగుర్తింపును సైతం అమలుచేస్తున్నారు. మొత్తం 5.21 కోట్లమంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 2.59కోట్లమంది మహిళా ఓటర్లు కాగా 2.62 కోట్ల మంది పురుషులున్నారు. కర్ణాటకలో తొలిసారి 9.17 లక్షలమంది ఈసారి ఓటుహక్కు వినియోగించుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 58,282 పోలింగ్‌స్టేషన్లను సిద్ధంచేసింది. వీటిలో 1320 ≫2

## కన్నడ ఎన్నికలపై తెలుగు రాష్ట్రాల్లో జోరుగా బెట్టింగ్ 7లో





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. *Terms and conditions apply. Creative Visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass shade on the vehicle is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Cumulative sales. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Maruti Suzuki Subscribe is available in Hyderabad only. Above offer is valid till 31st May 2023.



రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా మంగళవారం కోల్‌కతాలో ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం.. మరో నలుగురి అరెస్టు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో అరెస్టుల పర్వం కొనసాగుతూనే వుంది. ఈ స్కాంలో మొదటగా వెలుగుచూసిన ఏఈ ప్రశ్నా పత్రం లీక్‌కు సంబంధించి ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు మరో నలుగురిని అరెస్టు చేశారు. వీరంతా ఈ కేసులో మొదటి ముద్దా యి ప్రవీణ్ నుంచి ఈ ప్రశ్నాపత్రాన్ని కొన్నట్లు తేలింది. ఇందుకోసం పదిలక్షల రూపాయలకు పైగా డబ్బులు ఇచ్చినట్లు తేలింది. తాజాగా అరె స్టయిన నలుగురితో కలిపితే ఈ స్కాంలో అరెస్టయిన వారి సంఖ్య 27కు చేరింది.

# 'ఉగ్ర' కలకలం!

>> కూలీలుగా వున్న మహమ్మద్ అబ్బాస్, హమీద్‌లు వున్నారు. మరో ఉగ్రవాది సల్మాన్ కోసం గాలిస్తున్నారు. వీరంతా ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారుగా తెలుస్తోంది. కొన్నేళ్ల క్రితం వీరంతా హైదరాబాద్‌కు వలసవచ్చి యువతను ఉగ్రవాదం వైపు మళ్లించేందుకు వ్యూహాలు పనుతున్నారని తేలింది. కాగా హైదరాబాద్‌లో పట్టుబడ్డ ఉగ్రవాదుల నుంచి ఎయిర్ పిస్టళ్లతో పా టు పిల్లెట్లు, జిహాది సాహిత్యం, మరికొంత పేలుడు సామాగ్రి లభ్యమయ్యింది. వీరిని మధ్యప్రదేశ్ ఎటిఎస్ పోలీసులు విమానంలో భోపాల్‌కు తరలించారు. కాగా ఈ ఘటనపై తెలంగాణ పోలీసు శాఖ ఎలాంటి ప్రకటన విడుదల చేయక పోవడం గమనార్హం.

హైదరాబాద్ కేంద్రంగా మరోసారి ఉగ్రవాదుల కుట్ర భగ్నమయ్యింది. ప్రపంచ దేశాలను కొంతకాలం క్రితం వరకు వణికించిన ఐసిస్ తరహాలో ఉగ్రవాదాన్ని పెంచి పో షించేందుకుగానూ మధ్య ఆసియా, తూర్పు ఆసియాలోని పలు దేశాల్లో బలంగా వున్న హెచ్‌యుటి భారత్‌లో వేళ్లానుకునేందుకు ప్రయత్నాలు చేయడంపై పక్కా సమా చారం అందుకున్న కేంద్ర నిఘా వర్గాలు దీనిపై మధ్యప్రదేశ్, తెలంగాణ పోలీసులను అప్రమత్తం చేశాయి. 2010లో ఢిల్లీలోని బాట్లా హౌస్ వద్ద ఇజ్రాయిల్ రాయబా రులతో పాటు వారి కుటుంబ సభ్యులు, ఆ దేశానికి చెందిన వారు గుమికూడిన చోట్ల ఇదే హెచ్‌యుటి ఉగ్రవాదులు పేలుడుకు పాల్పడడంసంచలనం రేపింది. అంతకు ముందు ముంబాయిలోని తాజ్‌మహల్ హోటల్‌ను లక్ష్యంగా చేసుకుని ఐఎస్ఐ ఉ గ్రవాదులు దాడులు చేసిన సమయంలోనూ ఇజ్రాయిల్ దేశస్థులను టెర్రరిస్టులు టార్గెట్ చేశారు. ముంబాయి దాడుల్లో మరణించిన వారిలో ఇజ్రాయిల్ దేశానికి చెందిన వారు కూడా వున్నారు. ఇక తాజా విషయానికి వస్తే హెచ్‌యుటి కొంత కాలంగా భారత్‌లో బలపడేందుకు ప్రయత్నాలు చేయసాగింది. ఐసిస్ తరహాలో తాము బలప డాలని హెచ్‌యుటి లక్ష్యం. ఈ క్రమంలోనే పొరుగు దేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో ఈ సంస్థకు పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు వున్నారు. అయితే భారత్‌లో ఈ సంస్థ ఆటలు సాగడం లేదు. కొందరు ఉగ్రవాదులు భోపాల్‌తో పాటు హైదరాబాద్‌లో మకాం వేసినట్లు, వీరంతా ఆయా ప్రాంతాల లోని యువతను జీహాది వైపు మళ్లించేందుకు ప్రయత్నాలు చేయసాగారు. ఇందులో భాగంగా మహమ్మద్ సలీం అనే వైద్యుడు నగరంలోని ఓ ప్రముఖ వైద్య కళాశాల లో కీలక విభాగానికి హెచ్‌ఓడిగా వున్నాడు. ఇతగాడు ఆ కాలేజిలో అనేక మంది యువకులను జీహాది వైపు మళ్లించేందుకు ప్రయత్నించినట్లుగా సమాచారం. ఇదే సమ యంలో పాతబస్తీలో డెంటిస్టుగా వున్న షేక్ జునైద్, జగద్గిరిగుట్టలో వుంటున్న అబ్దుల్ రహమాన్ (ఇతను ఓ బడా సంస్థలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్నాడు), నగరంలోని పలుచోట్ల రోజువారి కూలీలుగా పనిచేస్తున్న అబ్బాస్, హమీద్‌లు కూడా హెచ్‌యుటిలో కీలకంగా వున్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. కాగా ఈ సమా చారం ఆధారంగా మధ్యప్రదేశ్ ఎటిఎస్, తెలంగాణ సిఐ సెల్ పోలీసులు మంగళవారం నాడు హైదరాబాద్‌లోని పటుచోట్ల సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి ఈ ఐ దుగురిని అరెస్టు చేశారు. వీరితో పాటు వున్న సల్మాన్ అనే వ్యక్తి పారిపోగా అతని కోసం గాలించసాగారు. కాగా పట్టుబడ్డ ఐదుగురు ఉగ్రవాదుల వద్ద ఎయిర్ పిస్టళ్లతో పాటు పిల్లెట్లు, జీహది సాహిత్యం, కొంత పేలుడు సామాగ్రి, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. వీరిని వెంటనే విమానంలో భోపాల్‌కు తరలించారు. కాగా ఇదే సమ యంలో వీరిఅనుచరులు 11మందిని భోపాల్‌లో అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. ఇదిలావుండగా మధ్యప్రదేశ్‌తో పాటు తెలంగాణలో తమ రాష్ట్ర పోలీసులు హెచ్‌యుటి ఉగ్రవాదుల కోసం దాడులు నిర్వహించారని, ఈ సందర్భంగా 16 మంది ఉ గ్రవాదులు పట్టుబడ్డారని మధ్యప్రదేశ్ హోం మంత్రి నరోత్తం మిశ్రా మంగళవారం సాయంత్రం భోపాల్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. పట్టుబడ్డ ఉగ్రవాదు ల్లో 11 మంది భోపాల్‌లో, ఐదుగురు తెలంగాణలో దొరికారని ఆయన తెలిపారు.

# నేడు టెన్త్ ఫలితాలు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 3 నుంచి 13 వరకు జరిగిన 10వ తరగతి పరీక్షల ఫలితాలు నేడు(బుధవారం) వెలువడనున్నాయి. ఎస్ఎస్‌సీ ఫలితాలను నేడు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి మధ్యాహ్నం విడుదల చేయనున్నారు. ఫలితాలను హైదరాబాద్‌లోని ఎస్‌సీఈఆర్‌టీ సమావేశ మందిరంలో విడుదల చేయనున్నారు. 10వ తరగతి విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనం ప్రక్రియను రాష్ట్ర వ్యాప్తంగా 18 కేంద్రాల్లో నిర్వహించారు. ఈ ఏడాది నుంచి ఎస్ఎస్‌సీ విద్యార్థులకు 11 పేపర్లకు బదులుగా కేవలం 6 పేపర్లతోనే పరీక్షలను నిర్వహించగా.. వాటికి సంబంధించిన జవాబుపత్రాల మూల్యాంకనం ప్రక్రియను గత నెల 23తో ముగిసింది. ఆ తరువాత ఫలితాల ప్రాసెస్‌కు సంబంధించిన డీకోడింగ్ తదితర ప్రక్రియను పూర్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలకు 4,64,620 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 99 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:09/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 775328
2nd Prize Rs.7000/- 04895
3rd Prize Rs.3500/-
11468 22537 27714 35422 38078
50308 58606 69870 79992 94841
4th Prize Rs.200/-
1025 1108 1365 3399 4546 6212 6851
7685 7921 9518
5th Prize Rs.100/-
0595 1241 2192 2703 3372 4063 4231
7644 8261 8792
6th Prize Rs.50/-
0156 1885 3393 4371 6334 7774 9509
0341 1938 3397 4441 6399 7856 9523
0358 1982 3471 4566 6442 7907 9616
0404 2010 3546 4653 6451 7987 9747
0562 2109 3702 5042 6486 8369 9783
0626 2298 3752 5301 6725 8637 9856
0758 2510 3756 5489 6745 8673 9859
0862 2643 3759 5638 6898 8864 9922
0959 2647 3810 5703 7006 8898 9971
1028 2772 3824 5842 7117 9118 9986
1318 2857 3949 6009 7409 9120
1323 2861 4058 6073 7434 9233
1574 3126 4068 6078 7561 9355
1776 3279 4170 6121 7725 9464
1858 3379 4238 6124 7753 9482

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 564531
2nd Prize Rs.7000/- 98529
3rd Prize Rs.3500/-
10812 13551 18300 24150 31861
79403 86739 87931 93236 96790
4th Prize Rs.200/-
1041 2034 3051 3760 3806 3889 6082
7277 9435 9863
5th Prize Rs.100/-
0761 1383 2312 2444 2651 3722 3924
6479 7022 7538
6th Prize Rs.50/-
0007 2354 3577 5463 6832 8284 9423
0204 2419 3907 5524 6834 8393 9485
0280 2533 3970 5531 7032 8526 9537
0311 2654 3999 5571 7108 8680 9580
0400 2678 4201 5645 7225 8919 9656
0424 2749 4255 5725 7272 8988 9811
0504 2782 4290 5806 7275 9090 9822
0628 2824 4310 6097 7397 9097 9864
0639 2855 4697 6218 7428 9113 9896
0715 3035 5188 6328 7513 9160 9900
1048 3046 5234 6331 7517 9245
1687 3047 5271 6342 7613 9252
1752 3072 5290 6366 7839 9275
2072 3120 5327 6489 8018 9317
2144 3423 5432 6744 8268 9332

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:09/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 667723
2nd Prize Rs.7000/- 27859
3rd Prize Rs.3500/-
08767 09945 24092 31120 47907
53592 58893 72554 79635 98207
4th Prize Rs.200/-
1254 3370 3432 5868 5948 6112 8949
9003 9057 9672
5th Prize Rs.100/-
0776 2143 3023 4289 4455 5625 8643
9696 9753 9882
6th Prize Rs.50/-
0023 1815 3639 4772 6279 7139 8751
0086 1884 3808 4865 6312 7165 8807
0154 2002 3810 4947 6609 7221 8814
0168 2135 3815 5037 6628 7438 8898
0194 2173 3831 5238 6653 7478 8932
0359 2198 3918 5489 6657 7547 9015
0396 2319 4060 5646 6689 7688 9086
0617 2525 4204 5653 6694 7716 9369
0659 2544 4547 5704 6697 7746 9924
0714 2574 4557 5934 6861 8189 9935
0984 2950 4641 5939 6865 8280
0995 3161 4650 6033 6928 8304
1280 3244 4692 6046 6952 8331
1368 3467 4720 6207 7068 8489
1417 3637 4734 6230 7088 8562

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 236845
2nd Prize Rs.7000/- 18804
3rd Prize Rs.3500/-
10975 24200 32916 36692 53697
55665 68540 70162 87025 93070
4th Prize Rs.200/-
2827 4723 5163 5603 5775 6662 7834
9013 9515 9816
5th Prize Rs.100/-
1360 1994 2007 2574 3214 5498 5611
6938 8720 9652
6th Prize Rs.50/-
0195 1682 3377 4977 6254 7343 9057
0210 1702 3575 5065 6545 7347 9149
0212 2206 3578 5157 6569 7742 9191
0337 2276 3619 5217 6633 8061 9247
0351 2329 3713 5222 6652 8301 9279
0482 2672 3914 5339 6714 8429 9291
0529 2677 3965 5343 6752 8501 9385
0593 2685 4171 5347 6788 8609 9455
0931 2778 4493 5627 6913 8626 9675
0951 2809 4539 5731 6953 8635 9873
1239 2832 4773 5767 6986 8659
1267 2885 4774 5838 7004 8667
1400 3138 4775 5920 7151 8858
1438 3310 4779 6013 7206 8870
1566 3315 4896 6021 7231 8941

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:09/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 326159
2nd Prize Rs.7000/- 01541
3rd Prize Rs.3500/-
04074 16752 19006 20650 47192
66574 68582 74376 88579 99610
4th Prize Rs.200/-
0010 0067 2366 2719 3028 4333 6659
7774 9147 9758
5th Prize Rs.100/-
1298 2878 5921 6377 7148 7223 7977
8292 8397 8740
6th Prize Rs.50/-
0218 1119 2090 3377 5634 7075 9267
0307 1285 2146 3485 5749 7108 9281
0337 1310 2277 3610 5780 7622 9286
0388 1505 2329 4248 5781 7905 9352
0454 1543 2341 4429 5852 7908 9544
0490 1593 2462 4512 5895 7937 9652
0591 1614 2556 4603 5968 8014 9683
0645 1702 2625 4682 6072 8394 9774
0870 1712 2700 5024 6138 8439 9841
0875 1720 2966 5041 6242 8611 9891
0880 1807 3034 5049 6479 8728
0941 1827 3037 5121 6547 9058
0946 1841 3056 5183 6822 9115
1105 1857 3244 5316 6837 9122
1106 1905 3271 5435 6868 9139

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 728296
2nd Prize Rs.7000/- 63310
3rd Prize Rs.3500/-
20392 20596 27594 29690 35169
39001 63041 64617 87421 87594
4th Prize Rs.200/-
1434 2891 3155 4878 6228 7956 8159
8640 8879 9110
5th Prize Rs.100/-
2050 2312 2606 2839 4490 4804 6229
6485 7098 8770
6th Prize Rs.50/-
0170 1264 3419 4448 6270 7729 8638
0249 1346 3570 4459 6278 7775 8796
0293 1377 3636 4876 6283 7781 8974
0300 1508 3694 4993 6336 7791 8990
0528 1534 3725 5115 6443 7841 9237
0551 1587 3749 5156 6615 7843 9302
0557 1837 3750 5232 6756 7914 9347
0635 1961 3812 5265 6831 7954 9384
0640 2377 3887 5411 6856 8002 9953
0682 2585 3935 5685 6882 8066 9994
0687 3095 3961 5827 6962 8132
0763 3114 3982 5874 6991 8377
0933 3154 4190 5982 7381 8429
1013 3181 4192 6226 7503 8602
1134 3189 4226 6258 7610 8615

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:09/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 717641
2nd Prize Rs.7000/- 19719
3rd Prize Rs.3500/-
06283 16480 18505 22105 23184
35341 38779 42880 61337 72562
4th Prize Rs.200/-
0146 1004 4365 5123 5508 7916 8739
8843 9310 9609
5th Prize Rs.100/-
0140 0386 1271 2107 4142 4704 6026
6045 9302 9626
6th Prize Rs.50/-
0010 2275 3203 4588 5768 7325 8990
0092 2341 3233 4666 5806 7675 9021
0241 2375 3291 4876 5919 7708 9177
0245 2380 3794 4887 5975 7711 9207
0261 2397 3864 4984 6040 7739 9239
0272 2517 3893 5216 6050 8008 9327
0832 2559 3958 5254 6159 8039 9333
1248 2606 4005 5328 6287 8193 9853
1371 2773 4149 5436 6312 8234 9854
1609 2823 4154 5451 6313 8368 9928
1798 2843 4252 5519 6548 8409
1804 2894 4374 5628 6749 8520
1829 2899 4418 5649 7001 8629
2055 3006 4532 5739 7124 8633
2242 3069 4578 5743 7280 8791

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 551252
2nd Prize Rs.7000/- 25146
3rd Prize Rs.3500/-
02297 28350 31435 41420 56339
61571 65609 66507 68162 89374
4th Prize Rs.200/-
1847 1978 2367 2553 2793 5455 6797
7991 8627 9783
5th Prize Rs.100/-
4986 5074 5355 7100 7106 7410 8160
8187 8371 9672
6th Prize Rs.50/-
0154 1399 1958 3413 5875 7013 8242
0312 1449 1987 3593 5893 7134 8323
0322 1570 2334 3595 5894 7142 8369
0358 1607 2397 3688 5913 7181 8708
0378 1619 2432 3690 6028 7251 8753
0396 1628 2491 3742 6121 7330 8808
0421 1639 2671 3745 6413 7387 8813
0481 1642 2744 3908 6519 7611 8893
0611 1692 2877 3914 6631 7716 8915
0795 1725 3002 3934 6746 7800 9174
0868 1760 3007 4148 6750 7826
0883 1875 3069 4372 6755 7918
0922 1894 3143 4481 6822 8041
0973 1907 3321 4501 6959 8153
1085 1925 3338 5287 7009 8237

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:09/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 936136
2nd Prize Rs.7000/- 27939
3rd Prize Rs.3500/-
03416 06288 40132 49611 49833
56007 57736 70587 80332 80356
4th Prize Rs.200/-
0384 2101 2516 2915 3381 3452 3653
7844 8076 9041
5th Prize Rs.100/-
2032 2611 3187 3309 6197 6818 7027
7065 8275 9742
6th Prize Rs.50/-
0067 1260 2735 4009 5970 7720 9192
0165 1404 2835 4059 6031 7810 9371
0273 1433 2913 4171 6126 7857 9474
0289 1569 2996 4174 6330 8028 9509
0304 1636 3050 4175 6367 8304 9589
0439 1914 3130 4203 6744 8329 9595
0483 1928 3176 4784 6846 8521 9613
0489 1972 3429 4851 6868 8562 9642
0560 2202 3538 4879 6874 8596 9786
0629 2213 3610 5180 6961 8698 9860
0650 2324 3727 5238 6979 8733
0743 2363 3749 5275 7006 8807
0764 2381 3756 5330 7194 8867
0920 2419 3978 5558 7248 8884
1203 2671 3996 5728 7667 9005

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 734400
2nd Prize Rs.7000/- 56311
3rd Prize Rs.3500/-
20624 21851 36918 50300 51403
53926 63880 84832 85994 91485
4th Prize Rs.200/-
3212 3596 3710 3816 3924 4020 5848
6315 6692 7488
5th Prize Rs.100/-
1462 2221 4182 4570 4916 6508 6613
7860 7882 9990
6th Prize Rs.50/-
0095 1591 2726 4297 5677 7182 8985
0293 1745 2802 4343 5711 7403 8993
0360 1809 3094 4378 5728 7423 9007
0630 1886 3199 4424 5858 7527 9116
0707 1944 3208 4564 5974 7682 9491
0926 1968 3275 4749 5993 7750 9613
1006 2072 3323 4831 6051 7875 9629
1171 2104 3446 4876 6062 7922 9739
1241 2355 3478 5034 6151 7997 9754
1249 2387 3493 5236 6372 8227 9899
1369 2439 3547 5288 6420 8228
1401 2533 3644 5375 6681 8315
1450 2563 3748 5392 6810 8665
1461 2686 3758 5515 6813 8788
1472 2713 3888 5530 7168 8809

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:09/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 735920
2nd Prize Rs.7000/- 57515
3rd Prize Rs.3500/-
13534 24328 35487 46940 57236
68104 68635 81346 81844 92709
4th Prize Rs.200/-
1236 1348 3119 3415 5405 6273 8049
8738 8963 9575
5th Prize Rs.100/-
0495 1138 1689 4098 5186 6176 7980
8043 8754 9898
6th Prize Rs.50/-
0046 1901 3009 4573 6066 7350 9269
0150 2091 3136 4609 6073 7487 9311
0187 2161 3158 4685 6279 7543 9314
0239 2168 3159 4807 6292 7591 9349
0344 2247 3291 4860 6444 7675 9493
0432 2301 3853 5022 6687 7710 9608
0863 2407 3901 5255 6708 7948 9651
1080 2489 3947 5480 6715 8380 9667
1219 2507 3955 5526 6843 8422 9953
1390 2521 3972 5543 6855 8717 9994
1599 2601 4017 5578 7067 8768
1653 2619 4196 5681 7103 8844
1657 2687 4224 5830 7124 9118
1740 2723 4456 5871 7150 9165
1827 2999 4515 5888 7276 9240

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 523912
2nd Prize Rs.7000/- 34980
3rd Prize Rs.3500/-
12801 23145 34671 45844 56569
67223 78672 89462 91544 91703
4th Prize Rs.200/-
1303 1991 2093 2757 4736 5905 8068
8384 8442 8620
5th Prize Rs.100/-
0511 2958 4303 4471 4749 4901 4939
5722 7940 8477
6th Prize Rs.50/-
0137 1541 3094 4485 6453 7903 9052
0266 1643 3173 4729 6571 7989 9131
0307 1905 3437 4984 6671 8003 9181
0404 1913 3553 5115 6857 8118 9314
0474 2160 3590 5153 6975 8123 9481
0643 2179 3718 5281 7021 8293 9572
0681 2239 3763 5408 7174 8443 9611
0936 2271 3855 5565 7314 8447 9703
0956 2491 3894 5698 7392 8470 9763
0964 2734 3958 5805 7467 8594 9977
1228 2775 3978 5812 7615 8769
1254 2789 4051 6017 7657 8784
1266 2848 4261 6164 7678 8813
1331 2870 4289 6262 7712 8856
1427 3093 4461 6402 7726 8899

# నదిలో పడిన ప్రైవేటుబస్సు

>> ఘటనలో 22 మంది మృతిచెందగా మరో 20 మందికిపైగా గాయపడ్డారు. ప్రమాదసమయంలో బస్సులో 50 మందివరకూ ఉన్నట్లు తెలుస్తోంది. ఖర్గోన్‌నుంచి ఇండోర్‌వెళుతుండగా ఈఘటన జరిగింది. మంగళవారం ఉదయం 8.40 గంటలకు ఈప్రమాదం చోటుచేసుకుంది. బోరాడ్‌నదిలోని ఇనుపవంతెనపైనుంచి ఈ బస్సు పడిపోయింది. ఈ వంతెన డోంగర్‌గాంవ్ గ్రామంలో ఉంది. గాయపడినవారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్సలు చేయిస్తున్నట్లుప్రకటించారు. ఈ ప్రమాదంపై పోలీసులు దర్యాప్తుచేస్తున్నట్లు హోంమంత్రి నరోత్తమ్‌మిశ్రా తెలిపారు. ప్రమాద సంఘటనపై సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు 4లక్షలు, గాయపడిన వారికి 50వేలు స్వల్పంగా గాయపడినవారికి 25వేల వంతునసాయం ప్రకటించారు. ప్రధానికార్యాలయం సైతం నష్టపరిహారంప్రకటించింది. మృతుల కుటుంబాలకు రెండులక్షలు, క్షతగాత్రులకు 50వేల చొప్పున ఇస్తున్నట్లు పిఎంఒ వెల్లడించింది.

# బిజెపి, కాంగ్రెస్‌కు అగ్ని పరీక్ష నేడే

>> కేంద్రాలను మహిళా అధికారరలే నిర్వహిస్తారు. స్టేషన్‌కు సగటున 883 మందిప్రజలు ఓట్లువేయనున్నారు. కర్ణాటకలోని మొత్తం ఓటర్లలో 17శాతం లింగాయత్‌లు, 15శాతం మంది వొక్కలిగలు, 35శాతం ఒబిసిలు, 18శాతం ఎస్సీఎస్టీలు, 12.92శాతం ముస్లింలు, మూడుశాతం బ్రాహ్మణులు ఉన్నారు. ఈసారి కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా ముఖగుర్తింపు విధానాన్ని అమలుచేస్తున్నారు. ఈ వ్యవస్థలో పోలింగ్‌స్టేషన్‌లోని ఓటర్లు ఇసి చునావానా మొబైల్ అప్లికేషన్ ఉపయోగించాలి. ఇందుకోసం ఓటర్లు తమ ఫోటో గుర్తింపుకార్డు,నంబరు, మొబైల్ నంబర్ నమోదుచేసి ఓటిపిని జనరేట్‌చేయాలి. ఓటిపివచ్చినతర్వాత ఓటర్లు యాప్‌ద్వారా సెల్ఫీని అప్‌లోడ్‌చేయాల్సి ఉంటుంది. ఓటరు బూత్‌కు చేరినపుడు వెరిఫికేషన్‌కోసం వార ఇ ముఖాన్ని ముఖగుర్తింపు టెక్నాలజీ ఉపయోగించి స్కాన్‌చేస్తారు. అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి 224 స్థానాల్లో అభ్యర్థులను పోటీకి దించింది. ప్రతిపక్ష కాంగ్రెస్ 223 స్థానాల్లో అభ్యర్థులను పోటీకి దించితే దేవెగౌడ స్థాపించిన జనతాదళ్‌సెక్యులర్ పార్టీ 207గురిని బరిలోకి దించింది. ఆమ్‌ఆద్మీపార్టీ తరపున 209 మందిపోటీపడుతున్నారు. బిఎస్పీనుంచి 133మంది, జెడియు నుంచి 8 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సిపిఐనుంచి నలుగురుపోటీపడుతుండగా స్వతంత్రులు 918 మంది ఉన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లోఅన్ని పార్టీలకు కలిపి మొత్తం 2613 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. కర్ణాటకలో 224సీట్లు ఉండగా మేజిక్‌ఫిగర్ 113సీట్లు సాధించిన పార్టీ అధికారం చేపడు తుంది. ఎన్నికల్లోవిజయం కోసం అధికార బిజెపి చతురంగ బలాలను వినియోగించింది. ప్రధానిమోడీ ప్రత్యేకించి తన ఫోకస్ మొత్తంకర్ణాటకపైనే ఉంచారు. రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలునిర్వహించారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌కూడా రాహుల్ ప్రచారాన్ని హోరెత్తించింది. అస్వస్థతతో ప్రచారానికి దూరంగా ఉన్న ఎఐసిసిమాజీ అధ్యక్షురాలు సోనియా సైతం ఈసారి రాహుల్ వెంట కర్ణాటక ఎన్నికలప్రచారంలో పాల్గొన్నారు.

# నేటి నుంచి ఎంసెట్ పరీక్షలు

>> 1,15,292 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 12 నుంచి 14 వరకు ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షలను నిర్వహించనున్నారు. ఎంసెట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరును అమలు చేయనున్నారు. అభ్యర్థికి సంబంధించిన కుడిచేతి బొటనవేలుతో హాజరును తీసుకోనున్నారు. పరీక్ష కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అనుమతి ఇవ్వనున్నారు. కంప్యూటర్ బేస్డ్ విధానంలో పరీక్షలను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఒకరికి బదులు.. ఇతరులు పరీక్షకు హాజరు కాకుండా చూడటం కోసం బయోమెట్రిక్ హాజరును అమలు చేస్తున్నట్టు ఎంసెట్-2023 అధికారులు ప్రకటించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ టీఎస్ ఎంసెట్-2023 పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహిస్తున్నారు. ఉదయం సెషన్‌ను 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్న సెషన్ సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహించనున్నారు. 9 గంటల తరువాత నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించారు. 12 గంటలు ముగిసే వరకు ఎవరిని బయటికి పంపించరు. తెలుగురాష్ట్రాల నుంచి సుమారు 3.21లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఏప్రిల్ 30నుంచే విద్యార్థులు వారి హాల్ టికెట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అకాశం కల్పించారు. గత ఏడాది కంటే ఎక్కువ మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో అదనంగా 29 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. గత ఏడాది ఇంజనీరింగ్‌కు 108 కేంద్రాలను, అగ్రికల్చర్‌కు 86 కేంద్రాలను ఏర్పాటు చేయగా..ఈ ఏడాది ఇంజనీరింగ్‌కు 137 పరీక్షా కేంద్రాలను.. అగ్రికల్చర్‌కు 113 కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిలో తెలంగాణలో104 కేంద్రాలను.. ఏపీలో 33కేంద్రాలను ఏర్పాటు చేశారు. నేడు, రేపు జరిగే పరీక్షలకు తెలంగాణ రాష్ట్రంలో 94,551 మంది దరఖాస్తు చేసుకోగా.. ఆంధ్రప్రదేశ్ నుంచి 20,741 మంది దరఖాస్తు చేసుకున్నారు. రెండు రోజుల్లో 4 సెషన్‌లలో పరీక్షలను నిర్వహించనున్నారు.



బెంగళూరులో మంగళవారం ఎన్నికల సామాగ్రితో పోలింగ్‌కు సిద్ధమవుతున్న అధికారులు

# ఫస్టియర్‌లో మేడ్చల్ టాప్

>> ఉంటుంది. ఇంటర్‌లో ఫెయిలైన విద్యార్థులను తల్లిదండ్రులు మందలించకుండా.. వారిని దగ్గరకు తీసుకొని ఓదార్చి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురైనవారు సమస్య అని భావిస్తే వారి సమస్యల పరిష్కారానికి బోర్డులో సైకాలజిస్టులను అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. విద్యార్థులు తమ కలర్ మెమోలను మంగళవారం సాయంత్రం నుంచే డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు మంత్రి తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో బాలికలు ముందంజలో ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ పాసైన విద్యార్థులు తమ భవిష్యత్‌పై దృష్టి పెట్టాలని మంచి కోర్సులను ఎంచుకొని.. మంచి కాలేజీల్లో చేరాలని మంత్రి సూచించారు. ఇంటర్ ఫలితాల జారీకి కృషి చేసిన వారందరికీ మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 61.68 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా అందులో బాలికలు 68.68 శాతం కాగా బాలురు 54.66 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 63.49 శాతం ఉత్తీర్ణత సాధించగా అందులో బాలికల ఉత్తీర్ణత 71.57 శాతం ఉంటే బాలుర ఉత్తీర్ణత 55.60 శాతంగా ఉందన్నారు.సెకండియర్ జనరల్ ఫలితాల్లో ములుగుజిల్లా 85 శాతంతో మొదటి స్థానంలో ఉండగా, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా 81 శాతంతో రెండవ స్థానం.. ఇంటర్ మొదటి సంవత్సరంలో మేడ్చల్ జిల్లా 75 శాతంతో మొదటి స్థానంలో ఉండగా.. రంగారెడ్డి జిల్లా 73 శాతంతో రెండోస్థానంలో నిలిచిందన్నారు.

# వనపర్తి జిల్లాలో 'ఇంటర్' విషాదం

## ఓ విద్యార్థిని ఆత్మహత్య.. చావుబతుకుల్లో మరో విద్యార్థిని

**వనపర్తి ప్రతినిధి, మే 9 ప్రభాతవార్త:** బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాలు వనపర్తి జిల్లాలో విషాదాన్ని నింపాయి. కొత్తకోట పట్టణానికి చెందిన ఇంటర్ విద్యార్థిని ఫస్ట్ ఇయర్‌లో తక్కువగా వచ్చాయని ఇంట్లోనే ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకోగా మరో విద్యార్థిని ఆసుపత్రిలో చావు బతకుల మధ్య చికిత్స పొందుతున్న సంఘటన వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన ఇంటర్ విద్యార్థిని నవీన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతుంది. చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో తల్లి లక్ష్మి కుటుంబాన్ని పోషిస్తూ విద్యార్థిని నవీనను మహబూబ్‌నగర్‌లో ప్రైవేట్ కళాశాలలో చదివిస్తుంది. నవీన ప్రాణాలు తీసుకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కొత్తకోట పట్టణానికి చెందిన వెంకటేష్ పద్మల కుమార్తె నవ్య జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. బుధవారం విడుదలైన విడుదలైన ఫలితాల్లో అమ్మాయి నవ్య ఫెయిల్ కావడంతో దోమలకు ఉపయోగించే ఆల్ అవుట్ లిక్విడ్ తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. అపస్మారక స్థితిలోఉన్న విద్యార్థిని నవ్యను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి తరలించి కుటుంబ సభ్యులు చికిత్స అందిస్తున్నారు. విద్యార్థులు ఇంటర్‌లో ఫెయిల్ అవడం వల్ల ప్రాణాలు తీసుకోవద్దని పరీక్షలు మళ్లీ రాయవచ్చని జిల్లా ఎస్పీ రక్షిత కెమూర్తి విద్యార్థులకు సూచించారు.

# ఆర్మూర్‌లో మరో విద్యార్థి ఆత్మహత్య

**నిజామాబాద్, మే 9, ప్రభాతవార్త:** ఇంటర్మీడి యట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోవడం తో మనోవేదనకు గురైన విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన నిజామాబాద్ జిల్లా ఆర్మూరులో జరిగింది.ఆర్మూర్‌కు చెందిన ప్రజ్వల్ హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఉన్న ఒక ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి పరీక్షలకు హాజరయ్యాడు. మంగళవారం ఇంటర్ ఫలితాలు వెల్లడి కాగా ఉత్తీర్ణత సాధించ లేకపోయాడు. దీనితో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు.కుమారుడి మృతితల్లిదండ్రులకు తీరని వేదనను మిగిల్చింది. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోతే ఆత్మహ త్యలకు పాల్పడటం సరికాదని ఉపాధ్యాయులు, మానసిక నిపుణులు హెచ్చరికలు చేస్తున్నా కొందరు విద్యార్థులు తొందరపాటు చర్యలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

## వారం - వర్జ్యం

10-5-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి భరణి
పంచమి మ.03-15; పూర్వాషాఢ సా.05-48
వర్జ్యం రా.01-17 ల 02-46
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు లాభదాయకం.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వాహన యోగం.

**కర్కాటకం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**సింహం:** పాప కార్య చింతన మంచిది కాదని తెలుసుకుంటారు.

**కన్య:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**తుల:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. పాత రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**ధనస్సు:** వ్యాపారులకు బాగుంటుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**మకరం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన లాభం.

**కుంభం:** కుటుంబ సభ్యుల మధ్య ఐకమత్యం కొరవడుతుంది.

**మీనం:** సామాన్య ధన లాభం. దేశ సంచారం చేస్తారు. ఆరోగ్యం బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# యధావిధిగా పంచాయతీ కార్యదర్శుల సమ్మె

## ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చినా పట్టించుకోని వైనం

**హైదరాబాద్ మే 9 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీరాజ్ కార్యదర్శులకు అల్టిమేటం జారీ చేసింది, మంగళవారం సాయంత్రం 5గంటలలోపు డ్యూటీలో చేరకుంటే వారిని తొలగిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. కానీ ప్రభుత్వం జారీ చేసిన అల్టిమేటాన్ని కార్యదర్శులు పట్టించుకోలేదు. యధావిధంగా సమ్మెను కొనసాగిస్తున్నారు. తగ్గేది లేదంటూ సాయంత్రం అయినప్పటికీ కార్యదర్శులు సమ్మెలోనే ఉన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేయడం నిబంధనలను ఉల్లంఘించడమే అంటే కాదు సబబమే అంటున్నారు. చట్టవిరుద్ధంగా ఏప్రిల్ 28, 2023 నుంచి సమ్మెకు వెళ్లారని, నిబంధనలను అతిక్రమించి సమ్మెకు దిగడం వల్ల జెపిఎస్‌లు తమ ఉద్యోగాలలో కొనసాగే హక్కును కోల్పోయారంటూ ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అయితే మంగళవారం సాయంత్రం 5గంటలలోపు విధుల్లో చేరాలంటూ ఆదేశాలు జారీ చేసినప్పటికీ కార్యదర్శులు మాత్రం ససేమిరా అంటున్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే కాంగ్రెస్, బిజెపి నేతలు మద్దతు పలికారు. తాము అధికారంలోకి వస్తే మీ సమస్యలు తీరుస్తామంటూ హామీలు కురిపించారు. అంతేకాకుండా క్రమబద్దీకరణ చేయాలంటూ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సైతం లేఖలు రాసారు. ప్రభుత్వం అల్టిమేటం ఎలా జారీ చేస్తుందని ప్రశ్నించారు.

పంచాయతీ కార్యదర్శుల క్రమబద్దీకరణ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని కార్యదర్శులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తాము ఎంతో కష్టపడి పనిచేసినప్పటికీ ప్రభుత్వం తమను గుర్తించడం లేదని ఆరోపణలు చేస్తున్నారు. క్రమబద్దీకరణకు సంబందించి 12 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమను నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపిస్తున్నారు. మరోవైపు మరొక సంవత్సరం తరువాతే క్రమబద్దీకరణ అంటూ ప్రకటిస్తుంది. ఇప్పటికే ఒక సంవత్సరం ప్రొబేషనరీ కాలాన్ని పొడగించారన్నారు.

నూతన పంచాయతీరాజ్ చట్టం గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీ కార్యదర్శులు నియమించింది. 2019 నప్రిల్ 12న 9355 మందిని నియమించారు. మొదట మూడు సంవత్సరాల ప్రొబేషనరీ పిరియడ్‌గా టైమ్ విధించారు. ఆ తరువాత మరోక యేడాది పెంచుతున్నట్లు, ఆ తరువాత క్రమబద్దీకరణ చేస్తామని సిఎం అసెంబ్లీలో ప్రకటించారు. ఈ యేడాది ఆ సమయం కూడా పూర్తికావడంతో తమను క్రమబద్దీకరణ చేయాలని సమ్మెకు దిగారు.



జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గంగారం అహిర్‌తో సమావేశమైన సిఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్

## జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌తో సిఎస్, డిజిపి భేటీ

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల జనగణన, సమస్యలు తదితర అంశాలను పరిశీలించేందుకు జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గంగారం అహిర్ హైదరాబాద్ పర్యటనకు విచ్చేశారు. ఆయన వెంట జాతీయ బిసి కమిషన్ సలహాదారు రాజేష్ కుమార్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం చైర్మన్ అహిర్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఒకరోజు పర్యటన నిమిత్తం హైదరాబాద్ వచ్చిన అహిర్‌తో హరిత ప్లాజాలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ బలహీనవర్గాల పథకాలను గుర్చి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వివరించారు. రాష్ట్రం బడ్జెట్‌లు, బలహీనవర్గాలకు అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను గుర్చి తెలియజేశారు. అంతేకాకుండా ఓబీసీలకు రిజర్వేషన్లు, రిజర్వేషన్లలో రోస్టర్ అమలును గుర్చి వెల్లడించారు. కాగా రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్స్, పోలీస్ విభాగం చేపట్టిన వివిధ కార్యక్రమాలను గుర్చి డీజీపీ అంజనీకుమార్ తెలియచేశారు. అదేవిధంగా జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గంగారాంతో మెదక్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సిఏండీ, భారత్ డైనమిక్ లిమిటెడ్ (బీడీఎల్) చీఫ్, హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీల ఛాన్సలర్లు, డీడీ న్యూస్ రీజినల్ హెడ్ తదితరులు భేటీ అయ్యారు.

## జనాభా కంటే సెల్‌ఫోన్లు ఎక్కువ!

3.5 కోట్ల జనాభాకు 4 కోట్ల కనెక్షన్లు

దేశంలోనే అత్యధికం: సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అనే టెలికాం సూచిలో ఇతర రాష్ట్రాల కంటే చాలా ముందుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షత స్టేట్ బ్రాడ్‌బ్యాండ్ కమిటీ సమావేశంలో టెలికాం రంగంలో మౌలిక సదుపాయాలకు సంబంధించి ఇంటర్ డిపార్ట్‌మెంట్ సమస్యలపై చర్చించారు. ఇందన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, ఐటి ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్, ఆర్ అండ్ బి కార్యదర్శి శ్రీనివాసరాజు, పి అండ్ ఆర్ కార్యదర్శి సందీప్‌కుమార్‌సుల్తానియాతో పాటు బిఎస్ఎన్ఎల్ అధికారులు పాల్గొన్నారు. ఖదాపు 3.5కోట్ల జనాభాకు నాలుగు కోట్లకు పైగా మొబైల్ కనెక్షన్‌లతో టెలిసాంద్రత 107శాతం దేశంలో అత్యధికం అన్నారు. 97.7శాతం గ్రామాలు మొబైల్ కనెక్టివిటీతో ఉన్నాయన్నారు. దేశంలో 5 జి ప్రారంభించిన అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటన్నారు. పెండింగ్‌లో ఉన్న రైట్ ఆఫ్ వే దరఖాస్తుల పరిస్థితిని సమావేశంలో సమీక్షించారు. 5 జి సేవలను వేగవంతం చేసేందుకు వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఏ రకమైన తవ్వకాలనైనా ప్రారంభించేందుకు కాల్ బి ఫోర్ యు డిగ్ యాప్ ద్వారా ముందస్తు సమాచారం అందించిన తరువాత తవ్వకాలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని ఇంజనీరింగ్ విభాగాలు ముందుగా యాప్‌ను ఉపయోగించేలా అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కోరారు.

## జార్ఖండ్ నక్సల్స్ కాల్పుల్లో నగరవాసి మృతి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మే 9, ప్రభాతవార్త:** జార్ఖండ్ రాష్ట్రంలో నక్సలైట్లు నగరానికి చెందిన ఓ వ్యక్తిని కాల్చి చంపారు. హైదరాబాద్ కొత్తపేటలోని విజయపురికాలనీలోని నక్షత్ర అపార్ట్‌మెంట్లో వి.శరత్‌బాబు(55) నివాసం ఉంటున్నాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో ఒరిస్సాలో జరిగిన ప్రాజెక్టు వర్క్‌లో కూడా ఇతను పనిచేశాడు. కాంట్రాక్టు వర్క్ విషయమై నాలుగు రోజుల క్రితం శరత్‌బాబు ఝార్ఖండ్ వెళ్ళాడు. కాగా మంగళవారం విధి నిర్వహణ నిమిత్తం వాహనంలో వెళ్తుండగా అతన్ని కాల్చి చంపారు. శరత్‌బాబుకు భార్య ఒక కొడుకు ఉన్నారు. మృతదేహాన్ని ప్రత్యేక విమానంలో అర్థరాత్రి వరకు నివాసానికి తీసుకు వస్తున్నట్లు బంధువులు తెలిపారు. శరత్‌బాబు మృతితో స్థానికంగా విషాద ఛాయలు నెలకొన్నాయి.

# అయిదు, ఆరేళ్లుగా ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

● ప్రైవేటు కాలేజీల కంటే గురుకులాల్లోనే ఉత్తీర్ణత శాతం ఎక్కువ

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత 5, 6 ఏళ్లుగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఉత్తీర్ణతలో బాలికలే ముందంజలో ఉంటున్నారు. ఉత్తీర్ణత శాతంలో సెకండియర్‌తోపాటు మొదటి సంవత్సర ఫలితాల్లోనూ బాలికలే ముందుంటున్నారు. సెకండియర్ ఫలితాల్లో బాలుర కంటే బాలికలు ఉత్తీర్ణత 15.97 శాతం ఎక్కువగా ఉండగా.. మొదటి సంవత్సరంలో 14.02 శాతం ఉత్తీర్ణత ఎక్కువగా సాధించారు. మొదటి సంవత్సరంలో 23 మంది విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు చేయగా.. ఒక్కరి ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టారు. ఇక ద్వితీయ సంవత్సరంలో 46 మందిపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు చేయగా.. 11 మంది విద్యార్థుల ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టారు.

**ఇంటర్ ఫలితాల్లో వివిధ గణాంకాలు**

మొదటి సంవత్సరంలో 4,82,675 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో 2,97,741 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 61.68 శాతంగా నమోదు. వీరిలో బాలికలు 68.68 శాతం కాగా బాలురు 54.66 శాతంగా ఉన్నారు. ద్వితీయ సంవత్సరంలో 4,65,478 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 2,95,550 మంది పాసయ్యారు. వారిలో బాలికలు 71.57 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 55.60 శాతం పాసయ్యారు.

**గ్రేడుల వారీగా విద్యార్థుల వివరాలు**

ఏ గ్రేడ్ సాధించిన వారు మొదటి సంవత్సరంలో 1,75,505 మంది ఉండగా ద్వితీయ సంవత్సరంలో 1,91,698 మంది ఉన్నారు. అలాగే బి గ్రేడ్ సాధించిన వారు ఫస్టియర్‌లో 75,820 మంది కాగా ద్వితీయ సంవత్సరంలో 64,385 మంది ఉన్నారు. సి గ్రేడ్ సాధించిన వారు ఫస్టియర్‌లో 31,659 మంది ఉండగా ద్వితీయ సంవత్సరంలో 21,166 మంది ఉన్నారు. డి గ్రేడ్ సాధించిన వారు ఫస్టియర్‌లో 14,757 మంది ఉంటే ద్వితీయ సంవత్సరంలో 7784 మంది ఉన్నారు. కంపార్ట్‌మెంటల్‌లో 10,517 మంది పాసయ్యారు.

**యాజమాన్యాల వారీగా ఫలితాల వివరాలు..**

రాష్ట్రంలో మార్చిలో జరిగిన ఇంటర్‌ఫలితాల్లో ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థుల కంటే ప్రభుత్వ గురుకులాల్లో చదివిన విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 54 శాతం ఉత్తీర్ణత సాధించగా ప్రభుత్వ రెసిడెన్షియల్ కాలేజీల్లో 92 శాతం, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 89 శాతం, బీసీ వెల్ఫేర్ గురుకులాల్లో 87 శాతం, మోడల్ స్కూల్స్ జూనియర్ కాలేజీల్లో 66 శాతం, కేజీబీవీ జూనియర్ కాలేజీల్లో 77 శాతం, గిరిజన గురుకులాల్లో 84 శాతం, మైనారిటీ గురుకులాల్లో 83 శాతం, ప్రైవేటు ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో 46 శాతం, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో 63 శాతం ఉత్తీర్ణత సాధించారు.

### గ్రూపుల వారీగా ఉత్తీర్ణత శాతం

మొదటి సంవత్సరం ఫలితాలు

| గ్రూపు | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| ఎంపీసీ | 2,07,752 | 1,57,773 | 75.94 |
| బైపీసీ | 1,00,336 | 64,358 | 64.14 |
| సీఈసీ | 98,600 | 37,449 | 37.98 |
| హెచ్‌ఈసీ | 11,294 | 3,408 | 30.18 |
| ఎంఈసీ | 14,674 | 8,927 | 60.84 |

### రెండవ సంవత్సరం ఫలితాలు

| గ్రూపు | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| ఎంపీసీ | 1,65,708 | 1,20,515 | 72.73 |
| బైపీసీ | 1,11,275 | 75,040 | 67.44 |
| సీఈసీ | 1,11,765 | 52,807 | 47.25 |
| హెచ్‌ఈసీ | 10,263 | 4,792 | 46.69 |
| ఎంఈసీ | 19,557 | 11,729 | 59.97 |

### అయిదేళ్లుగా ఇంటర్ ఫలితాల వివరాలు..

ఇంటర్(జనరల్) మొదటి సంవత్సరం ఫలితాలు

| సంవత్సరం | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| 2019 | 4,09,141 | 2,47,973 | 60.60 |
| 2020 | 4,31,358 | 2,63,463 | 61.07 |
| 2021 | 4,09,911 | 4,09,911 | 100 |
| 2022 | 4,14.380 | 2,68,763 | 64.85 |
| 2023 | 4,33,082 | 2,72,208 | 62.85 |

### ఇంటర్(జనరల్) ద్వితీయ సంవత్సరం ఫలితాలు

| సంవత్సరం | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| 2019 | 3,82,529 | 2,48,412 | 64.94 |
| 2020 | 3,74,492 | 2,60,703 | 69.61 |
| 2021 | 4,07,684 | 4,07,684 | 100 |
| 2022 | 3,92,258 | 2,69,431 | 68.68 |
| 2023 | 3,80,920 | 2,56,241 | 67.27 |

## సిఎం ముఖ్యసలహాదారుగా సోమేశ్‌కుమార్ నియామకం



పదవీకాలం మూడేళ్లు,

కేబినెట్ ర్యాంక్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్(రిటైర్డ్)కు కీలక బాధ్యతలు అప్పగించారు. సోమేశ్‌కుమార్‌ను తన ముఖ్య సలహాదారుగా నియమించుకున్నారు. మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్య సలహాదారుకు కేబినెట్ హోదా కల్పిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సోమేశ్‌కుమార్ మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. గతంలో ఆయన తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయనను హైకోర్టు తీర్పు మేరకు ఏపీకి కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన ఆంధ్రప్రదేశ్‌లో జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. ఇక, ఇటీవలే సోమేశ్‌కుమార్ విఆర్ఎస్ తీసుకున్నారు. దీంతో సిఎం కెసిఆర్ ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించారు. బిహార్‌కు చెందిన ఆయన 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి... రాష్ట్ర విభజన సమయంలో ఆయనను ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటయించినా... సెంట్రల్ ఆడ్మినిస్ట్రేటీవ్ ట్రిబ్యునల్(క్యాట్) ఉత్తర్వుల మేరకు తెలంగాణలోనే కొనసాగారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారు. అయితే క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ తెలంగాణ హైకోర్టులో సవాల్ చేయడంతో హైకోర్టు ఆయనను తక్షణం ఏపీలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. మరో అవకాశం లేకపోవడంతో 2023 ఫిబ్రవరిలో ఆయన ఏపీ జీఏడీలో రిపోర్టు చేశారు. ఆ వెంటనే హైదరాబాద్‌కు వచ్చారు. ఏపీ ప్రభుత్వం కూడా ఆయనకు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు. ఒక రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, మరో రాష్ట్రంలో అంతకంటే తక్కువ పోస్టులో పని చేయడానికి సోమేశ్ ఇష్టపడలేదు. ఆయన స్వచ్ఛంద పదవీ విరమణకు ఏపీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆమోద ముద్ర వేశారు. వాస్తవానికి సోమేశ్‌కుమార్‌కు 2023 డిసెంబర్ వరకూ సర్వీస్‌లో కొనసాగే అవకాశం ఉంది. కానీ తెలంగాణ ప్రభుత్వంలో మరో పోస్టులో కొనసాగడానికి వీలుగా ఆయన ముందుగా విఆర్ఎస్ తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటు డీవోపీటీ నిబంధనల ప్రకారం 30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసిన వవారు స్వచ్ఛంద పదవీ విరమణ చేస్తే... దానిని కేంద్రం ఆమోదించాల్సిన అవసరం లేదు. సదరు అధికారులు ఏ రాష్ట్రానికి కేటాయించిన వారు అయితే ఆ రాష్ట్ర ప్రభుత్వమే విఆర్ఎస్‌ను ఆమోదించవచ్చు. సోమేశ్‌కుమార్ కూడా ఈ నిబంధనలను ఉపయోగించుకుని విఆర్ఎస్‌ను ఆమోదింప చేసుకున్నట్లు ఐఏఎస్ వర్గాల్లో చర్చ జరిగింది. ఇన్ని నెలల తర్వాత సోమేశ్‌కుమార్‌ను మళ్లీ తెలంగాణ ప్రభుత్వమే కీలక పదవి ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి చీఫ్ సెక్రటరీగా పనిచేసిన రాజీవ్‌శర్మ ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారు పదవిలో కొనసాగుతున్నారు. అయినప్పటికీ సోమేశ్‌కుమార్‌కు ముఖ్య సలహాదారు పేరుతో కీలక పనులు అప్పగిస్తున్నట్లు తెలుస్తోంది.

## చీకోటి ప్రవీణ్‌కు ఇడి మరోసారి తాఖీదులు

మరో ఇద్దరికి కూడా నోటీసులు

15న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** క్యాసినో నిర్వాహకుడు హైదరాబాద్‌కు చెందిన చీకోటి ప్రవీణ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు మరోసారి తాఖీ దులు జారీ చేశారు. ఈ నెల 15వ తేదీన విచారణకు రావాలని అందులో ఆదేశించారు. థాయ్ లాండ్‌లో ఇటీవల వెలుగుచూసిన గ్యాంబ్లింగ్ వ్యవహారంలో చీకోటి సహా 90 మంది వరకు పట్టుబడడం తెలిసిందే. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా వున్నారు. వీరిలో కొందరు రాజకీయ నేతలు, ఇంకొందరు సర్కారీ విభాగాల అధికారులున్నారు. అక్కడి ఘటనలో వీరంతా అరెస్టు కావడం, బెయిలుపై విడుదల కావడం తెలిసిందే. కాగా ఈడీ అధికారులు చీకోటి ప్రవీణ్‌తో పాటు అతని అనుచరులు సంపత్, మాధవ రెడ్డిలకు కూడా నోటీసులు ఇచ్చారు. థాయ్‌లాండ్ ఘటనలో అక్కడ పట్టుబడ్డ వారంతా ఫెమా నిబంధనలను ఉల్లంఘించి నట్లు ఈడీ గుర్తించిందని సమాచారం. ఈ క్రమంలోనే ఇందులో కొందరిని విచారించేందుకు ఈడీ రెడీ అయినట్లు సమాచారం. వీరి విచారణ వారం పది రోజులకు పైగా సాగే వీలుందని సమాచారం.

## నోటిఫికేషన్ తరువాతనే అడ్మిషన్లు తీసుకోవాలి

- మానిటరింగ్ కమిటీ అనుమతి లేకుండా ప్రకటనలు ఇవ్వరాదు
- త్వరలో అనుబంధ గుర్తింపు పూర్తి
- మాటామంతిలో మంత్రి సబిత, ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లను నోటిఫికేషన్ కంటే ముందుగానే తీసుకుంటే చర్యలు తప్పవని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ స్పష్టం చేశారు. అలాగే కార్పొరేట్, ప్రైవేటు జూనియర్ కాలేజీలు పత్రికలు, ఛానల్స్‌లో ఇవ్వదలచిన ప్రకటనలకు సంబంధించి ముందుగానే ఇంటర్ బోర్డు ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. జూనియర్ కాలేజీలు కరపత్రాల ప్రచారానికి సంబంధించి.. అలాగే వాల్ రైటింగ్‌కు సంబంధించి కూడా తప్పనిసరిగా మానిటరింగ్ కమిటీ అనుమతి తీసుకో వాలన్నారు. మంగళవారం ఇంటర్ ఫలితాల అనంతరం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ విలేకరులతో కొద్దిసేపు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు ఇష్టానుసారంగా ప్రకటనలు ఇవ్వడానికి లేదని స్పష్టం చేశారు. మానిటరింగ్ కమిటీ అనుమతి లేకుండా ప్రకటనలు జారీ చేస్తే ప్రకటనలకు ఎంత ఖర్చు చేశారో అంతే మొత్తం ఫైన్ వేస్తామన్నారు. కాలేజీలు ప్రచారం చేసుకునే కరపత్రాలు, వాల్‌రైటింగ్ కోసం కూడా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. కాలేజీలకు సంబంధించిన వివరాలను.. అలాగే విద్యార్థి సాధించిన విజయాలను ప్రచారం చేయాలనుకుంటే.. ఆయా కాలేజీల కోడ్‌లను తప్పనిసరిగా రాయాలన్నారు. అలాగే విద్యార్థి విజయాలను ప్రచారం చేసుకునే క్రమంలో అతని హాల్‌టికెట్ నంబర్ తప్పనిసరిగా రాయాలన్నారు. అలాగే నీట్, జేఈఈ, ఎంసెట్‌లో తప్పకుండా ర్యాంకులు అంటూ ప్రచారం చేయరాదని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే.. ఇంటర్ బోర్డున ఇబంధనల మేరకు వారికి తగిన పెనాల్టీతోపాటు ఇతర చర్యలు ఉంటాయన్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు సంబంధించిన అనుబంధ గుర్తింపు(అఫ్లియేషన్) త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ, ప్రభుత్వరంగ కాలేజీలకు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన అనుబంధ గుర్తింపును పూర్తి చేసినట్టు చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు సంబంధించిన గుర్తింపు ప్రక్రియ 40 శాతం పూర్తి అయిందని.. త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. జూన్ 1 నుంచి ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా క్లాసులను ప్రారంభిస్తామన్నారు. త్వరలోనే ఇంటర్ అడ్మిషన్లకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేస్తామని తెలిపారు. నోటిఫికేషన్‌ను జారీ చేసిన తరువాతనే ఇంటర్ అడ్మిషన్లను చేపట్టాలని స్పష్టం చేశారు.

## ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 9, ప్రభాతవార్త:** ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి ఉద్యమించిన తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఉద్యమ కారుల ఫోరం ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమా శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నేటి నుంచి నెల రోజులపాటు జూన్ 9వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ ఫోరం ప్రతినిధులు, ఉద్యమకారులు అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పిస్తారని చెప్పారు. సోమ వారం తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కోసం పలు వాగ్ధానాలు చేసినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీతోసహా ఇతర రాజకీయ పార్టీలు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యమకారుడికి ప్రతినెల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, సంక్షేమ పథకాల్లో 20 శాతం కోటా ఉద్యమ కారులకు కేటాయించాలని, ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, ఉపాధ్య క్షులు జంగా సుదర్శన్, రవీందర్, శ్రీని వాస్‌గౌడ్, విష్ణు వర్ధన్, నరేందర్‌గౌడ్, కోలా జనార్దన్, జెరు షాలెం మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి ఇచ్చిన వినతిపత్రాన్ని ప్రదర్శిస్తున్న కోలా జనార్దన్, డాక్టర్ చీమా శ్రీనివాస్

## జూనియర్ పంచాయతీ సెక్రటరీలను క్రమబద్ధీకరణ చేయండి

అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీకే దిక్కులేదా?

సిఎం కెసిఆర్‌కు

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్ పంచాయతీ సెక్రటరీలను క్రమబద్ధీకరణ చేయాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం బహిరంగ లేఖ రాసారు. మీ ప్రభుత్వంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి బానిసల కంటే హీనంగా మారిందన్నారు. వాళ్లతో గొడ్డు చాకిరి చేయించుకోవడం తప్ప, వారి హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ప్రదర్శిస్తోందన్నారు. న్యాయంగా వారికి దక్కాల్సిన హక్కు అయిన ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, గత 12 రోజుల నుంచి సమ్మె చేస్తున్న మీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదన్నారు. ఎంత సేపు రాజకీయాలే తప్ప జూనియర్ పంచాయతీ కార్యదర్శుల గోసను పట్టించుకునే సోయి లేకుండా పోయిందన్నారు. దేశంలోనే మా పంచాయతీలు ఆదర్శం అందుకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుందని గొప్పలు చెప్పుకుంటుందన్నారు. ఆ గొప్పల వెనుక పగలనక, రాత్రనక కుటుంబాలను సైతం పట్టించుకోకుండా పంచాయతీ కార్యదర్శులు పడిన శ్రమ ఉందన్నారు. వారి కష్టంలో రాష్ట్రంలోన గ్రామపంచాయతీలకు 79 అవార్డులు వచ్చాయన్నారు.
నూతన పంచాయతీ రాజ్ చట్టం మేరకు గ్రామాల అభివృద్ధి కోసం బాండ్ లేబర్ మాదిరిగా మూడేళ్ల ప్రొబేషనరీ పిరియడ్‌తో 2018లో నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. 2019 సప్రిల్ 12న 9355 మందిని పలు రకాల షరతులను విధించి రూ.100రూపాయల బాండ్ పేపర్ మీద సంతకాలు తీసుకుని ఉద్యోగాలు తీసుకున్నారన్నారు. మూడు సంవత్సరాల పిరియడ్ 2022 సప్రిల్ 11న పూర్తయిందన్నారు. అయితే వారిని క్రమబద్ధీకరణ చేయకుండా వారి ప్రొబేషనరీ పిరియడ్‌ను పెంచుతున్నట్లు సిఎం హోదాలో అసెంబ్లీలో ప్రకటన చేశారన్నారు. వారికి క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. నఅయతే ప్రొబేషన్‌ను యేడాది పెంచడ కోసం 2022 జూలై 17న తెలంగాణ రెగ్యులరైజేషన్ ఆఫ్ అపాయింట్‌మెంట్ యాక్టుకు విరుద్ధంగా జిఓనెం.26 ద్వారా జరాఈ చేశారు. పొడగించిన గడువు కూడా ఏప్రిల్ 11తో ముగిసిందన్నారు. గ్రామపంచాయతీలలో 56 రకాల విధులను అప్పగించి, 10 నుంచి 12గంటల పాటు వెట్టిచాకిరి చేయించుకున్నారన్నారు. ఇప్పటికే స్థానిక రాజకీయాల కారణంగా రాష్ట్రంలో 1500 మంది ఉద్యోగాలు వదిలేశారని, 44 మంది మృతి చెందారన్నారు. నోటిఫికేషన్ ప్రకారం మూడు సంవత్సరాల తరువాత గ్రేడ్ 4 ఉద్యోగులుగా గుర్తించాలని, కానీ నాలుగు సంవత్సరాలు కావోస్తున్నా ఆ దిశగా మీ ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా చోద్యం అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకే దిక్కు లేకపోతే రాష్ట్రంలో పాలన ఉన్నట్లా లేనట్లా అంటూ ప్రశ్నించారు. తక్షణమే వారిని క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. మహిళా పంచాయతీ కార్యదర్శులకు ఆరునెలల ప్రసూతి సెలవులు, 90 రోజుల చైల్డ్‌కేర్ సెలవులు ఇవ్వాలంటూ లేఖలో పేర్కొన్నారు.

## జూన్ తొలి వారంలో రైతుబంధు విడుదల

తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** వచ్చే వానాకాలం సాగుకు సంబంధించి రైతు బంధు నిధులను జూన్ మొదటి వారంలో విడుదల చేయాలని తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి వానాకాలం సీజన్ ప్రారంభం అయ్యాక రైతు బంధు పథకం కింద పెట్టుబడి సాయం నిధులను రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తోంది. ఈసారి వానా కాలం సీజన్ ప్రారంభానికి ముందే జూన్ తొలి వారంలోనే రైతు బంధు పథకం కింద పెట్టుబడి సాయాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలియవచ్చింది.

## టాప్ మార్కులతో ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు

**మొదటి సంవత్సరంలో బైపిసిలో 434 మార్కులు.. ఎంపిసిలో 465 మార్కులు**

**సెకండియర్‌లో ఎంపిసిలో 991 మార్కులు.. బైపిసిలో 990 మార్కులు సాధించిన విద్యార్థులు**

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులు టాప్ మార్కులు సాధించి తామేమీ ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల విద్యార్థులకు తక్కువ కాదని నిరూపించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకు గానూ ఎంపీసీలో 991 బైపీసీలో 990 మార్కులను సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో 465 మార్కులను సాధించగా.. బైపీసీలో 434 మార్కులను సాధించారు.
ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభినందించి భుభాకాంక్షలు తెలిపారు. ప్రైవేటు కాలేజీల్లో చదివే విద్యార్థులతోపాటు.. గురుకులాల్లో చదివే విద్యార్థులకు తామేమీ తీసిపోలేదని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులు 99 శాతం మార్కులు సాధించి నిరూపించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ హుజూర్‌నగర్‌కి చెందిన ఎస్‌వి వైష్ణవీ దేవి ఎంపీసీలో 1000కి 991 మార్కులు సాధించింది. అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజ్ భైంసాకు చెందిన జవేరియా ఫిర్‌దోస్ నిబా ఎంపీసీలో 1000 మార్కులకు గానూ 990 మార్కులను సాధించింది. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ న్యూమలక్‌పేట్‌కి చెందిన మీనాక్షి 986 మార్కులను.. ఏఎస్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సంతోషినగర్, ఖమ్మంకు చెందిన తప్పెట రోహిణి బైపీసీలో 1000కి 990 మార్కులను సాధించింది. బైపీసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సొక్కయ్యగుట్ట, బీంగల్‌కు చెందిన నిచ్చమొల్ల సౌమ్య బైపీసీలో 1000కి 989 మార్కులు సాధించింది.
ఒకేషనల్ కోర్సులో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గోదావరిఖనికి చెందిన టేకు రజిత 1000కి 989 మార్కులు సాధించింది. సీఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ రాజేంద్రనగర్‌కు చెందిన వర్య మంజుల మంగియా చౌహాన్ 1000కి 973 మార్కులను సాధించాడు. హెచ్‌ఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ గరల్స్ సత్తుపల్లికి చెందిన దాసరి సిరి 1000కి 972 మార్కులను సాధించింది. మొదటి సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ బాయ్స్, పెద్దపల్లికి చెందిన ఉట్ల సాయి అమూల్య 470కి 465 మార్కులు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గరల్స్, ఫలక్‌నూమాకు చెందిన సైమా జమా 470కి 465 మార్కులు సాధించింది. బైపీసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఖమాన్‌పూర్‌కి చెందిన రాడారపు శ్రీనిధి 440కి 434 మార్కులను సాధించింది.
గవర్నమెంట్ జూనియరన కాలేజ్, గూడూరుకి చెందిన ఉప్పునూతల రుచిత 440కి 432 మార్కులు సాధించింది. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ తాండూర్‌కి చెందిన సైదా ఆసిఫియా హాష్మీ బైపీసీలో 440కి 432 మార్కులు సాధించింది. హెచ్‌ఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, హన్మకొండకి చెందిన కల్లా సందేష్ 500కి 487 మార్కులు సాధించాడు. సీఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, నాంపల్లికి చెందిన సానియా 500కి 481 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరంలో ఒకేషనల్ కోర్సులో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, గోదావరిఖనికి చెందిన కన్నూరి రాజలక్ష్మి 500కి 496 మార్కులు సాధించింది

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్
CE(R&B) D&P, LWE & RSW NIT NO. LC 37/2309/CE(RSW)/EE(RSW)/AEE-1/2023 తేది: 08.05.2023 ప్రకారం నల్గొండ సర్కిల్‌లో రైల్వే భద్రత పనుల క్రింద నల్గొండ జిల్లా (యాదాద్రి-భువనగిరి కొత్త జిల్లా) "ఆలేరు వద్ద కిమీ 262/4-6 రైల్వేలో, ప్రస్తుత L.C.నెం.37 వద్ద RUB యొక్క నిర్మాణం"కు యాదాద్రి-భువనగిరి జిల్లాలో (1) పనికి టెండర్లు కోరబడుతున్నవి. 2) టెండరుదారులు టెండర్ షెడ్యూల్స్ మరియు తదుపరి వివరాలు https://tender.telangana.gov.in వద్ద డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. చివరి తేది: 25.05.2023 మ.3.30గం.వరకు.
సం/-. చీఫ్ ఇంజనీర్ తరపున
(Admn, Q.C, D&P, LWE&RSW, R.R)
DIPR.No.319-DP/CL/Advt/1/2023-24 తేది: 09.05.2023

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, మిషన్ భగీరథ, సర్కిల్-భువనగిరి
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన నెం.13/T2/MB సర్కిల్ భువనగిరి/2023-24, తేది: 08.05.2023, 1వ పిలుపు
1. యాదగిరిగుట్ట గుడి చుట్టూ 6 లేన్ రింగ్ రోడ్ ఏర్పాటు కారణంగా ప్రభావితమైన 77 ఇళ్ల కుటుంబాలకు లేఅవుట్-1కు నీటి సరఫరా అంచనా ధర: రూ.50.00 లక్షలతో ఏర్పాటు. 15.05.2023 నుండి 31.05.2023 మ.3.00 గం.వరకు. 31.05.2023 సా.4.00 గం. వద్ద. బిడ్డర్లు వారి వివరాలు ZIP నమూనాలో https://tender.telangana.gov.in వద్ద అందజేయవలసినదిగా కోరుతున్నాము. సంప్రదించవలసిన నెం.9100120084.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, MB సర్కిల్ భువనగిరి,
DIPR.No.322-DP/CL/Advt/1/2023-24, తేది: 09.05.2023

వార్త

ఖర్చు పెట్టాక బాధపడే బదులు, ఖర్చు పెట్టడానికి ముందు పడే బాధను బడ్జెట్ అంటారు.
-వాల్

# మేల్కొంటారా?

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిష్యత్ నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ పథకాలమీద పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు జీవనోపాధి, ఉద్యోగాలకల్పన, స్వయం ఉపాధిలాంటి ఎన్నోప్రకటిస్తుంటారు. అందుకోసం లక్షలాది కోట్ల రూపాయలు కేంద్ర,రాష్ట్రాల ప్రభుత్వాలు వెచ్చిస్తూనే ఉంటాయి. అయినా ఆశించిన మేరకు ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకూ నిరుత్సాహం పెరిగిపోతుంది. నిరక్షరాస్యులైన యువకులే కాదు, ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాలు, నగరాల్లో ఉన్న యువజనుల పరిస్థితి అందుకు భిన్నంగా లేదు. కానీ దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువుకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీపోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ కూలీలకు వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. పనిచేసే శక్తిఉంది. ఉన్నంతలో గొద్దోగొప్పో మేధాశక్తిఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. తమకో స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంతో అర్థాకలితో, అసంతృప్తులతో అల్లాడిపోతున్నారు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ చేసిన మెరికల్లాంటి యువతీయువకులు విదేశాల బాటపడుతున్నారు. లక్షలాది రూపాయలు ప్రజాధనంతో తాము చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదువుకొని ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదో ఒకరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడి ప్రజలకు సేవలు అందించాలని ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో తెలుగు రాష్ట్రాలే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. అయితే ఇటీవల కాలంలో రాజకీయపార్టీలు యువతను ఆకర్షించేందుకు అనేక వాగ్దానాలు చేస్తున్నాయి. కానీ ఆ వాగ్దానాలను పరిపూర్ణంగా నెరవేర్చడంలో మాత్రం విఫలమవుతున్నాయి. అందుకే హామీలపై రానురాను యువతలో అంతగా విశ్వాసం కలగడం లేదు. ఏదో ఎన్నికల కోసం, ఓట్ల కోసం ఈ ఆపదమొక్కులు మొక్కుతున్నారనే అభిప్రాయం అధికశాతం యువతలో వ్యక్తమవుతుంది. నిన్న సోమవారం కాంగ్రెస్‌నేత ప్రియాంకగాంధీ ఉపన్యాసం అంతా యువతను ప్రత్యర్థి పార్టీలు మోసగించాయని, తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు అగ్రపీఠం వేస్తామని సభాముఖంగా ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన తొలియేడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలతోపాటు నిరుద్యోగులకు నెలకు నాలుగువేల రూపాయలునిరుద్యోగ భృతి కల్పిస్తామని ప్రకటించారు. యేటా జూన్ రెండున అన్నిశాఖల్లోని ఖాళీల వివరాలతో క్యాలెండర్‌ను విడుదల చేసి అదే యేడాది సెప్టెంబరు 17 కల్లా ఉద్యోగాలు భర్తీ చేస్తామని సభాముఖంగా వెల్లడించారు. నిరుద్యోగులకు ఉపాధికి పదిలక్షల రూపాయల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తామని లాంటి ఎన్నో వరాలు కురిపించారు. ఇవన్నీ ఒక ఎత్తైతే తెలంగాణరాష్ట్రంలో పద్దెనిమిదేళ్లు నిండినప్రతి విద్యార్థినికి ఉచితంగా విద్యుత్ స్కూటర్ అందిస్తామని కూడా హామీ ఇచ్చారు. ఈ హామీలన్నింటికి వేదిక మీద ఉన్న కాంగ్రెస్ నేతలందరూ బాధ్యతవహిస్తారని ఆమె సభాముఖంగా ప్రకటించారు. ఒకవేళ అధికారం వచ్చిన ఐదేళ్లలోపల పూర్తి చేయలేకపోతే తిరస్కరించాలని కూడా ఆమె ఆ వేదిక నుండే స్పష్టం చేశారు. నిరుద్యోగుల్లో కాంగ్రెస్‌పట్ల నాయకుల పట్ల విశ్వాసం కల్పించేందుకు తన ఉపన్యాసంలో శక్తిమేరకు ప్రయత్నించారు. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువసంఘర్షణ సభకు భారీగానే యువజనం హాజరయ్యారు. జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి హైదరాబాద్‌కు వచ్చిన ప్రియాంక గాంధీ కాంగ్రెస్‌శ్రేణులు ఘనంగానే స్వాగతం పలికారు. రాష్ట్ర కాంగ్రెస్‌నేతలందరికీ ముక్కుతాడు వేసి ఒకచోటుకి లాగడం అసాధ్యకాదనే విషయం అందరికి తెలిసినా, ఒకరిద్దరు ముఖ్య నాయకులు తప్ప సోమవారం ప్రియాంక పర్యటనలో అది సాధ్యమైందనే చెప్పొచ్చు. ఆమె ఢిల్లీలో బయలుదేరారని తెలియగానే నాయకులు కొందరు బేగంపేట్ విమానాశ్రయానికిపోతే, మరికొందరు సరూర్‌నగర్ స్టేడియంకు చేరుకున్నారు. అక్కడ వేసిన వేదిక వద్దకు ఆమె రాగానే దర్శనం కోసం సీనియర్లు సైతం వేదిక కిందా,పైనా క్రమశిక్షణగల కార్యకర్తలుగా భక్తివిశ్వాసాలు ప్రదర్శించుకున్నారు. వర్గవిభేదాలు, తోపులాటలు, పోటాపోటీగా హోరెత్తించే నినాదాలన్నీ పక్కకు పెట్టడంతో వాతావరణం హుందాగా కన్పించింది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంత వరకు ఇది మంచిపరిణామమే. అయితే ఇది తాత్కాలిక మేననే సందేహాలు లేకపోలేదు. ఏదిఏమైనా ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటనలో మనసులో ఎలా ఉన్నా తామంతా ఐక్యంగా ఉన్నట్లు కొంతసేపు అయినా కంటికి కన్పించారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తల్లో కొంతలోకొంతనూతనోత్సాహానికి నాంది పలికిందనే చెప్పొచ్చు. ఇప్పటికైనా కాంగ్రెసు నేతలు మేల్కొంటారా? వర్గాలు, ముఠాలు, కక్షలు కార్పణ్యాలు, వెన్నుపోట్లు, వదలి సమిష్టిగా ఎన్నికల పోరులో పాల్గొంటారా? నిరుద్యోగ యువత ఏమేరకు ఈ హామీలు విశ్వసిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది.

మేధావులు తమ మేధను చదువుకోవడానికి ఉపయోగించే లాంతరులా కాక, అందరికీ దారి చూపే లైట్‌హౌస్‌లా ఉపయోగించాలి.




-హెచ్.డబ్ల్యు.బీచర్

నీతిలేని వాణిజ్యం, కృషిలేని సంపద, శీలం లేని విద్య, త్యాగం లేని ఆరాధన, మానవతలేని శాస్త్ర విజ్ఞానం, నియమనిష్ఠలు లేని రాజకీయం ఇవి సామాజిక దురాచారాలు.



-గాంధీజీ

## ప్రజావాక్కు



### కరోనా కోరల పదును తగ్గింది

ప్రపంచ ఆరోగ్యసంస్థ కరోనా ఇకఎమర్జెన్సీ అనారోగ్యం కాదంటూ ప్రకటించడం విశేషం. దాదాపు మూడేళ్లకుపైగా ప్రపంచ స్థాయి అత్యయిక వ్యాధిగా కోరలు చాచి దేశాల్ని వణికించిన కరోనా తన స్థాయిని కోల్పోవడం మానవ విజయం. అయితే కోరలు పదును కోల్పోయినా ముప్పు పూర్తిగా తప్పిపోలేదని గుర్తించడంఅవశ్యకం. కరోనా తన మహమ్మారి హోదాని కోల్పోవకపోవడం గమనార్హం. ధనిక, పేద దేశాల తారతమ్యం లేకుండా లక్షలాది ప్రాణాల్ని తోడేసిన కరోనా కోట్లాది కుటుంబాల్ని రోడ్డున పడేసింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థని చిన్నాభిన్నం చేసింది. అలలు అలలుగా విజృంభించి ఎప్పటికప్పుడు రూపాలు మార్చుకుంటూ ఈ వైరస్ విస్తృతంగా వ్యాపించి ప్రజారోగ్య వ్యవస్థను కుప్పకూల్చింది. అందుకనే గతంలో నేర్చిన పాఠాల్ని దేశాలు, అంటే ప్రభుత్వాలు,ప్రజలు మరువరాదు. ప్రజారోగ్య వ్యవస్థను పటిష్టం చేసి, సన్నద్ధంగానే ఉండాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఇడుపులపాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఎడారి, స్మశానం అని కీర్తించిన పాలకులుఇప్పుడక్కడ భూములు రాష్ట్రంలో పేద వారికందరికీ పంచుతారట! మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాత గారుఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారు. ఆ భూములు ముందు అక్కడి పేదవారికి పంచవచ్చు కదా? ఇడుపులపాయలో పేదలుఎవరు? పెత్తందార్లు ఎవరు? అలాగే మూడురాజధానులు అంటున్నవారు విశాఖలో ఆక్రమించుకుంటూ, అమరావతిలో పంచుతారా? అసలు కోర్టులోవ్యాజ్యం నడుస్తుండగా భూములు ఎలా పంచుతారు? రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మాండమస్ ఆర్డర్ అమలు చేయకుండా ఈవిధంగా చేయడం చట్ట విరుద్ధం!

-జి.భారతీ, ఏలూరు, ఏలూరుజిల్లా

### డిపాజిట్‌లకు ప్రత్యేక వెబ్‌పోర్టల్

బ్యాంకు ఖాతాలోని నగదు పదేళ్లుగా లేదా అంతకు ముందు నుంచీ వాడుకలో లేకుండాపోతే దాన్ని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌గాపరిగణిస్తారు. బ్యాంకుల్లోని ఈ విధంగా మూలుగుతున్న నగదు ఖాతాదారుల వివరాల సమాచారంతో కూడిన వెబ్ పోర్టల్‌నుప్రారంభించనున్నట్లు ఆర్.బి.ఐతెలిపింది. ఇటు వంటి డిపాజిట్లు పేరుకుపోవడానికి బ్యాంకులు డిపాజిట్లు స్వీకించినప్పుడే ఖాతాదారుల పూర్తివివరాలు,నామినీ, వారి అడ్రస్‌లు తీసుకోక పోవడమేకాకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఖాతాదారులకు లేదా వారి వారసులకు తెలియచేయకపోవడమే.

-డి.జె.మోమన్‌రావు, శ్రీకాకుళం జిల్లా

### జైలుశిక్ష సబబే!

కోర్టు ధిక్కరణ కేసులో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు జైలుశిక్ష, జరిమానా విధించడం పూర్తిగా సబబే! నిజానికి వారు ఆయా ఉద్యోగాల్లో కొనసాగడానికి అనర్హులు అని చెప్పాలి. సమస్య మూలాల్లోకి వెళ్లితే సామాన్యులకు కోర్టు వరకు రాకుండా న్యాయం చేయాల్సిన అధికారులు కోర్టు తలుపులు తట్టే పరిస్థితి తీసుకువస్తున్నారు. ఆపైన కోర్టు ఆదేశాలను కూడా ధిక్కరించడం,మరలబాధితులు ఆదేశాలు అమలుకోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి. కనీసం కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా అప్పీలుకు వెళ్లడం మరో దుర్మార్గం. ఇలా వేల సంఖ్యలో కోర్టు ధిక్కార కేసులు రాష్ట్ర హైకోర్టులో పరిష్కారంకావలసి ఉంది. కోర్డు ఆదేశాలు అమలుకాక, కోర్టు వరకు రానివి మరిన్ని ఉండి ఉంటాయి? చిన్న చిన్న సమస్యలను కోర్టు వరకు రాకుండా చూడవలసిన పాలకులు, ప్రజాధనాన్ని, కోర్టులసమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ప్రతిపక్ష నేతపై విమర్శలు తగదు

ఆరుగాలం కష్టించి పండించినధాన్యాన్ని కొనే దిక్కులేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రాప్ నమోదు, తేమ, నూక అంటూ రకరకాల ఆంక్షలు పెట్టడంతో రైతులను దళారులు,మిల్లర్లు అడ్డంగా దోచుకున్నారు. ఆపైన అకాల వర్షాలతో కల్లాల్లో ధాన్యం తడిసి మొలకలు వచ్చి రైతులు పూర్తిగా నష్టపోయారు. అయినా ప్రభుత్వ యంత్రాంగం చేష్టలుడిగి చోద్యం చూస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష నేత గోదావరి జిల్లాలో రైతుల వద్దకు రావడంతో మంత్రులు ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక వచ్చింది. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఇది వాస్తవం. ప్రభుత్వ తీరును అధికారపార్టీ స్థానిక ప్రజాప్రతినిధులే తప్పుపడుతున్నారు. ఇప్పటివరకు కుంటిసాకులు, వక్రభాష్యాలు చెప్పిన మంత్రులు, అధికార యంత్రాంగం యధావిధిగా ప్రతిపక్ష నేతపై ఎదురుదాడికి దిగారు.

-ఉప్పలపాటిరాజా,గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు?

భారత్‌లో ధరలు రికార్డు స్థాయికి పెరిగాయి. అయితే ధరలు ఇలా మండిపోవడానికి గత ప్రభుత్వాల తీరే కారణమని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఇంధన దిగుమతుల విషయమై గత ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. మరి ఆర్థికపరిస్థితులు, సంపద సృష్టిలో మా వాటాయేది? మరి మనం ఎక్కడున్నాం? మరి సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు.

-దాసండ్ల పోషమల్లయ్య, జగిత్యాలజిల్లా


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక విద్యపై అవగాహన అవసరం

**భారతదేశం ఇతర దేశాల మధ్య నెలకొని వున్న ఈ ఆర్థిక అక్షరాస్యత అంతరాన్ని తొలగించడానికి ఆర్థిక విద్యను భారతదేశ విద్యావ్యవస్థలో విలీనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాకుండా జీవిత ప్రారంభం నుంచి యువతకు ఆర్థిక అవసరాలకు సంబంధించి జ్ఞానం, నైపుణ్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దేశజనాభాలో కేవలం 76 శాతం వయోజనులకు మాత్రమే ప్రాథమిక ఆర్థిక అంశాలలో అవగాహన ఉండడం విదితమే. ప్రస్తుతం మనదేశంలో కేవలం 5.5 శాతం పాఠశాలలు మాత్రమే ఆర్థిక విద్య కోర్సులను అందిస్తున్నాయి.**

డాక్టర్ కృష్ణకుమార్ వేపకొమ్మ

భారతదేశం అన్ని రంగాలలో ముందంజ వేస్తున్నప్పటికీ ఆర్థిక సమ్మేళనాన్ని సాధించడంలో కొంతవరకు విఫలమైందని, దీని సాధనకు కీలకమైన ప్రాథమిక ఆర్థిక పరిజ్ఞానం దేశ జనాభాలో ఎక్కువ శాతం మందికి లేకపోవడం, అంతేకాకుండా ఆర్థిక అక్షరాస్యతకు తగినంత ప్రోత్సాహం కల్పించకపోవడం అని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఆర్థిక విద్య అవగాహనాలోపం కారణంగా వ్యక్తులు ఆర్థిక నిర్ణయాలు దృఢంగా తీసుకోలేకపోవడం, వారికి ఆర్థిక సంస్థలపై విశ్వాసం సన్నగిల్లడం, ఆర్థిక చేరికకు ఆటంకం కలిగిస్తున్నాయన్నది పలువురి వాదన. ప్రపంచ సగటు 35శాతంతో పోలిస్తే భారతదేశం ఆర్థిక అక్షరాస్యత రేటు 24 శాతం మాత్రమే ఉంది. యుఎస్, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో వరుసగా 57 శాతం,68 శాతం రెట్లు కలిగి ఉండడం ఆశ్చర్యం. భారతదేశం ఇతర దేశాల మధ్య నెలకొని వున్న ఈ ఆర్థిక అక్షరాస్యత అంతరాన్ని తొలగించడానికి ఆర్థిక విద్యను భారతదేశ విద్యావ్యవస్థలో విలీనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాకుండా జీవిత ప్రారంభం నుంచి యువతకు ఆర్థిక అవసరాలకు సంబంధించి జ్ఞానం, నైపుణ్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దేశజనాభాలో కేవలం 76 శాతం వయోజనులకు మాత్రమే ప్రాథమిక ఆర్థిక అంశాలలో అవగాహన ఉండడం విదితమే. ప్రస్తుతం మనదేశంలో కేవలం 5.5 శాతం పాఠశాలలు మాత్రమే ఆర్థిక విద్య కోర్సులను అందిస్తున్నాయి. ఆర్థిక విద్య పిల్లలకు బడ్జెట్, పొదుపు, పెట్టుబడి వంటి ప్రాథమిక ఆర్థిక అక్షరాస్యత నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది. ఈ నైపుణ్యాలు వారి డబ్బును మరింత ప్రభావంతంగా నిర్వహించడంలోనూ, భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోనడంలోనూ వారికి సహాయపడతాయి. ప్రభుత్వం ఆర్థిక విద్యాబోధనకు మరింత ప్రాధాన్యమిచ్చి అన్నీ పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కొంత ఆర్థిక ఎరిజ్ఞానాన్ని అందించే దిశగా చర్యలు చేపట్టాలి. ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడానికి, ఆర్థిక ఉత్పత్తులు, సేవలపై అవగాహన కల్పించడానికి భారత ప్రభుత్వం నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్‌సిఎఫ్ఇ జనాభాలోని వివిధ వర్గాలలో ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేస్తుంది. మహిళలు, గ్రామీణ సంఘాలు, తక్కువ ఆదాయ కుటుంబాలు వంటివారిపై ప్రత్యేక దృష్టిసారించి, వారికి విద్యావనరులు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించిన పరిశోధనలను తెలియచేయడం, అంతేకాకుండా ఆర్థికమోసాలు, వాటి అవగాహనను పెంచడానికి ఈ మిషన్ తోడ్పడుతుంది. ఎన్‌సిఎఫ్ఇ ప్రారంభించిన




కొన్ని కార్యక్రమాలు ముఖ్యంగా నేషనల్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ క్యాంపెయిన్, ఫైనాన్షియల్ లిటరసీ వీక్ ఎంచుకోతగ్గవి. పాఠశాలలకు సంబంధించి ప్రామాణికమైన ఆర్థిక అక్షరాస్యత పాఠ్యాంశాల అభివృద్ధి కూడా ఇందులోభాగమే. దేశవ్యాప్తంగా ఆర్థిక విద్యను ప్రోత్సహించడానికి పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, ఎన్‌జిఒలు వంటి వివిధ వాటాదారులతో కలిసి వారికి సహకరిస్తూ పనిచేస్తుంది. మొత్తం మీద భారతదేశంలోని నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ దేశంలో ఆర్థిక అక్షరాస్యత విద్యను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. వ్యక్తులు సంఘాలు వారి ఆర్థిక విషయాల గురించిన సమాచారం అందించి ఎవరికి వారు నిర్ణయాలు తీసుకునేలా శక్తివంతం చేయడంలోనూ సహాయపడుతుంది. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలతోసహా ప్రైవేట్ రంగ కంపెనీలు ప్రజలకు బడ్జెట్, పొదుపు,పెట్టుబడి, క్రెడిట్ నిర్వహణలను గురించిన అవగాహన కల్పించడానికి వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, ఆన్‌లైన్ కోర్సులను నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగింది. డిజిటల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, క్రిప్టోకరెన్సీ పెరుగుదలతో పాఠశాల విద్యార్థులలో ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యత మరింత పెరిగింది. ఆర్థిక నిర్వహణలు తమకు తామే బలవంతంగా చేసుకునేలా కొవిడ్ మహమ్మారి ఆర్థిక అక్షరాస్యత పాఠాలను నేర్పింది. భారతదేశంలోని ఆర్‌బిఐ, సెబి, ఐఆర్‌డిఎఐ, పిఎఫ్‌ఆర్‌డిఎ వంటి నియంత్రణ సంస్థలు చిన్న వ్యాపారాలలో ఆర్థిక అక్షరాస్యతను మెరుగుపరచడానికి ప్రాధాన్యతనిస్తాయి. ముఖ్యంగా చిన్న చిన్న వ్యాపారాలు, భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటివి కాబట్టి ఆర్థిక అక్షరాస్యత కలిగిన చిన్న వ్యాపార యజమానులు ఫైనాన్సింగ్, పెట్టుబడి పెట్టడం, నగదు ప్రవాహాన్ని నిర్వహించడం వంటి లావాదేవీలకు సంబంధించిన నిర్ణయాలు వారే తీసుకోవచ్చు. ఇది మెరుగైన ఆర్థిక ఫలితాలకు దారితీస్తుంది. అదనంగా, ఇది వివిధ ఆర్థిక ఉత్పత్తులు, సేవల నష్టాలను ప్రయోజనాలను అర్థం చేసుకోవడంలో వ్యక్తులకు సహాయపడుతుంది. ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమైనవి అయినప్పటికీ, భారతదేశంలో ఆర్థిక అక్షరాస్యత స్థాయిలను మరింత మెరుగుపరచడానికి దీర్ఘకాలిక ప్రయత్నం చాలా అవసరం. ఆర్థిక అక్షరాస్యత స్థాయిలను పెంచడం వల్ల పేదరికాన్ని తగ్గించవచ్చు. దేశాభివృద్ధికి అవసరమైన ఆర్థిక వృద్ధిని పెంచవచ్చు. ఏదేమైనప్పటికీ ఈ లక్ష్యాన్ని సాధించడానికి యువకులు తమ ఆర్థిక నిర్వహణ గురించి అవగాహన చేసుకోవడానికి చొరవ తీసుకోవడం, ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో సహాయపడే సమాచార ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం అవసరం. ఆర్థిక విద్యను విద్యావ్యవస్థలో చేర్చడం, భారతదేశంలోని పెద్దలకు అందుబాటులో ఉంచడం చాలా కీలకం. ఒక విధంగా చెప్పాలంటే ఆర్థిక అక్షరాస్యత మొత్తం ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా మరింత సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుంది. ఆర్థిక అక్షరాస్యత అనేది ప్రభుత్వం, ప్రైవేట్‌రంగం, పౌర సమాజం, విద్యాసంస్థలతోసహా బహుళ వాటాదారులతో కూడిన సహకార ప్రయత్నంగా ఉండాలి. ఆర్థిక విద్య సమాజంలో అవసరమైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతో ఉంది. ●

# మణిపూర్ రావణకాష్ఠం చల్లారేనా?

డా.యం.సురేష్‌బాబు

రిజర్వు, రక్షిత అడవులు,చిత్తడి నేలలకు సంబంధించి మణిపూర్‌లోని బిజెపి ప్రభుత్వం చేసిన సర్వేపై ఆదివాసీ గిరిజనులు తీవ్ర అభ్యంతరాలు చెబుతున్నారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం చర్చిలను కూల్చివేస్తోందని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇదే సమయంలో మణిపూర్ జనాభాలో కీలకంగా ఉన్న మైతీలకు ఎస్టీ హోదాపై కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు వివాదానికి మరింత ఆజ్యం పోశాయి. దీంతో ఎనిమిది జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారి ఎక్కడికక్కడ హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి. బుధవారం చురచంద్పుర్ జిల్లా టోర్బంగ్ ప్రాంతంలో గిరిజన విద్యార్థుల సంఘం ఆల్ ట్రైబల్ స్టూడెంట్ యూనియన్ మణిపూర్ భారీ ర్యాలీ చేపట్టింది. ఇంపాల్ లోయలో అధిక సంఖ్యలో ఉండే మైతీ సామాజిక వర్గం తమను ఎస్టీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తోంది. దీనిని వ్యతిరేకిస్తూ ఎటిఎస్యూఎం నిరసన ప్రదర్శన చేపట్టింది. ఈ ఆందోళనకు వేలాది మంది గిరిజనులు హాజరయ్యారు. ఈ ర్యాలీలో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య ఘర్షణలు చెలరేగి తీవ్రరూపం దాల్చాయి. వీటిని అదుపు చేసేందుకు పోలీసులు బాష్పవాయువు గోళాలు ప్రయోగించారు. మణిపూర్ జనాభాలో 53 శాతం ఉన్న ప్రధానంగా మణిపూర్ లోయలో నివసించే మైతీ కమ్యూనిటీని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ అశాంతిని నెలకొల్పింది. కానీ అది కారణం మాత్రమే. అంతర్లీనంగా ఉన్న కోపం, చాలా కాలం పాటు తెగల మధ్య వైరుధ్యాలు అన్నీ కలిసి మణిపూర్‌లో రావణకాష్టానికి దారితీసింది. మండిపడటానికి ఇతర కారణాలున్నాయి. ఇవి రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో రిజర్వ్ చేయబడిన రక్షిత అడవులపై ప్రభుత్వం నిర్బంధానికి మాత్రమే కాకుండా కుకీల హింసకు గురవుతున్న భావనతో కూడా ముడిపడి ఉంది. మయన్మార్‌లోని సరిహద్దుకు ఆవల ఉన్న ఒకే జాతికి చెందిన అనేక మంది చిన్‌లు, హింస నుండి పారిపోతూ భారతదేశంలోకి ప్రవేశించారు. అక్రమ వలసదారులు అని పిలవబడే వారిపై ప్రభుత్వం కఠినమైన వైఖరి అవలంభించడం కుకీలకు కోపం తెప్పించింది. వారి బంధువులు, మణిపూర్‌లోని కొండల్లోని రిజర్వ్‌డ్ రక్షిత అడవీ ప్రాంతాలను గిరిజన సంఘాలు ఆక్రమించడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. బిజెపి ముఖ్యమంత్రి కఠినమైన వైఖరి వివిధ కారణాల వల్ల ఈ ఘటనలు జరుగుతున్నాయి. కొండల్లోని అనేక ఎకరాల భూములు గసగసాల సాగుకు ఉపయోగించబడుతున్నాయి. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జరిగేయుద్ధంలో భాగంగా అటవీ ప్రాంతాలపై దాని అణచివేతను ప్రభుత్వం చూస్తుంది. అయితే కుకి ప్రజలందరికీ వ్యతిరేకంగా డ్రగ్‌లార్డ్స్ అనే పదాన్ని ఉపయోగించడాన్ని కూడా తప్పుబట్టింది. రెండవది మణిపూర్‌లో భూమిపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. గిరిజన గ్రామాల్లో జనాభా పెరగడంతో వారు తమ చారిత్రక, పూర్వీకుల హక్కుగాభావించే చుట్టుపక్కల అటవీ ప్రాంతాలకు వ్యాపిస్తున్నారు. దీన్ని ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. అదే సమయంలో లోయలలో నివసించే



మెయిటీలు, కొండ ప్రాంతాల్లో స్థిరపడటానికి లేదా భూమిని కొనుగోలు చేయడానికి అనుమతించనందున కోపంతో ఉన్నారు. గిరిజన ప్రజలు లోయలో భూమిని కొనుగోలు చేయవచ్చు. కొత్తగ్రామాలను ఎలా గుర్తించాలనే దానిపై ప్రభుత్వానికి అసలు విధానం లేదు. అలాగే మణిపూర్‌లో పారదర్శకమైన అటవీ విధానం లేదు. దీంతో సొంత పార్టీలోనే దుమారం రేగింది. మణిపూర్‌లో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణల్లో మృతుల సంఖ్యపై అధికారులు తొలిసారిగా ప్రకటన చేశారు. ఈ హింసలో 54 మంది మృతిచెందినట్టు తెలిపారు. అయితే అనధికారిక వర్గాల ప్రకారం ఈ సంఖ్య 100కిపైగా ఉంటుందని తెలుస్తోంది. ఘర్షణలో దాదాపు 200 మందికిపైగా గాయపడినట్టు పేర్కొంటున్నాయి. కాగా చురచందాపూర్ జిల్లా మోర్గే ఆస్పత్రిలో 16, తూర్పు ఇంఫాల్ జిల్లా జవహర్‌లాల్‌నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో 15 మృతదేహాలున్నాయి. ఆర్మీ, అసోం రైఫిల్స్ పహారా మధ్య ఇంఫాల్ లోయలో జనజీవనం సాధారణ స్థితికి చేరుకుంటోంది. శనివారం మార్కెట్లు, దుకాణాలు తెరచుకున్నాయి. భారీ స్థాయిలో రంగంలోకి దిగిన కేంద్ర బలగాలు ప్రధాన రహదారులు, కీలక ప్రాంతాల్లో మోహరించాయి. ఇంఫాల్ లోయలోని తిరుగుబాటుదారులు శిబిరాల్లో చేరితే మైతీ గిరిజన వర్గాల మధ్య పూర్తిస్థాయి సాయుధ పోరాటంగా సంక్షోభం తీవ్రరూపం దాల్చుతుందనే భయాల మధ్య సైన్యం, అసోం రైఫిల్స్ ఫ్లాగ్ మార్చ్‌లను కొనసాగించడంతో శనివారం కొంత సాధారణ స్థితి తిరిగి వచ్చింది. ఇదే సమయంలో భారత్, మయన్మార్ సరిహద్దుల్లో అస్థిర పరిస్థితి నెలకొంది. మణిపూర్‌లో సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు ఇది హానికరం అని భద్రతా వర్గాలు వెల్లడించాయి. బుధవారం నుంచి ఉద్రిక్తంగా మారిన మణిపూర్‌లో 10వేల మంది సైన్యం పారామిలిటరీ బలగాలతో పహారా కాస్తున్నారు. ఇప్పటివరకు 13వేల మందిని శిబిరాలకు తరలించినట్లు రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. మరోవైపు ప్రజలు శాంతిని పాటించాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు విజ్ఞప్తి చేశారు. జాతుల మధ్య చర్చలు జరగాలనిఆయన పిలుపునిచ్చారు. చాలా మంది చనిపోయారు. ఆస్తులకు భారీ నష్టం కలిగింది. మైతీలైనా, కుకీలైనా అందరూ ఒక రాష్ట్రానికి చెందిన వారు. శాంతి నెలకొంటేనే సమాజం ముందుకు సాగుతుంది. ఇదే సమయంలో శుక్రవారం రాత్రి జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఐదుగురు మిలిటెంట్లు హతమయ్యారని, ఇద్దరు జవాన్లు గాయపడ్డారని అధికారులు తెలిపారు. తమను షెడ్యూల్డ్ తెగలో చేర్చాలన్న మైతీల డిమాండుకు అనుకూలంగా నాలుగు వారాల్లో కేంద్రానికి సిఫార్సు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మణిపూర్ హైకోర్టు ఆదేశించడంతో హింస చెలరేగింది. మైతీల డిమాండును మైనారిటీలైన కుకీ, నాగా గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. హైకోర్టు ఆదేశాల అనంతరం గిరిజన సంఘాలు నిర్వహించిన ర్యాలీలో ఘర్షణ చెలరేగింది. రెండు వర్గాలు దాడులు, ప్రతిదాడులు చేసుకోవడంతో రాష్ట్రం అట్టుడికిపోయింది. మరోవైపు, మణిపూర్‌లో చిక్కుకున్న తమ పౌరులను తరలించేందుకు విమానాలు నడపాలంటూ తాము చేసిన విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించిందని మిజోరం అధికారి ఒకరు తెలిపారు. దీనిపై కేంద్రం ఇంకా స్పందించలేదు. ●

# మీడియా స్వేచ్ఛలో జోక్యం వద్దు!



మేకిరి దామోదర్

భారతదేశంలో గత కొన్ని సంవత్సరాలుగా పౌరులు అనుభవిస్తున్న స్వేచ్ఛక్రమంగా దిగజారిపోతుంది. రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛలో అంతర్భాగమైన మీడియా స్వేచ్ఛకు స్వయం ప్రతిపత్తి కల్పించడం జరిగింది. తద్వారా మీడియా స్వతంత్రంగా వ్యవహరిస్తూ వాస్తవాలు చెప్పే హక్కు కలిగి ఉంది. దీన్ని అడ్డుకుంటే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం ఏర్పడనుంది. అందుకే ప్రజాస్వామ్యానికి మీడియా స్వేచ్ఛను నాలుగో స్తంభం (ఫోర్త్ ఎస్టేట్)గా పేర్కొంటారు. ఈ మీడియా స్వేచ్ఛ యాజమాన్యాలకు ఇచ్చింది కాదు. ప్రభుత్వాల, వ్యవస్థీకృత వర్గాల నుండి ఆంక్షలు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా, సరైన రీతిలో సంపూర్ణంగా వార్తలను సేకరించడం, ప్రచురించడంలో నిజాయితీగా వ్యవహరించాలి. మీడియా పత్రిక స్వేచ్ఛ అటే? దేశ పౌర, రాజకీయ, మత స్వాతంత్ర్య, స్వేచ్ఛ పరిరక్షణ కల్పవృక్షం. ఈ ప్రజా కల్పవృక్షాన్ని ప్రశ్నించడానికి న్యాయస్థానాలకు, చట్టసభలకు కూడా వీలుండదు. ఎంతో విశిష్టతను, స్వతంత్రతను కల్పించారు రాజ్యాంగ నిర్మాతలు. ప్రజలకు వాస్తవాలు తెలిపే హక్కు మీడియాకు ఉంది. కఠిన వాస్తవాలను ప్రజల ముందు ఉంచితేనే వారు సరైన ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసుకుంటారు. అలా మీడియా ఎన్నో సంస్కరణలకు, సామాజిక, రాజకీయ మార్పులకు దోహదపడింది,పడుతుంది. ఈ మధ్య మళయాల వార్త ఛానల్ మీడియా వన్‌పై కేంద్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని తొలగిస్తూ, ప్రజాస్వామ్య మనుగడకు మీడియా స్వతంత్ర ముఖ్యమని సుప్రీం భావించి తీర్పును వెలువరించింది. విమర్శిస్తే ప్రభుత్వ వ్యతిరేకత అంటే ఎలా అన్ని ప్రశ్నించింది. ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువైన మీడియా స్వేచ్ఛలో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవడం భావ్యంకాదు. ప్రపంచంలో భారతదేశ స్థానం మీడియా స్వేచ్ఛలో దిగజారిపోతుంది. ప్రభుత్వాన్ని విమర్శించే మీడియా సంస్థలు, స్వతంత్ర మీడియా సంస్థలను సంపాదకీయ వర్గాన్ని, జర్నలిస్టుల మీద ఉగ్రవాదం, రాజద్రోహం లాంటికఠిన శిక్షలకింద తప్పుడు కేసులను బనాయించడమే కాకుండా దాడులు, హత్యలు జరుగుతున్నాయనిహ్యూమన్ రైట్స్ వాచ్ పేర్కొంది. అలాగే ఈ మధ్య అధ్యయనం చేసిన పారిస్‌కు చెందిన స్వతంత్ర ఎన్‌జీఓ రిపోర్ట్ విత్అవుట్ బోర్డర్స్ రిపోర్టర్స్ సాన్స్‌ఫ్రాంటియర్స్ అనే సంస్థ రాజకీయ, ఆర్థిక, లెజిస్లే టివ్,సామాజిక భద్రత లాంటి ప్రధాన అంశాలు, మీడియా స్వేచ్ఛ సూచీల మీద 'ప్రపంచ పత్రిక దినోత్సవం మే-3'న నివేదికను విడుదల చేసింది. ఆ మేరకు 21వ ఎడిషన్ వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్‌లో ప్రపంచంలోని 180దేశాల్లో భారత్ 2023 సంవత్సరంలో 161 స్థానంతో బలహీన ర్యాంకులో ఉంది. మనకన్న చిన్న దేశాల కన్నా దిగజారిపోవడంతో ఇది ప్రజాస్వామ్య వాదులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇలా గతంలో 2009 సంవత్సరంలో 105వ ర్యాంకులో ఉండేది. 2019 నాటికి దాని పరిస్థితి 140వ ర్యాంకుకు దిగజారిపోయింది. ఆ తరువాత 2020-21 నాటికి భారత ర్యాంకు 142కు, 2022 నాటికి 150వ స్థానానికి పడిపో యింది. తాజాగా 2023కి వచ్చేసరికి ఇంతకన్నా 11స్థానాలు దిగజారి 161వ స్థానానికి కుదేలయింది. మన పొరుగుదేశాలు భూటాన్, నేపాల్ అఫ్ఘానిస్థాన్, మయన్మార్ కన్నా తక్కువ స్థానా ల్లో ఉండడం గమనార్హం. నాడు బ్రిటిష్ పాలనలో పాశ్చాత్య మీడియా వలస దోపిడీని సమర్థించడం జరిగింది. వారి దోపిడీకి ఆకృత్యాలకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భారత జాతిప్రయోజనాలను కాపాడుకోవడం కోసం భారతీయ మీడియా ఏర్పడింది. పత్రికా రంగంలో నాడు ఎలాంటి సౌకర్యాలు, స్వేచ్ఛలేని నిర్బంధ కాలంలో స్వాతంత్రోద్యమ ఆకాంక్షను, ఉద్యమ భావజాల వ్యాప్తికై భారత జాతిని చైతన్యపరుచుటకు సొంత ఆస్తులు అమ్ముకొని అష్టకష్టాలు పడి పత్రికలను నడిపినారు. ఆనాడు మన మీడియా స్వాతంత్రోద్యమానికి వెన్నుదన్నుగా నిలిచింది. దేశ స్వాతంత్ర్యానికి నిస్వార్థంగా మీడియా పని చేసింది. ఆ తదనంతరం గత మూడు దశాబ్దాల నుండి ప్రపంచీకరణలో భాగంగా పెట్టుబడిదారీ విధానాలు పాలనలోకి మనదేశంలో ప్రవేశించడంతో ప్రజాప్రయో జనాలు కాపాడాల్సిన మీడియా కార్పొరేట్ ప్రయోజనాలకు వత్తాసు పలుకుతుంది. అయినా నేటికీ పత్రిక విలువల కోసం నిబద్ధతతో వ్యవహరిస్తూ, పాలకుల నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న పత్రికా సంస్థలు చాలానే ఉన్నాయి. ప్రజల కోసం రాజ్యాంగం ప్రసాదించిన మీడియా స్వేచ్ఛను కాపాడుతుంది. వారి ఆకాంక్షలకు, ఆశయాలకు కట్టుబడి రాస్తున్నాయి. వినిపిస్తున్నాయి. మీడియా స్వేచ్ఛను అడ్డుపెట్టుకొని కార్పొరేట్ మీడియా చేసే అసత్యప్రచారాలు ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా కీర్తించబడుతున్నవేళ రాజ్యాంగబద్ధంగా ప్రజాపాలన సాగించాల్సిన చట్టసభలు పదవీ ప్రమాణాలకు కట్టుబడి మీడియా స్వేచ్ఛలో తలదూర్చకుండా సంక్షేమ, శ్రేయోరాజ్యంగా పాలన అందించాలి. లేదంటే నాటి బ్రిటిష్ పాలకులను నేటి ప్రజాపాలకులు మించిపోతున్నారనే అపకీర్తిని మోయాల్సి వస్తుంది. మనదేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యానికై పరితపించిన ఆనాటి ఉద్యమ నాయకుల భారత జాతి ఆకాంక్షలైన సమభావన, భావప్రకటనా స్వేచ్ఛ, పౌర స్వేచ్ఛలను పరిరక్షించాలి. పౌర సమాజం ఆకాంక్షల్ని పాలకుల ఆకృత్యాన్ని చెప్పని చూపని మీడియా ఉన్నా ఒకటే లేకున్నా ఒక్కటే అన్ని ప్రజాస్వామ్యవాదులు భావిస్తున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా సరే భావ ప్రకటనా స్వేచ్ఛను, మీడియా స్వేచ్ఛను హరించడానికి, విమర్శలను తొక్కిపట్టడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. వాస్తవంగా నిర్మాణాత్మక విమర్శలు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లాంటివి. చాలా అవసరం. ప్రజల భావవ్యక్తీకరణ హక్కును పరిరక్షించడం, ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు ఉండాల్సిన అతి ముఖ్యమైన లక్షణం. మన రాజ్యాంగం పౌరులకు ఆ భరోసా నిస్తుంది. అందుకే మీడియా స్వేచ్ఛ దిగజారడం వలన పౌర సమాజం గతి ఏమవుతుంది? కావున పాలకులు వెంటనే నిర్బంధం, ఒత్తిడి లేని ప్రజాజీవనానికి పాటుపడుతూ మీడియా స్వేచ్ఛ పరిరక్షణలో ప్రపంచంలోనే అగ్రభాగాన నిలవాలి. ●

# పోలీస్ స్టేషన్ ఆవరణలోనే బిజెపినేతపై ఎమ్మెల్యే దాడి!

**అమేథి,మే 10:** పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే ఒక ఎమ్మెల్యే బిజెపి నేత భర్తపై భౌతిక దాడికి దిగిన సంఘటన సంచలనం కలిగించింది. సమాజ్‌వాదీపార్టీ ఎమ్మెల్యే రాకేష్‌ప్రతాప్‌సింగ్ బిజెపి నేత భర్త అయిన దీపక్‌సింగ్‌పైనే దాడికి దిగి తీవ్రంగా కొట్టిన వీడియోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. మున్సిపల్‌ఎన్నికల్లో



బిజెపి అభ్యర్థిగా ఉన్న రష్మిసింగ్‌భర్త దీపక్‌సింగ్‌లమధ్య పోలీస్‌స్టేషన్‌లో ఒకరిపై ఒకరు దూషణకు దిగారు. తదనంతరం ఒక్కసారిగా ఇరువురిమధ్య వైరం పెరిగిపోయింది. ఎమ్మెల్యే రాకేష్‌ప్రతాప్‌సింగ్ వచ్చిరావడంతోనే దీపక్‌సింగ్ చొక్కా పట్టుకుని కొడుతూ లాగుతూ పీకుతూ కనిపించారు. ఆయన అనుచరులుసైతం దీపక్‌సింగ్‌పై దాడికి దిగారు. దీంతో పోలీసులు రాకేష్‌ప్రతాప్‌సింగ్‌ను, దీపక్‌సింగ్‌ను వేరుచేయడానికి ఎంతో శ్రమపడాల్సి వచ్చింది. అతికష్టంమీద ఇద్దరినీ వేరుచేసారు. ఈ సంఘటన అమేథి జిల్లాలోని గౌరిగంజ్ కొత్వాలి పోలీస్‌స్టేషన్ ఆవరణలో జరిగింది. సమాజ్‌వాదీపార్టీ నాయకుడి వివాదాస్పదంగా దీపక్‌సింగ్ స్టేషన్‌కు వచ్చిరావడంతోనే తీవ్రపురాణం అందుకున్నాడని, అప్పటికే స్టేషన్ ఎదుట నిరసన ప్రదర్శనలో ఉన్న రాకేష్‌ప్రతాప్‌సింగ్ దీపక్‌సింగ్ తిట్లతో ఆగ్రహావేశాలతో ఊగిపోయినట్లు తేలింది. దీపక్‌సింగ్, ఆతని మద్దతుదారులు తన మద్దతుదారుల్లో కొందరిపై దాడికి దిగారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే పోలీసులు ఎలాంటిచర్యలు తీసుకోలేదని నిరసన తెలుపుతూ స్టేషన్‌వద్దప్రదర్శనకు దిగారు. ఈ నిరసనసమయంలోనే దీపక్‌సింగ్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. సమాజ్‌వాదీపార్టీ ఎమ్మెల్యేని, ఆతని మద్దతుదారుల్ని బెదిరించారని ఆరోపిస్తూ ఆగ్రహంతో దీపక్‌సింగ్‌పై దాడికి దిగారు. దీంతో పరిస్థితి చేయిదాటిపోయింది. ఎమ్మెల్యే ఒక్కసారిగా ముందుకురుకుకుని వచ్చి దీపక్‌సింగ్‌పై దాడికి దిగారు. వెంటనే పోలీసులు అప్రమత్తం అయి ఇరువురిని వేరుచేసి దీపక్‌సింగ్‌ను మరోవైపునుంచి బయటికి పంపించివేసారు. సీనియర్‌పోలీస్ అధికారి ఒకరు మాట్లాడుతూ ఇద్దరు రాజకీయ ప్రత్యర్థులు ఒకరిపై ఒకరు దౌర్జన్యం చేసుకున్నారని, ప్రస్తుతానికి పరిస్థితి చక్కదిద్దామని, చర్యలు తీసుకుంటామని, ఇరువైపులా కేసులనమోదుచేసినట్లు తెలిపారు.

# ఐదేళ్లుగా సమస్యల్లోనే సిఎం కుర్చీ

## ఏం ప్రభుత్వం ఇది, అంతర్గతపోరుతోనే కాలక్షేపం

## రాజస్థాన్‌ప్రభుత్వంపై ప్రధాని మోడీ చురకలు



**జైపూర్, మే 10:** రాజస్థాన్‌లో ఉన్న ప్రభుత్వం ఎలా ఉందో అందరికీ తెలుస్తోందని, ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు విమర్శలుచేసుకోడానికి పోటీపడుతున్నారని, ఇక రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం ఏం పట్టించుకుంటారని ప్రధాని నరేంద్రమోడీ విమర్శించారు. పార్టీకి చెందిన సొంత ఎమ్మెల్యేల ముఖ్యమంత్రిని విశ్వసించలేని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ఒకరినొకరు అవమానించుకోడానికి పోటీపడుతున్నారని, ఐదేళ్లపాటుకూడా ముఖ్యమంత్రి కుర్చీ సమస్యలతో ఉంటే రాజస్థాన్ అభివృద్ధిని ఎవరు పట్టించుకుంటారని మోడీ ప్రశ్నించారు. రాజస్థాన్‌కాంగ్రెస్‌నేత మాజీ డిప్యూటిసిఎం సచిన్‌పైలట్ ముందురోజే విమర్శలుచేస్తూ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ నాయకురాలు బిజెపికి చెందిన వసుంధరరాజే సింధియా అని సోనియా గాంధీ కాదని ఎద్దేవాచేసారు. అంతేకాకుండా తాను పార్టీని ఎంతమాత్రం వీడబోనని, రాజస్థాన్ ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను ఎంతమాత్రం దెబ్బతీయనని చెపుతూనే ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్‌పై విమర్శలదాడిచేసారు. అజ్మేర్‌నుంచి జైపూర్‌వరకూ జనసంఘర్షయాత్రను నిర్వహిస్తున్నట్లు కూడా ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి వసుంధరరాజే సింధియా తన ప్రభుత్వానికి ఎంతోసాయం చేసారని, 2020లో కొందరు ఎమ్మెల్యేలతో సచిన్‌పైలట్ తిరుగుబాటుసమయంలో వసుంధర ఎంతో సాయంచేసారని అశోక్‌గెహ్లోత్ వ్యాఖ్యలు చేసారని సచిన్ ఈసందర్భంగా గుర్తుచేసారు. అయితే ఈవ్యాఖ్యలనే సాకుగా తీసుకుని ఏం ప్రభుత్వం నడుస్తోంది రాజస్థాన్‌లో అంటూ మోడీ ఎద్దేవాచేయడంతో వేదికపైనే ఉన్న ముఖ్యమంత్రి గెహ్లోత్ రాజస్థాన్ ఇపుడు మోడీ సొంతరాష్ట్రం గుజరాత్‌ను అధిగమించిందని, అభివృద్ధిపరంగా గుజరాత్‌తో తమకు పోటీలేదని పేర్కొన్నారు. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించేందుకు వచ్చిన మోడీకి స్వాగతం పలుకుతూనే రాజస్థాన్‌లో అభివృద్ధి శరవేగంగాజరిగిందన్నారు. రోడ్లు ఎంతో మెరుగ్గా ఉన్నాయన్నారు. రాజస్థాన్‌లో 5500 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించానని, రాజస్థాన్‌ప్రజలను అభినందిస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. రాజస్థాన్‌లో ఆధునిక మౌలికవసరుల కల్పనకు తమ ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలోచూసేవారికి ప్రతి అంశం ప్రతి కూలంగానే కనిపిస్తుందని మోడీ చెప్పారు. గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రా, ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్‌లు కలిసి ప్రధానిమోడీకి ఎయిర్ పోర్టులో సాదరంగా ఆహ్వానం పలికారు.

ఈ ఏడాది డిసెంబరులో ఎన్నికలకు వెళుతున్న రాజస్థాన్‌లో ప్రధానిమోడీ ఇప్పటికే మూడుసార్లు పర్యటించారు.

# విపక్ష ఐక్యకూటమికోసం బీహార్ సిఎం కసరత్తులు

## ముంబయిలో పవార్, థాకరేలతో భేటీ

**ముంబయి, మే 10:** ప్రతిపక్షపార్టీలన్నింటినీ ఏకంచేసేందుకు బీహార్ జెడియు అధ్యక్షుడు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కసరత్తులు ముమ్మరం చేసారు. ఇప్పటికే రాహుల్‌గాంధీని, ఒడిస్సా ముఖ్య మంత్రి నవీన్ పట్నాయక్‌ను కలి



సిన జనతాదళ్ చీఫ్ తాజాగా ముంబయి లో మహారాష్ట్ర నేతలను కలిసి వారితో చర్చలుజరిపారు. శివసేన చీఫ్ ఉద్ధవ్‌థాకరేతోపాటు మాతోశ్రీలో విందుకు హాజరయ్యారు. అంతకుముందే ఎన్‌సిపి నేత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శరద్‌పవార్‌ను కలిసి చర్చలు జరిపారు. దక్షిణముంబయిలోని సిల్వర్ ఓక్స్ నివాసంలో నితీష్ పవార్ ఇతర ఎన్‌సిపినేతలను కలిసి చర్చలు జరిపారు. భావసారూప్యతకలిగిన చిన్న పార్టీలన్నింటినీ ఏకంచేసేందుకు నితీష్‌కుమార్ సారథ్యం వహిస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో అందరినీ ఒకే వేదికపైకితెచ్చి బిజెపికి గట్టిపోటీ ఇవ్వాలని నిర్ణయించారు. విపక్షాలను ఐక్యంచేసే కార్యాచరణతోపాటు వివిధ పార్టీలతో తనకున్న వైరుధ్యాలను కూడా ఈసభ్యులతో పరిష్కరించుకుంటున్నారు. జెడియు ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కపిల్ పాటిల్‌మాట్లాడుతూ బిజెపి వ్యతిరేకపోరాడుతున్న తమ నాయకుడు నితీష్‌కుమార్‌కు విపక్ష పార్టీలనుంచి అనూహ్యరీతిన ఆదరణ లభిస్తోందని వారంతా మద్దతిస్తున్నారన్నారు. 1977లో అన్ని కాంగ్రెసేతర పార్టీలు కూడా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఒక్కటయి పోటీ చేసారని, అత్యవసర పరిస్థితి నుంచి దేశాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షించేందుకు ఆనాడు ఏకం అయ్యారని, అదే తరహాలో ఇపుడు విపక్ష పార్టీలన్నీ కూడా రాజ్యాంగ పరిరక్షణకోసం బిజెపికి వ్యతిరేకంగా ఒక్కటవుతున్నాయన్నారు. విశేష పాలనానుభవంతోపాటు రాజకీయ అనుభవం కూడా ఉన్న తమ నాయకుడికి రాజకీయంగా ఎలాంటి మచ్చలేదన్నారు. బీహార్ సిఎం ఒక్కరు మాత్రమే ఏవ్యక్తినుసారి ఏకం చేయగలరని, కాంగ్రెస్ పార్టీకూడా తమకూటమిలోభాగంగానే ఉంటుందని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఎవరో ఒకరు నాయకత్వం వహించి విపక్ష కూటమికి సారథిగా ఉంటే తాము మద్దతిస్తామని ఎన్‌సిపి చీఫ్ శరద్‌పవార్ వెల్లడించారు. అంతకుముందే బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కాంగ్రెస్‌ఎస్‌నేత సోనియా గాంధీ, రాహుల్, సమాజ్‌వాదీపార్టీ నేత అఖిలేష్‌యాదవ్‌లను కూడా కలిసిన నితీష్‌కుమార్ ఇపుడు ముంబయిలో శరద్‌పవార్, ఉద్ధవ్‌థాకరేలను కూడా కలిసి విపక్ష ఐక్యకూటమిపై చర్చలు జరిపారు.

# ప్రత్యేక న్యాయస్థానం ఎదుటకు ఇమ్రాన్ ఖాన్!

**ఇస్లామాబాద్, మే 10:** మాజీ ప్రధాని, పిటిఐ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్‌ను ఎట్టకేలకు ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరుపర్చారు. ఆయన్ను 14 రోజుల రిమాండ్‌కు ఇవ్వాలని ఎన్‌ఎబి కోరింది. బుధవారం ఇస్లామాబాద్ పోలీస్ లైన్స్‌లోని ప్రధాన కార్యాలయంలోని కొత్త అతిథి గృహాన్ని న్యాయస్థానంగా మార్చేశారు. ఇక్కడ ఖాన్‌పై నమోదైన రెండు కేసులను విచారించనున్నారు. యాంటీ అకౌంటబిలిటీ కోర్టు నెంబర్ 1 ఈ న్యాయస్థానంలో జడ్జిగా మహమ్మద్ బషీర్ వ్యవహరించారు. గతంలో నవాజ్ షరీఫ్ కుమార్తె మరియమ్‌పై నమోదైన అవినీతి కేసులను ఈ న్యాయమూర్తే విచారించారు. అప్పట్లో ఆమెకు శిక్షపడింది.



అల్‌ఖాదిర్ ట్రస్ట్ భూముల‌పై విచారణ సందర్భంగా ఖాన్‌ను 14 రోజులపాటు రిమాండ్‌కు ఇవ్వాలని ఎన్‌ఎబి లాయర్లు కోరారు. దీనిని ఇమ్రాన్ తరఫున న్యాయవాదుల బృందం తీవ్రంగా వ్యతిరేకించింది. అంతేకాదు తక్షణమే ఇమ్రాన్‌ను విడుదల చేయాలని కోరింది. అనంతరం న్యాయమూర్తి విరామం తీసుకున్నారు. వాస్తవానికి నేడు ఇమ్రాన్‌ను కలిసేందుకు న్యాయసలహా బృందానికి తొలుత అనుమతులు లభించలేదు. కానీ కొద్దిసేపటి తర్వాత ఖాన్‌ను కలిసేందుకు వారిని అనుమతించారు. ఇమ్రాన్‌ఖాన్ మరో కేసులో జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి హుమాయూన్ దిలావర్ ఎదుట కూడా హాజరుకానున్నారు. ప్రభుత్వానికి చెందిన బహుమతులు విక్రయించిన విషయంలో ఇమ్రాన్ ఎదుర్కొంటున్న ఆరోపణలపై ఇక్కడ విచారించనున్నారు. ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన పిటిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు విచారణ కేంద్రం వద్ద గుమిగూడకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. దీంతోపాటు మీడియా ప్రతినిధులకు కూడా ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. మరోవైపు పిటిఐ ఉపాధ్యక్షుడు షా మహమూద్ ఖురేషి, కార్యదర్శి అసద్ ఉమర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో వీరు ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ వేయడానికి యత్నించారు. కానీ అంతకు ముందే ఉగ్రవాద వ్యతిరేక బృందం పోలీసులు అసద్ ఉమర్‌ను అరెస్టు చేశారు. ఇక పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో భారీ ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. దాదాపు 1000 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఇక్కడ జరిగిన అల్లర్లలో దాదాపు 130 మంది పోలీసులు అధికారులు గాయపడ్డారు. అవినీతి కేసులో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను పారామిలిటరీ రేంజర్లు అరెస్టు చేశారు. ఓ అవినీతి కేసుకు సంబంధించి ఇస్లామాబాద్ హైకోర్టులో విచారణకు హాజరైన ఆయనను కోర్టు బయట అదుపులోకి తీసుకున్నారు. ఐఎస్‌ఐ కనుసన్నల్లోని సైన్యం తనను చంపడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించిన నేపథ్యంలో పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ అధినేత అయిన 70 ఏళ్ల ఇమ్రాన్‌ను అరెస్టు చేయడం గమనార్హం. ఆయన అరెస్టుతో దేశవ్యాప్తంగా విధ్వంసకర సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఆర్మీ ప్రధాన కార్యాలయంపైనా ఇమ్రాన్ పార్టీ కార్యకర్తలు దాడి చేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 2102, మృతులు 8 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,74,909

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి వైదరాబాద్,మే10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2102 కేసులు నమోదయ్యాయి. మృతి 8 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,74,909కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,21,781మంది కోలుకోగా 21,406మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,31,722చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కాం`ణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,595కి చేరగా,80,17,530మంది కోలుకున్నారు. 1,48,538మంది ప్రాణాలు కోల్పోయారు.

# సామూహిక బహిష్కరణ, ఒక్కరు ఓటు వేస్తే ఒట్టు నాయకులనే తరిమిన గ్రామస్తులు

**బెంగళూరు, చామరాజనగర మే 10:** కర్ణాటకలో 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో బుధవారం ఉదయం 7 గంటలకే పోలింగ్ మొదలైయింది. పలు నియోజక వర్గాల్లో ఓటర్లు ఉదయం నుంచి క్యూలైన్లలో నిలబడి ఓటు వేస్తున్నారు. ఓటు హక్కు అందరూ వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు పదేపదే మనవి చేస్తూనే ఉన్నారు. అయితే కర్ణాటకలోని చామరాజనగర జిల్లాలోని ఓ పోలింగ్ కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం వరకు ఒక్కరు కూడా ఓటు వేయలేదు. మీరు రాత్రి వరకు ఇక్కడే ఉన్నా ఎవ్వరూ వచ్చి ఓటు వేయరని గ్రామస్తులు తేల్చి చెప్పడంతో ఎన్నికల అధికారులు, పోలింగ్ విధులకు వెళ్లిన సిబ్బంది బిత్తరపోయారు. చామరాజనగర జిల్లాలోని గుండ్లుపేట తాలుకాలో చిక్క ఎలచెట్టి అనే గ్రామం. గ్రామంలోని ప్రభుత్వ స్కూల్‌లో ఎన్నికల అధికారులు పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్కూల్‌లోని పోలింగ్ బూత్‌లో పోలింగ్ విధులకు హాజరైన సిబ్బంది ఐదు మంది, సాయుధ పోలీసులతో పాటు బిజెపి, కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలకు చెందిన ఏజెంట్లు కూర్చుని ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి గ్రామస్తులు వచ్చి ఓటు వేస్తారని పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బంది ఎదురు చూశారు. బుధవారం మధ్యాహ్నం 1.30 గంటల వరకు కూడా ఒక్కరు కూడా ఓటు వేయడానికి పోలింగ్ బూత్‌లోకి వెళ్లలేదు. పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బంది, ఎన్నికల అధికారులు గ్రామంలోకి వెళ్లి ఓటు వేయడానికి రావాలని గ్రామస్తులకు మనవి చేశారు. మా గ్రామంలో ఇంతవరకు ఒక్క పని జరగలేదని, తాగడానికి మంచినీరు లేదని, రోడ్లు లేవని, డ్రైనేజీలు లేవని, ఎన్నిసార్లు నాయకులకు చెప్పినా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే మా గ్రామం ఇక్కడి నాయకులకు గుర్తుకు వస్తుందని, తర్వాత ఐదు సంవత్సరాలు ఈ పక్కకు కూడా చూడరని, అందుకే ఎన్నికలను బహిష్కరిస్తున్నామని గ్రామస్తులు మండిపడ్డారు. మేము కచ్చితంగా ఓటు వేయమని గ్రామస్తులు తేల్చి చెప్పడంతో ఎన్నికల అధికారులు షాక్ తిన్నారు. అటవి ప్రాంతానికి ఆనుకుని ఉన్న ఈ గ్రామంలో సరైన వసతులు లేవని నాయకులు అందరికి తెలిసినా వారు ఏ మాత్రం పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని చెప్పిన కొందరు నాయకులకు పోరారే పోరా అంటూ గ్రామస్తులు ఎదురుతిరగడంతో ఆ నాయకులు కాలికి పని చెప్పారని తెలిసింది.

# ఆసుపత్రిలో కస్టడీ నిందితుడి వీరంగం - చికిత్సచేస్తున్న యువ వైద్యురాలి హత్య

**కొల్లాం(కేరళ),మే 10:** కేరళలోని కొల్లాం జిల్లాలో 23 ఏళ్ల వైద్యురాలు కత్తిపోట్లకు గురై మరణించింది. జిల్లాలోని కొట్టారక్కర ప్రాంతంలోని ఆసుపత్రిలో పనిచేస్తున్న సమయంలోనే సస్పెండ్ అయిన ఒక స్కూలు టీచర్ నిర్వాకానికి వైద్యురాలు బలైపోయింది. కుటుంబసభ్యులతో జరిగిన ఘర్షణకు సంబంధించి అదుపులోనికి తీసుకున్న పోలీసులు ఆతడిని ఆసుపత్రికి తీసుకువచ్చారు. కొట్టారక్కర పోలీసుల వివరాలప్రకారం సందీప్ అనే ఈ టీచర్‌కు కాలిపై గాయం అయింది. డ్యాక్టర్ వందనాదాస్ ఆతడికి చికిత్సచేస్తున్న తరుణంలోనే ఒక్కసారిగా ఉద్రేకంతో రెచ్చిపోయి అక్కడున్న అందరిపైకి లంఘించాడు. ఒక కత్తెరను చేతితో పట్టుకుని అందరినీ బెదిరించసాగాడు. ఆతడు చేసిన కత్తెర గాయాలతో వందనదాస్ చివరకు మృతిచెందింది. నిందితుడితో వచ్చిన పోలీసులకు సైతం గాయాలయ్యాయి. చికిత్సచేసిన వైద్యురాలిని వెంటనే ఒకప్రైవేటు ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. అక్కడే చికిత్సపొందుతూ మరణించింది. యువ వైద్యురాలి మృతిపై ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈసంఘటన విచారకరమని, ఎంతో బాధించిందని



ఆయన అన్నారు. సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. విధుల్లో ఉన్న హెల్త్‌వర్కర్లను హింసకు గురియేయడం ఎంతమాత్రం ఉపేక్షించేది కాదని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని విజయన్ తెలిపారు. ఊఎంఎ, కేరళ ప్రభుత్వ వైద్యుల సంఘం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఈసంఘటన పట్ల నిరసన ప్రకటించారు. కేరళ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఈ సంఘటనపై వెంటనే స్పందించి వారం రోజుల్లోపు నివేదిక ఇవ్వాలని కొల్లాంజిల్లాఎస్పిని ఆదేశించింది. కేరళ వైద్యశాఖ మంత్రి వీణాజార్జి చేసిన వ్యాఖ్యలు మరింత ఉద్రిక్తతలను రెచ్చగొట్టాయి. అనుభవం తక్కువ కావడంతో నిందితుడికి చికిత్స అందించేసమయంలో ఆమె భయపడిందని మంత్రిచేసిన వ్యాఖ్యలు ధుమారంరేపాయి. మంత్రి వ్యాఖ్యలు అర్థరహితమని, మద్యం, మత్తు పదార్థాలకు అలవాటుపడిన ఒక నిందితుడు చేసిన దాడిని రక్షించుకోవడంలో అనుభవం ఉండాలా లేక వైద్యవృత్తిపరంగా అనుభవరాహిత్యమని మంత్రి చేసారా అని కేరళ పిసిసి చీఫ్ సుధాకరన్ ఆగ్రహం వ్యక్తంచేసారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విడి సతీషన్ మాట్లాడుతూ వైద్యురాలిమృతి మొత్తంకేరళ సమాజాన్నే వణికించిందని అన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ బిజెపికే కర్ణాటక ప్రజల తీర్పు

## • 130స్థానాలతో మేమే ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం

## • మాజీ సిఎం యెడియూరప్ప

**శివమొగ్గ, మే 10:** కర్ణాటక ప్రజల ఆశీస్సులతో తనకుమారుడు బిజెపి అభ్యర్థి బివై విజయేంద్ర 40వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తారని మాజీ సిఎం యెడియూరప్ప ప్రకటించారు. అంతేకాకుండా కర్ణాటకలో బిజెపి ప్రభుత్వమే రాబోతోందని భారీ మెజార్టీతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని ఆయన అన్నారు. ఈసారి తమ పార్టీకి 125నుంచి 130 స్థానాలు వస్తాయని పూర్తిస్థాయి మెజార్టీతోనే ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ఆయన చెప్పారు. ప్రధాని



నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు కర్ణాటక ఎన్నికలపై ప్రత్యేకశ్రద్ధచూపించారని అందుకు వారికి ధన్య వాదాలు చెపుతున్నట్లు పేర్కొన్నారు. యెడి యూరప్ప కుమారుడు లోక్‌సభ ఎంపి బివై రాఘ వేంద్ర మాట్లాడుతూ శివమొగ్గ పార్లమెంటు నియో జకవర్గంలోని అన్ని ఎనిమిది అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ బిజెపి అభ్యర్థులే భారీ మెజార్టీతో గెలుస్తారని అన్నారు. తన సోదరుడు విజయేంద్ర శికారిపురనుంచి పోటీలో ఉన్నారని, భారీ మెజార్టీతో గెలుస్తారని రాఘవేంద్ర చెప్పా రు. బిజెపి అభ్యర్థులు కేవలం ఒక్క శివమొగ్గలోనే కాకుండా అత్యధికస్థానాల్లో భారీ మెజార్టీతో గెలుస్తారని ఆయన ధీమా ప్రకటించారు. వర్షం వచ్చే సూచన ఉన్నందున ప్రజలు ముందుగానే పోలింగ్ కేంద్రా లకు వచ్చి ఓటు వేయాలని కోరారు.

తన తండ్రి ఎన్నికల రాజకీయాలనుంచి నిష్క్రమించినప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లోక్రియాశీలకంగా ఉన్నారని, ఈ వయసులో కూడా ఆయన రోజుకు ఐదారు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీకి 123 నుంచి 127 స్థానాలు వస్తాయని అన్నారు.

# మణిపూర్‌లో క్రమేపీ మెరుగవుతున్న శాంతిభద్రతలు

## గత రెండు రోజులుగా నమోదుకాని కొత్త ఘటనలు

**ఇంఫాల్, మే 10:** హింసాత్మకంగా మారిన మణిపూర్‌లో పరిస్థితి నెమ్మదిగా మెరుగుపడుతోంది. గత రెండురోజులుగా రాష్ట్రంలో కొత్తగా ఎలాంటి హింసాత్మక ఘటనలు వెలుగులోకి రాలేదు. ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపూర్, చురాచంద్‌పూర్, జిరిబామ్ సహా 11 ప్రభావిత జిల్లాల్లో



ఉదయం 5 గంటల నుండి ఆరు గంటల పాటు కర్ఫ్యూను సడలించినట్లు అధికారులు చెప్పారు. మే 9న ఈ జిల్లాల్లో 4 గంటల పాటు కర్ఫ్యూను సడలించారు. మెజారిటీ మెయితీ కమ్యూనిటీ షెడ్యూల్డ్ తెగ హోదా కోసం పోరాడుతోంది. ఈ క్రమంలో మణిపూర్‌లో జరిగిన హింసలో దాదాపు 60 మంది చనిపోయారు. సుమారు 231 మంది గాయపడ్డారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. అధికారులు వివరాల ప్రకారం చురాచంద్‌పూర్ నుంచి 2,500 మంది బాధితులు, సరిహద్దు పట్టణం మోరేలో చిక్కుకుపోయిన 500 మందిని ఇంఫాల్‌కు తీసుకువచ్చారు. హింసాత్మక ఘటనల్లో 60 మంది మృతి చెందినట్లు సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి సపమ్ రంజన్ సింగ్ వెల్లడించారు. 30,000 మందికిపైగా నిరాశ్రయులయ్యారని చెప్పారు. వారిలో 26,000 మందిని వారి వారి జిల్లాల వెలుపల సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చెప్పారు. 4,000 మంది ప్రజలు తమ ఇళ్లకు సమీపంలో సహాయక శిబిరాల్లో ఉన్నారని మంత్రి సపమ్ రంజన్ సింగ్ వెల్లడించారు. మరో 26,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని వారిలో చాలా మంది తమ బంధువుల ఇళ్లలో తలదాచుకున్నారని మంత్రి సపమ్ రంజన్‌సింగ్ వివరించారు. మొత్తం 128 కంపెనీల బలగాలు, అస్సాం రైఫిల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్‌ను కొనసాగించాయి. 24 గంటలూ వైమానిక నిఘా నిర్వహిస్తున్నారు. దీంతో ఎలాంటి హింసకు తావు లేకుండా పోయింది. పరిస్థితి మరింత మెరుగపడ్డాక ఆంక్షలను సడలించే అవకాశం ఉంది.

# ద్రవ్యోల్బణంపై ప్రశ్నించే హక్కు మీకు లేదు

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

**బెంగళూరు, మే 10:** దేశంలో ధరల పెరుగుదల నియంత్రణకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో దేశంలో ద్రవ్యోల్బణం తీరును ప్రస్తావించిన ఆమె, ధరల పెరుగుదలపై ప్రశ్నించే హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బెంగళూరులో ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలో స్పష్టమైన మెజార్టీతో తమ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని నిర్మలా సీతారామన్



ఆశాభావం వ్యక్తంచేశారు. కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యురాలిగా ప్రాతినిధ్యం వహిస్తోన్న నిర్మాలా సీతారామన్, జయనగర్ అసెంబ్లీ సెగ్మెంటులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు మోడీ ప్రభుత్వం 2014 నుంచి చర్యలు తీసుకుంటోంది. కర్ణాటకలో ముఖ్యమంత్రి బొమ్మై కూడా పెట్రోల్‌పై రెండుసార్లు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించారు. ద్రవ్యోల్బణం విషయానికి వస్తే నేను ప్రజలతోనే ఉంటాను. అవి మరింత తగ్గాల్సి ఉంది. కానీ ఈ అంశంపై విమర్శించే హక్కు కాంగ్రెస్‌కు మాత్రం లేదు. వాళ్లు గత యుపిఎ ప్రభుత్వాన్ని గుర్తుచేసుకోవాలి అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నప్పటికీ, ఎన్ని స్థానాల్లో బిజెపి విజయం సాధిస్తుందని అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పేందుకు తను నిరాకరించారు.

# విజయపుర నియోజకవర్గంలో దొంగ ఓటర్లు

## బిజెపి అభ్యర్థి కోసమేనని చెపుతున్న కాంగ్రెస్ నేతలు

**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు బుధవారం జరుగుతున్న పోలింగ్‌లో బోగస్ ఓటర్లను గుర్తించి కాంగ్రెస్ కార్యకర్తలు పట్టుకున్నారు. వీరంతా చిచోలినుంచి విజయపురాకు వచ్చి దొంగ ఓట్లు వేసేందుకుప్రయత్నించారని వారు ఆరోపించారు. విజయపుర బిజెపి ఎమ్మెల్యే బసన్నగౌడ పాటిల్ యత్నాల్ మద్దతుదారులు వీరందరినీ తీసుకొచ్చారని ఆరోపించారు. అనేకమంది తాము విజయపురకు చించోలినుంచి బస్సుల్లో వచ్చామని, ఓట్లువేసేందుకే వచ్చినట్లు చెప్పారు. ఈ విడియో క్లిప్‌లన్నింటినీ సోషల్‌మీడియాలో వైరల్‌చేసారు. ముందురోజు రాత్రే మమ్మల్ని విజయపుర నగరానికి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాత్రి మొత్తం తాము ఇక్కడే ఉన్నామమని



తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు వీరందరినీ పట్టుకుని పోలీసులకు అప్పగించి వెంటనేకేసులునమోదుచేయాలని డిమాండ్‌చేసారు. ఎన్నికల సంఘానికిసైతం వారు ఫిర్యాదులుచేసి అభ్యర్థిపైనా పార్టీ నేతలపైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. కర్ణాటకలో ఈసారి ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా సాగుతున్న సంగతి తెలిసిందే. బిజెపి, కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలు వేటికవే పోటాపోటీగా ప్రచారంచేసాయి. ఉదయం ఏడుగంటలనుంచి పోలింగ్‌ప్రారంభం అయింది. చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్‌ప్రశాంతంగానే సాగుతోందన్నారు.

# ప్రపంచదేశాల్లో 68.80 కోట్లకు పెరిగిన బాధితులు

## 68.72 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 10:**ప్రపంచదేశాల్లో కరోనా పెరుగుతున్న కేసులు ఇప్పటికీ వెలుగులోకి వస్తున్నాయి. చిన్నచిన్నదేశాల్లోనే ఈ కేసుల పెరుగుదల ఎక్కువగా ఉంది. ఒమిక్రాన్, ఇతర ఉపవేరియంట్లు హల్‌చల్‌చేస్తుండటంతో ఆయా దేశాల్లోని పౌరులు మరింతగా గాభరా చెందుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.80 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.72 లక్షలమందిచనిపోయారు. మరో 39,051 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.55 లక్షలమందిచనిపోయారు. మరో 6325 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.49 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.35 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6302 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.58 లక్షలమంది ఇప్పటికీమృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 21.60కోట్లమందికికరోనాసోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,658 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.86 కోట్లకుపైగా నమోదుకాగా 13.55 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,17,919 మందిపరిస్థితి విషమంగా ఉంది.

# లైంగిక వేధింపుల కేసులో దోషిగా ట్రంప్

## రూ.410 కోట్లు చెల్లించాలని ఆదేశం

**వాషింగ్టన్, మే 10:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ప్రముఖ రచయిత్రిని ఆయన లైంగికంగా వేధించాడని న్యూయార్క్ జ్యూరీ తేల్చింది. ఆమెకు పరిహారంగా 5 మిలియన్ డాలర్లు అంటే రూ.410 కోట్లు చెల్లించాలని ఆదేశించింది. దీంతో 2024 అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి పోటీ చేయాలనుకుంటున్న ట్రంప్‌కు పెద్ద షాక్ తగిలినట్లయింది. 1996లో మాన్‌హటన్ అవెన్యూలోని అగ్జరీ బర్గ్‌డార్ఫ్ గుడ్ మ్యాన్ స్టోర్‌లో ట్రంప్ తనపై అత్యాచారానికి పాల్పడ్డారని ప్రముఖ రచయిత్రి ఇ.జీన్ కరెల్ ఆరోపించారు. ఆపై తనను లైంగికంగా వేధించాడని తెలిపారు. 2019లో ఓ సారి తన గురించి అసభ్యంగా మాట్లాడి ప్రతిష్టకు భంగం కలిగించారని పరువునష్టం పటిషన్ దాఖలు చేశారు. ట్రంప్‌పై భయంతోనే తాను 20 యేళ్లకుపైగా ఈ విషయంపై బహిరంగంగా మాట్లాడలేకపోయానన్నారు.

# ఝార్ఖండ్‌లో తెగబడిన దుండగులు

## మైనింగ్ కంపెనీకి చెందిన తెలంగాణ అధికారి మృతి

**రాంచీ, మే 10:** ఝార్ఖండ్‌లో ఓ అటవీ ప్రాంతంలో దుండగులు జరిపిన కాల్పుల్లో తెలంగాణకు చెందిన మైనింగ్ అధికారి వీరగంధం శరత్‌బాబు (60) మృతి చెందారు. ఎపి బిజెపి నేత, మాజీ ఎంపి సిఎం రమేష్‌కు చెందిన రిత్విక్ కంపెనీ నిర్వహిస్తున్న బొగ్గు గనిలో శరత్‌బాబు పనిచేస్తున్నారు. నిజానికి ఆయన ప్రతిరోజు బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో ప్రయాణిస్తారు. సాధారణ వాహనంలో కార్యాలయానికి వెళుతుండగా ద్విచక్ర వాహనంపై వెంబడించిన దుండగులు హజారీబాగ్ జిల్లా పరిధిలోని అటవీ ప్రాంతంలో కాల్పులు జరిపారు. శరత్‌బాబు, ఆయన అంగరక్షకుడు రాజేంద్ర ప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరినీ ఆసుపత్రికి తరలించగా శరత్‌బాబు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

# విశ్వనగరంగా ముందుకు దూసుకెళ్తోన్న హైదరాబాద్



## రూ. 985కోట్ల ఖర్చుతో స్ట్రాటజిక్ నాలా అభివృద్ధి కార్యక్రమం

### అత్యాధునిక వసతులున్న వైకుంఠధామాన్ని

### ప్రారంభించిన ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్

### అద్భుతమంటూ అధికారులకు ప్రశంసలు

**హైదరాబాద్ (బేగంపేట), మే 9, ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరం విశ్వ నగరంగా మరింత అభివృద్ధి చెందుతున్నదని, ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్‌తో భాగ్యనగర అభివృద్ధి మరింతగా కొనసాగుతోందని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారాకరామారావు అన్నారు. మంగళ వారం కూకట్‌పల్లి నియోజకవర్గం బేగంపేట డివిజన్ పరిధిలోని ధనియాల గుట్టలో నూతనంగా నిర్మించిన వైకుంఠధామం (శ్మశాన వాటిక)ను మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. సుందరంగా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన వైకుంఠధామంలోని ప్రతి ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగించారు. హైదరాబాద్ నగరంలో నాలాల అభివృద్ధికి రూ. 985 కోట్లు ఖర్చు చేస్తున్నామని, ప్రతి యేటా వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగాలంటే ఫ్లైఓవర్లు, మెట్రో సౌకర్యాలు, తాగునీటితోపాటు చక్కటి వాతావరణాన్ని అందించే శ్మశాన వాటికలు సైతం అవసరం అని అన్నారు. గతంలో జూబ్లీహిల్స్‌లో మహాప్రస్థానం ఉండేదని, నేడు హైదరాబాద్ నగరంలోని అన్ని నియోజకవర్గాల్లో వైకుంఠధామాల నిర్మా ణాన్ని ప్రారంభించి పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా ఎల్బీనగర్‌లో హిందూ, క్రిస్టియన్, ముస్లిం మతాల కోసం ఒకేచోట ఏర్పాటు చేసామని మంత్రి కెటిఆర్ చెప్పారు.

హైదరాబాద్ నగరంలో వరదముంపు ముప్పు తట్టుకునేలా నాలాల అభివృద్ధికి రూ. 985 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి అన్నారు. అదే విధంగా ఆగస్టు 15నాటికి హైదరాబాద్ నగరంలో మురుగును పూర్తిగా శుద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకోసం 3800కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని మంత్రి ప్రకటించారు. మౌలికవసతుల కల్పనలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నదని ఆయన అన్నారు.

అలాగే ప్రముఖ సినీనటుడు రజనీకాంత్ ఈ మధ్యకాలంలో హైదరాబాద్ నగరం సందర్శించి న్యూయార్క్‌లా ఉందని అభిప్రాయం వ్యక్తం చేసారని, అలాగే అమెరికాలో నివసిస్తున్న సినీనటి లయ ఈ మధ్య కాలంలో హైదరాబాద్ నగరాన్ని సందర్శించి లాస్‌ఏంజెల్స్‌లా మారిందన్న కితాబు ఇచ్చారని మంత్రి వెల్లడించారు. పల్లె, పట్టణ ప్రగతిలో తెలంగాణా ప్రభుత్వానికి అవార్డులు గెల్చుకుం టున్నదని, ఇది తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. మంచి నాయకులు, మంచి ప్రభుత్వాన్ని ప్రజలు కాపాడుకోవాలని, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధి కోసం అహర్నిశలు తపిస్తుంటాడని, అలాంటి నాయకుడికి ప్రజలు అండగా ఉండి కాపాడు కోవాలని పిలుపు నిచ్చారు.

త్వరలోనే డబుల్‌బెడ్ ఇళ్లను పంపిణీ చేయనున్నామన్నారు. ప్రజారవాణాను మరింతగా మెరుగు పరుస్తున్నా మన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఈ స్థాయిలో నిలబెట్టిన ఈ ప్రభు త్వాన్ని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి కెటిఆర్ కోరారు. కార్యక్రమంలో మంత్రి తలసాని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ముఠాగోపాల్, ఎమ్మెల్సీలు నవీన్‌రావు, శంభిపూర్ రాజు, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్ బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి, కూకట్‌పల్లి నియోజక వర్గంలోని అన్ని డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్న సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తదితరులు

## భూములను దోపిడీ చేస్తున్న కెసిఆర్ సర్కార్‌ను గద్దె దింపుతాం

### పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్ (సరూర్‌నగర్), మే 9, ప్రభాతవార్త:** గత కాంగ్రెస్ పాలనలో పేదలకు, రైతులకు ఇచ్చిన భూములను దోపిడీ చేస్తున్న బిఆర్‌ఎస్ ప్రభు త్వాన్ని గద్దె దింపుతామని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్యాయానికి గురవుతున్న ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోల్పోయిన భూములను, ఇంటి స్థలాలను ప్రజలకు తిరిగి పంపిణీ చేస్తామని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పీపుల్స్ మార్చ్ పేరిట భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర మహేశ్వరం నియోజకవర్గానికి చేరుకుంది. 54వ రోజు పాదయాత్ర మంగళవారం నియోజకవర్గంలోని జిల్లెలగూడ నుండి ప్రారంభమై మీర్‌పేట్, అల్మాస్‌గూడ, బడంగ్‌పేట్, నాదర్‌గుల్‌ల మీదుగా సాగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదలకు, రైతులకు ఇచ్చిన భూముల వివరాలను నియోజకవర్గాల వారీగా లెక్కలు తీస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ చుట్టూ సుమారు 25 లక్షల కోట్ల విలువ చేసే ప్రజల భూములను కెసిఆర్ ప్రభుత్వం బలవంతంగా లాక్కున్నదనీ ఇది అతిపెద్ద కుట్ర అని ఆయన అభివర్ణించారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఫార్మాసిటీ కోసం రైతులకు చెందిన 500 ఎకరాల భూమిని బలవంతంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుందనీ మరో 400 ఎకరాలు బఫర్ జోన్‌లో పెట్టి ప్రజలకు అన్యాయం చేసిందని భట్టి ఆరోపించారు. ప్రభుత్వం బలవంతంగా గుంజుకున్న భూముల్లో బాధితులతోనే దున్నిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజా గాయకుడు గద్దర్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన అతివేగం

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 9 ప్రభాతవార్త :** అతి వేగంతో బైక్‌పై వెళుతూ డివైడర్ ఢీకొట్టడంతో ముగ్గురు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే భూత్పూర్‌కు చెందిన ఆనంద్ (26) తన వ్యక్తిగత పని నిమిత్తం మహబూబ్‌నగర్‌కు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అమిస్తాపూర్ వద్ద ఉన్న తన సోదరి నాగమణి (26), మేనత్త వెంకటమ్మ అలియాస్ లక్ష్మమ్మ (60)లు భూత్పూర్‌కు బయలుదేరారు. భూత్పూర్ మున్సిపల్ హైసూనకల్ వద్ద తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా యూటర్న్ ఉండగా బైక్ అతివేగంగా రావడంతో అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొట్టాడు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆనంద్ తల డివైడర్‌ను ఢీకొట్టడంతో నుజునుజ్జుగా మారింది. ఘటనా స్థలానికి సిఐ రజితారెడ్డి, ఎస్సై భాస్కర్‌రెడ్డిలు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా సిఐ రజితారెడ్డి మాట్లాడుతూ అతివేగం వల్లేప్రమాదం జరిగిందని బైక్‌పై ముగ్గురు ప్రయాణించడం కూడా ఇందుకు కారణమని పేర్కొన్నారు. వాహనదారులు నిదానంగా ప్రయాణించాలని సూచించారు.

## బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం

### పిల్లలను చూడకుండా పదేళ్లుగా అక్కడే ఉద్యోగం

### ఇంటికొచ్చిన గంటలోనే కొడుకు మృతితో విషాదం



శివకార్తిక్ (ఫైల్)

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందుల వల్ల కుటుంబ పోషణకై చౌట్‌పల్లి మోహన్ గల్ఫ్ వెళ్లి డబ్బు సంపాదించుకొని వద్దామని వెళ్లి పది సంవత్సరాలు అక్కడే ఉండి ఇంటి కొచ్చిన గంటలోనే కొడుకు మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి. తండ్రి తన కొడుకు పుట్టిన రెండేళ్లకే ఉపాధి వెతుక్కుంటూ గల్ఫ్ వెళ్లాడు. పదేళ్ల పాటు అక్కడే ఉండి ఒక్కసారి కూడా ఇంటి ముఖం చూడలేదు. కుటుంబ వ్యవహారాలు,పిల్లల బాగోగులు ఫోన్‌లో మాట్లాడి తెలుసుకునేవాడు చాలాకాలం నిరీక్షణ పూర్తయ్యాక ఎట్టకేలకు ఇంటికి బయలు దేరాడు. కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్టుకు వచ్చి ప్రేమతో ఇంటికి తీసుకెళ్లారు. ఇంటికెళ్లిన తర్వాత తాగడానికి నీరు లేకపోవడంతో నీటి డబ్బా తీసుకొస్తానని బైక్‌పైవెళ్లిన కొడుకు తిరిగిరాని లోకాలకు వెళ్లి పోయాడు. విగత జీవిగా పడి ఉన్న కొడుకుని చూసి తండ్రి కుప్పకూలి పోయాడు. ఈ ఘటన జగిత్యాలలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాలలోని మహాలక్ష్మినగర్‌కు చెందిన చౌట్‌పల్లి మోహన్, పద్మిని దంపతులకు కుమార్తె హర్ష, కుమారుడు శివకార్తిక్ (12) ఉన్నారు. తండ్రి మోహన్ ఉపాధి నిమిత్తం పదేళ్ల క్రితమే సౌదీ అరేబియా వెళ్లారు. సోమవారం ఆయన గల్ఫ్ నుంచి స్వదేశానికి తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్టుకు వెళ్లి తోడ్కొని వచ్చారు. ఇంట్లో తాగునీరు అయిపోవడంతో తాను తీసుకొస్తానని శివకార్తిక్ ద్విచక్రవాహనంపై వెళ్లాడు.బైపాస్ రహదారిలోని దేవిశ్రీ గార్డెన్ సమీపంలో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నాడు .తీవ్రగాయాలవడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యం లోనే చనిపోయాడు. పదేళ్ల తర్వాత తన కొడుకును చూసుకున్న ఆ తండ్రి ఆనందం అంతలోనే మాయమైపోయిందని అంతా కంటతడి పెట్టారు.

## మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపి లైంగిక వేధింపులు దేశానికే అవమానం




ప్రదర్శనలో పాల్గొన్న సిపిఐ నేతలు అజీజ్ పాషా, సాంబశివరావు, వెంకట్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 9, ప్రభాతవార్త:** ఒలింపిక్, కామన్వెల్త్ పోటీలలో పతకాలను సాధించి భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపి బ్రిజ్‌భూషన్‌శరన్‌సింగ్ లైంగిక వేదింపులకు పాల్పడటం దేశానికి అవమానకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకట్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిజ్‌భూషన్ వంటి నిందితులను కాపాడుతూ న్యాయకోసం పోరాడుతున్న మహిళా క్రీడాకారులను అవమానపరుస్తూ బిజెపి దేశ పరువు ప్రతిష్టలను దిగదార్చు తున్నదని వారు ధ్వజమెత్తారు. గత కొన్ని రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న రెజ్లర్లులకు సంఘీభావంగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్ నుంచి హిమాయత్‌నగర్‌లోని వైజంక్షన్ వరకు మంగళవారం ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే బ్రిజ్‌భూషన్‌ను అరెస్టు చేయాలని, మహిళా రెజ్లర్లుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మైనర్‌తోసహా 7గురు రెజ్లర్లుపై లైంగిక వేధింపులకు పాల్పడిన శరణ్‌సింగ్ విషయంలో బిజెపి కేంద్ర నాయకత్వం ఎందుకు మౌనంగా ఉంటుందని వారు ప్రశ్నించారు. రెజ్లర్లుకు న్యాయం జరిగేంతవరకు సిపిఐ దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, టి.శ్రీనివాస్‌రావు, శంకర్, ఎన్.బాలమల్లేష్, ఇటి నరసింహా, పశ్య పద్మ, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాల్‌రాజ్, ఎం.డి.యూసఫ్, బి.హేమంత్‌రావు, ఎస్.ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆయన నోటికి అడ్డూ.. అదుపు లేదు!

### పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిపై నిప్పులు చెరిగిన మంత్రి తలసాని

**హైదరాబాద్ (బేగంపేట), మే 9, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మించి ప్రారంభించిన సచివాలయంపై విపక్షాలు బిఆర్‌ఎస్ సర్కారుపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నాయి. మంగళవారం బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ ధనియాలగుట్టలో రూ 8కోట్ల 54లక్షలతో అత్యా ధునికంగా నిర్మించిన వైకుంఠధామాన్ని మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి తలసాని మాట్లాడుతూ తీవ్రపదజాలంతో ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. సెక్రటేరియట్ అనేది ఈ రాష్ట్ర పౌరులందరికీ సంబంధించిన విషయం.. ఈ రాష్ట్రంలోని ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం, అందించాలంటే సచివాలయమే కేంద్ర స్థానం. పాత సెక్రటేరియట్ స్థానంలో నూతన భవనాన్ని నిర్మిస్తామంటే ఆరోజు (విపక్షాలు) ఎన్ని గొడవలు చేసారో అందరికీ తెలుసు. కోర్టులను కూడా ఆశ్రయించారు. ఈ రోజు వీరంతా సచివాలయంలోకి మేం కూడా వస్తాం అంటారు. అని నిప్పులు చెరిగారు. ఇది అద్భుతమైన సెక్రటేరియట్ అని, చూస్తే అమెరికాలోని వైట్‌హౌస్ చూడాలి. లేకపోతే తెలంగాణలో మన సచివాలయాన్ని చూడాలి అని తలసాని అభివర్ణించారు. రాజ్యాం గాన్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని, సచివాలయానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో తలసాని టీపీసీసీ చీఫ్ రేవంత్‌పై ఘాటైన పదజాలంతో ఆగ్రహం వ్యక్తం చేసారు. నిన్న ఆమె(ప్రియాంక గాంధీ) వచ్చింది. ఆమె ఒక డిక్లరేషన్ ఇచ్చింది. ఆ పొట్టివాడు డిక్లరేషన్ గురించి మాట్లాడుతాడు. ఆయన నోటికి అడ్డు అదుపు లేదు. ఎమ్మెల్యే, మంత్రి లేదు. అందరి గురించి అవాకులు, చవా కులు మాట్లాడుతాడు అంటూ రేవంత్‌రెడ్డి గురించి పరుషంగా మాట్లా డుతూ తన ఉగ్రరూపాన్ని ప్రదర్శించారు. ఇంకొకరు మతాల మధ్య చిచ్చుపెట్టేలా ప్రవర్తిస్తున్నారు. వీరు మాకు బొట్టు పెట్టుకోవడం నేర్పు తారా? వారు సొంతంగా ఏమైనా ఆలయాలు నిర్మించారా? మతాల మధ్య, కులాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపు కోవాలని చూడటం దారుణమైన చర్య అన్నారు. చేసిన అభివృద్ధి ఏమి లేనపుడే ఇలా రెచ్చగొడుతుంటారని, ప్రజలకు అభివృద్ధి ఎవరూ చేస్తున్నారన్న విషయం ఇప్పటికే పూర్తిగా అర్థమైందని, ప్రజలు అలాంటి పగటి వేషగాళ్లను నమ్మరని తలసాని అన్నారు.

## కార్పొరేట్‌కు దీటుగా తార్నాక ఆర్టీసి ఆస్పత్రి

● అందుబాటులోకి మరో 25 ఐసియు పడకలు: ఎండి విసి సజ్జనార్



తార్నాక ఆర్టీసి హాస్పిటల్‌లో ఆపరేషన్ థియేటర్లను ప్రారంభిస్తున్న ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్ (తార్నాక), మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల ఆరోగ్యానికి సంస్థ పెద్ద పీట వేస్తూ కార్పొరేట్ హాస్పిటల్‌లకు ధీటుగా ఆసుపత్రిలో సేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని టీఎస్‌ఆర్టీసీ ఎండి వీసి సజ్జనార్ పేర్కొన్నారు. తార్నాక ఆర్టీసీ హాస్పిటల్లో నూతనంగా నిర్మించిన 4సూపర్ స్పెషాలిటీ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో పాటు 15 బెడ్ల మెడికల్, 10 బెడ్ల సర్జికల్ ఐసీయూలను మంగళవారం ఎండీ వీసీ సజ్జనార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్లలోని వైద్య పరికరాలను పరిశీలించి హాస్పిటల్లో సిబ్బందికి అందుతున్న వైద్య సేవలను డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్య సంక్షేమంపై సంస్థ ప్రత్యేక దృష్టి సారించించడంతో పాటు సంస్థ అభ్యున్నతి దిశగా తీసుకెళ్లడానికి అందరి సహకారంతో ముందుకు వెళ్లతున్నానని వెల్లడించారు. అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో కూడిన 4సూపర్ స్పెషాలిటీ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో మద్ద తుతో 25 ఐసీయూ బెడ్లతో పాటు అవసరమైన పరికరాలను సమకూ ర్చుకుం టున్నామని చెప్పారు. ఈ ఆసుపత్రిపై గతంలో చాలా ఫిర్యాదులు వచ్చేయని నేడు ఆ పరస్థితిలేకపోవడం మంచి పరిణామం అన్నారు.

### ఉద్యోగుల ఆరోగ్యం కోసం

### హెల్త్ వలంటీర్ల వ్యవస్థ: ఎండి సజ్జనార్

తార్నాక ఆర్టీసీ హాస్పిటల్లో ఉద్యోగుల సౌకర్యం కోసం కొత్తగా వాలంటీర్లను అన్ని డిపోలల్లో ఏర్పాటు చేస్తున్నామని ఎండీ సజ్జనార్ పేర్కొన్నారు. వీరు ఉద్యోగుల ఆరోగ్యకరమైన అలవాట్లపై మాట్లాడుతారని, నిత్యం కౌన్సిలింగ్‌తో పాటు పలు సూచనలు చేస్తారని వెల్లడించారు. డాక్టర్లు సూచించిన సమయానికి అనుగుణంగా మందులు వేసుకునేలా, ఆహారపు అలవాట్లపై వీరు సూచిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ డా.సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, సీపీఎం ఎస్.కృష్ణకాంత్, సీసీవోఎస్ విజయభాస్కర్, సీసీఈ రాంప్రసాద్, తార్నాక హాస్పిటల్లో ఓఎస్డీ సైదిరెడ్డి, ఆసుపత్రి సూపరెండెంట్ డా. శైలజామూర్తి, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డా. శ్రీనివాస్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గెలుపు కోసం కాంగ్రెస్ వ్యూహం

### రాష్ట్రమంతా విలేజ్ కమిటీల ఏర్పాటు

### కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీ దృష్టి సారించింది. అందులో భాగంగానే విలేజ్ కమిటీలపై దృష్టి సారించింది. ఇక రానున్న రోజుల్లో కాంగ్రెస్ త్రిముఖ పోటీ పడే అవకాశం కనిపిస్తుంది. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ నెలకొందని చెప్పొచ్చు. అందులో భాగంగానే గ్రామీణ ఎన్నికల బృందాలపై దృష్టిసారించింది. ప్రతి మండలంలో కనీసం 25 మంది సభ్యులతో ఎన్నికల బృందాన్ని ఏర్పాటు చేస్తుంది. ఇందులో 40 శాతం మంది మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బిసిలతో పాటు 50 సంవత్సరాలలోపు వారు ఉంటారు. ఈ నెలాఖరులోగా రూరల్ ఎన్నికల టీమ్‌లు అన్ని అందుబాటులోకి రానున్నాయి. ముందస్తు ప్రచారశిక్షణ తరగతుల అనంతరం ఆ బృందం గ్రామాల్లో ప్రచారం చేయ నున్నారు. తెలంగాణలో ఉన్న 119 నియోజకవర్గాలోని 600 మండలాలలో 13 వేలకు గ్రామపంచాయతీలు ఉన్నాయి.

### ఇంటర్‌లో ఫెయిల్ అవుతానని..

## ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి ఉత్తీర్ణత



కృష్ణ (ఫైల్)

**కేసముద్రం, మే 9, ప్రభాతవార్త:** ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అవుతా నేమోనన్న భయంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి తీరా ఫలితాలు వచ్చిన తర్వాత ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించిన సంఘటన మహబూ బాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో చోటు చేసుకుంది. అప్పటికే కొడుకును పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంతో ఉన్న ఆ తల్లిదండ్రులు తమ వాడు ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడని తెలిసి గుండెలవిసేలా రోదిస్తు న్నారు. కేసముద్రం మండలంలో పీక్లాతండా శివారు బోడగుట్టతండా ఈ విశాదానికి వేదికగా నిలిచింది. తండాకు చెందిన గుగులోతు లచ్చు, జో ్యతిలకు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. అందులో పెద్దవాడైన గుగులోతు కృష్ణ (19) ఇటీవల ఏటూరునాగారం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి వార్షిక పరీక్షలకు హాజరయ్యాడు. మొదటి నుండి డాక్టర్ కావాలని కలలు కంటూ శ్రద్ధగా చదివి ఇంటర్మీడియట్ బైపీసి పూర్తి చేసాడు. డాక్టర్ కావాలనుకున్న తన కోరికను కూడా ఇంట్లోని తన గదిలో నినాదాల రూపంలో రాసుకున్నాడు. పరీక్షలు రాసి ఇంటికొచ్చిన కృష్ణ ఒకరోజు తల్లి దండ్రులు ఇంట్లోలేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ పరీక్షలు తాను సరిగా రాయలేకపోయానని, డాక్టర్ కావాలనుకున్న కోరిక తీరని పరిస్థితి ఉందని అందుకే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు ఉరివేసుకునే ముందు కృష్ణ వదిలిన సూసైడ్ నోట్‌లో పేర్కొనడంతో అప్పుడు దీనిపై పోలీసు కేసు కూడా నమోదైంది. కాగా మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో కృష్ణ 1000మార్కులకు 892 మార్కులు సాధించి ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడు.

## ఒఆర్ఆర్ పచ్చదనానికి ముగ్గురు ఐఎఫ్ఎస్‌ల బృందం

### డ్రిప్ సిస్టమ్, పూలమొక్కలపై అధ్యయనం

### పచ్చదనం ప్రత్యేకతలను వివరించిన డైరెక్టర్ ప్రభాకర్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** ఔటర్‌రింగ్ రోడ్డు పచ్చదనాన్ని చూసి ఇండియన్ ఫారెస్టు సర్వీస్ అధికారులు ఫిదా అయిపోయారు. దేశంలో ఎక్కడా లేదనివిధంగా ఏకంగా 160 కిలోమీటర్ల మేరకు పచ్చదనం నిర్వహణ కోసం నిరంతరంగా పనిచేసే ఒఆర్ఆర్ డ్రిప్ సిస్టం స్కోడా సెంటర్ పనితీరును ఐఎఫ్ఎస్ అధికారుల బృందం అధ్యయనం చేసింది. 1989 నుంచి 2014 బ్యాచ్‌లకు చెందిన తొమ్మిది రాష్ట్రాల నుంచి 16 మంది ఐఎఫ్ఎస్ అధికారుల బృందం 'ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్ మెంట్ : నీడ్ అండ్ మెథడ్స్ ఫర్ అసెస్‌మెంట్' అనే అంశంపై కంపల్సరీ ట్రైనింగ్ కోర్సులో భాగంగా మంగళవారం ఒఆర్ఆర్ గ్రీనరిని ఆద్యంతరం సందర్శించారు. వీరిలో 1989 బ్యాచ్‌కు చెందిన సీనియర్ పిసిసిఎఫ్ ఓంప్రకాష్ సింగ్ ఉన్నారు. ఒఆర్ఆర్ నిర్వహణలో తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎండిఎ అర్బన్ ఫారెస్టు డైరెక్టర్ డా.బి.ప్రభాకర్ ఒఆర్ఆర్ గ్రీనరి నిర్వహణలో తీసుకుంటున్న మెలకువలను వివరించారు. వరల్డ్ గ్రీన్ అవార్డు అందుతున్న తరువాత తమ బాధ్యత ఎంతో పెరిగిందన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ మార్గదర్శకంతో, మెట్రోపాలిటన్ కమిషనర్ అరవిందకుమార్ పర్యవేక్షణలో అనతి కాలంలోనే ఔటర్ రింగ్ రోడ్డు గ్రీనరి నిర్వహణ కోసం ప్రత్యేకంగా డ్రిప్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఒఆర్ఆర్ మొత్తం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు జరిగాయని ప్రభాకర్ వారికి వివరించారు. ఒఆర్ఆర్ క్షేత్రస్థాయి పర్యటన తదుపరి నానక్‌రాం గూడలోని ఒఆర్ఆర్ డ్రిప్ ఆటోమేషన్ సెంటర్ పనితీరును ఐఎఫ్ఎస్ అధికారుల బృందం అధ్యయనం చేసింది, ఒఆర్ఆర్ మీద వివిధ రకాల ఫ్లవరింగ్ ప్లాంట్లు చూసి అధికారులు ముగ్ధులయ్యారు. యేడాది పొడవుగా ఔటర్ రింగ్‌రోడ్డుపై పూల మొక్కలు కనువిందు చేస్తాయని ప్రభాకర్ వారికి వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు వెంట సర్వీస్ రోడ్డులో ఉన్న సోలార్ సైకిల్ ట్రాక్ పనులను కూడా ఐఎఫ్ఎస్ అధికారుల బృందం పరిశీలించింది. ఆ తరువాత వారు హెచ్ఎండిఏ దుండిగల్ నర్సరీని పరిశీలించారు.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

## మాదకద్రవ్యాలు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

### గ్రా. 41 ఎండిఎంఎ, ద్విచక్రవాహనం స్వాధీనం

**మేడ్చల్ మే 9, ప్రభాతవార్త:** అత్యంత ప్రమాదకరమైన నిషేధిత మాదకద్రవ్యాలను దొంగ చాటుగా విక్రయిస్తున్న వ్యక్తిని మేడ్చల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.మేడ్చల్ ఏసిపి వెంకట్ రెడ్డి ఆధ్వరంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు వివరాల ప్రకారం ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదారి జిల్లా తాడేపల్లి గూడెంకి చెందిన పోతిరెడ్డి మెహర్ బాబా (30) గత కొంతకాలంగా నగరంలోని బేగంపేట్ కుందన్ బాగ్‌లో గల వరద అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటు న్నాడు. కాగా విలాసవంతంగా బతకాలనీ ఉద్దేశంతో అత్యంత ప్రమాదకరమైన ఎండిఏ డ్రగ్ మాదకద్రవ్యాన్ని విక్రయించేందుకు గాను ఢీల్లీకి చెందిన జిన్ని అనే వ్యక్తితో పరిచయం ఏర్పరచుకొని గత రెండు సంవత్సరాలుగా నగరంలో ఈ డ్రగ్ విక్రయిస్తున్నాడు.కాగా గత కొంతకాలంగా తప్పించుకుని తీరుగుతున్న ఇతను మేడ్చల్ పోలీసులకు పట్టుబడ్డాడు..మేడనచల్ ఎస్ఓటీ పోలీసుల అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టపూర్ గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయం పక్కన 8వ తేది సుమారు 6గంటల సమయంలో మెహర్ బాబా మాదకద్రవ్యాలు విక్రయిస్తుండగా అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు కాపు కాసి పట్టుకున్నారు.కాగా అతని వద్ద నుండి 41 గ్రాముల ఎండిఎంఎతో పాటు రెండు సెల్‌ఫోన్లు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.దీని విలువ రూ. 3లక్షల 40వేలు ఉంటుందని పేర్కొన్నారు.అత్యంత చాకచక్యంతో పట్టుకున్న ఎస్ఓటి పోలీసులుతోపాటు మేడ్చల్ పోలీసులను అభినందించిన ఏసిపి వారికి నగదు రివార్డులను ప్రకటించారు.

## పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టేలా చర్యలు తీసుకోండి

### జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** దేశంలోని 56శాతం గల బిసిల జనాభా అభివృద్ధికి కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని అలాగే కేంద్రబడ్జెట్‌లో రెండులక్షకోట్లు, పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారామ్‌ను ఎంపి.ఆర్.కృష్ణయ్య



జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారామ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య తదితరులు

కోరారు. ఈమేరకు హైదరాబాద్ పర్యటనలో ఉన్న చైర్మన్‌ను మంగళవారం తన బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత 75ఏళ్లుగా దేశ జనాభాలో సగభాగం ఉన్న బిసిలకు విద్యా,ఉద్యోగ, ఆర్థిక , రాజకీయ ,సామాజిక రంగాల్లో అన్యాయం చేస్తున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం కనుక అన్నికులాల వారికి వారివారి జనాభా ప్రకారం వాటా దక్కాలన్నారు. కానీ మనదేశంలో బిసిలకులాలకు ఏరంగంలో కూడా వాటా దక్కలేదన్నారు. అందుకే రాజ్యాంగబద్ధమైన జాతీయ బిసి కమిషన్ జోక్యం చేసుకుని బిసిలకు అన్నిరంగాల్లో వాటా దక్కేలా చూడాలని కోరినట్లు తెలిపారు. చైర్మన్ కలిసిన జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్,నందగోపాల్, వేముల రామకృష్ణ, సుధాకర్, జోషి రాఘవ,నీల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి చక్ర, శౌర్యచక్ర అవార్డుల ప్రదానం



న్యూఢిల్లీ, మే 10: విధి నిర్వహణలో అద్వితీయమైన ధైర్య సాహసాలు ప్రదర్శించినందుకుగాను సైనిక, పారా మిలటరీ, పోలీసు విభాగాల సిబ్బందికి భారత సాయుధ దళాల సుప్రీం కమాండర్ అయిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులు ప్రదానం చేశారు. 8 కీర్తిచక్ర అవార్డులు, 29 శౌర్యచక్ర అవార్డులను ఈ సందర్భంగా అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం జరిగినట్లు రక్షణ మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పలువురు ఇతర కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కుమార్తెల పెళ్లి సంబంధం పేరిట విశ్రాంత ఉద్యోగికి రూ.26 లక్షలు టోకరా వేసిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త: సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఆగడం లేదు. సైబర్ నేరస్తుల గోల్‌మాల్ కార్యకలాపాలపై పోలీసులు ఆయా ప్రాంతాల ప్రజలను ఎంతగా అప్రమత్తం చేస్తున్నా మోసపోతున్న వారి సంఖ్య తగ్గడం లేదు. తాజాగా సికింద్రాబాద్‌లో నివసించే ఓ విశ్రాంత ఉద్యోగికి సైబర్ నేరగాళ్లు ఆయన ఇద్దరు కుమార్తెల వివాహాల పేరిట ఏకంగా 26 లక్షల రూపాయలు టోకరా వేసిన ఉదంతం వెలుగు చూసింది. సికింద్రాబాద్‌లో నివసించే ఓ విశ్రాంత ఉద్యోగికి ఇద్దరు కుమార్తెలు వున్నారు. ఇందులో పెద్ద కుమార్తెకు ఆయన వివాహ సంబంధం చూడసాగాడు. ఈ క్రమంలో ఆయన తన సామాజిక వర్గానికి చెందిన మ్యాట్రిమోనియల్ వెబ్ సైట్‌లో వివరాలు వుంచి సంబంధాలు వెతుకుతున్న తరుణంలో అమెరికా పెళ్లి సంబంధం వుందంటూ ఓ సైబర్ నేరగాడి నుంచి ఫోన్ వచ్చింది. మీ కుమార్తె నా కుమారుడికి మ్యాచ్ అవుతుందని సదరు సైబర్ నేరగాడు విశ్రాంత ఉద్యోగితో ఫోన్‌లో మాట్లాడి మాటలు కలిపాడు. మరుసటి రోజు మీ చిన్న కుమార్తె మా అన్నయ్య కుమారుడికి ఇస్తే ఇద్దరు కూతుళ్లు ఒకేచోట వుండటానికి వీలుంటుందని మరింతగా మాటలు కలిపాడు. దీని తరువాత వారం పది రోజుల పాటు సైబర్ నేరగాడు సదరు విశ్రాంత ఉద్యోగితో నిత్యం మాటలు కలుపుతూ తన కుమారుడు అమెరికా నుంచి వచ్చేందుకు డబ్బులు కావాలని అడిగాడు. దీంతో పాటు ఇద్దరు కుమార్తెల నిశ్చితార్థం ఒకేసారి పెట్టుకుందామని నమ్మించాడు. ఇందుకోసం 26 లక్షల రూపాయలను కావాలని సదరు నేరగాడు కోరగా ఇదంతా నిజమని నమ్మిన విశ్రాంత ఉద్యోగి ఆ డబ్బులు ముట్టచెప్పాడు. అయితే కొన్ని రోజుల తరువాత తనతో సంబంధం కలుపుకున్న వ్యక్తి మాట్లాడక పోవడంతో మ్యాట్రిమోనియల్ సైట్ నిర్వాహకులను సంప్రదించగా మీతో మాట్లాడిన వ్యక్తితో మాకు ఎలాంటి సంబంధం లేదని వారు చెప్పారు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన విశ్రాంత ఉద్యోగి సిటీ సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు సైబర్ నేరగాళ్ల కోసం వేట మొదలు పెట్టారు.



సభలో ప్రసంగిస్తున్న ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తదితర అతిథులు

## ధరణితో రైతులనోట్లో మట్టిగొట్టిన సోమేష్‌కుమార్ చీఫ్ అడ్వైజరా?

### ధ్వజమెత్తిన బిఎస్పీ రాష్ట్ర చీఫ్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్ (నాంపల్లి), మే 10 ప్రభాతవార్త : తెలంగాణలో లక్షలాదిమంది రైతుల నోట్లో మట్టిగొట్టి ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిన సోమేష్‌కుమార్‌ను ప్రజలను ముంచే ఇంకేమి ఐడియాలివ్వడానికి ముఖ్యసలహాదారుగా నియమించుకున్నావని సిఎం సలహాదారుగా సోమేష్‌కుమార్‌ను నియమించడంపై తెలంగాణ రాష్ట్ర బిఎస్పీ రాష్ట్రాధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ధ్వజమెత్తారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వానికి ఎంతోమంది సలహాదారులున్నారని, వాళ్లేమి సలహాలిస్తున్నారో, ఇచ్చినా పాటించే స్థితిలో ఉన్నావా... వీళ్లతోనే సాగిస్తారా అని ఘాటుగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌కు ప్రభుత్వ సర్వీసు నుండి విఆర్‌ఎస్ తీసుకున్న తర్వాత ఆయన భవిష్యత్ కార్యాచరణపై అనేక ప్రచారాలు సాగుతుండగా అందుకు భిన్నంగా సీఎం కెసిఆర్ తన ముఖ్యసలహాదారుగా మే 9వ తేదీ నుండి 3 సంవత్సరాల పాటు కొనసాగేవిధంగా సీఎస్ శాంతికుమారిచే ఉత్తర్వులు జారీచేయించి కేబినెట్ హోదా కల్పించడం జరిగింది. అనంతరం ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ 2013లో తెలంగాణ వస్తే సమ్మెలుండవన్న కెసిఆర్ ఇప్పుడు ఉద్యోగులపై నిరంకుశ వైఖరి అవలంభిస్తున్నారని, జెపి ఎస్‌లను ప్రభుత్వం ఉగ్రవాదులుగా చూస్తున్నదని ఆవేదన వ్యక్తపరిచారు. వారికి బిఎస్పీతోపాటు ఇతర రాజకీయ పార్టీలు మద్దతు తెలిపినా ప్రభుత్వం విఆర్‌ఏ, ఆర్టిజన్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు వంటి ఉద్యోగులపై ఎలా ఉక్కుపాదం మోపారో బిపిఎస్‌లను అణచివేయాలని చూడడం హేయమన్నారు. ఎవరిని ఉద్యోగం నుండి తొలగించినా ఊరుకోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ డా. వెంకటేష్ చౌహాన్, అధికార ప్రతినిధి డా. సాంబశివగౌడ్, అరుణ, రాష్ట్ర కోశాధికారి ఎల్లన్న, సెక్రటరీ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ 10వ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య విజయభేరి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే10: తెలంగాణ ప్రభుత్వం 2022-23 విద్యా సంవత్సరానికి నిర్వహించిన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీచైతన్య నుంచి 1048 మంది విద్యార్థులు 10/10 జిపిఏను సాధించి విజయభేరి మ్రోగించారని శ్రీచైతన్యస్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. అదేవిధంగా 9.8 జిపిఏ ఆపైన సాధించిన విద్యార్థులు 2057 మంది, 3788 మంది విద్యార్థులు 9.5 జిపిఏ ఆ పైన సాధించారని ఆమె తెలిపారు. అదే విధంగా శ్రీచైతన్య స్కూల్ ఓవరాల్ జిపిఏ 10కి గాను 9.2, ఓవరాల్ పాస్ 98.4 శాతం,100 శాతం పాస్ అయిన బ్రాంచ్‌లు 63 అని, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో 11,168 మంది విద్యార్థులు 10 పాయింట్స్ సాధించారని ఆమె తెలిపారు. శ్రీచైతన్య సాధించిన 10/10 జిపిఏ 1048 మంది విద్యార్థుల సంఖ్యకు మరే ఇతర ఒక్క విద్యాసంస్థ దరిదాపులలో కూడా లేదు. శ్రీచైతన్య సాధించిన ఇంతటి ఘన విజయాలను దరిదాపుల్లో కూడా మరే ఇతర విద్యా సంస్థ లేదు, అన్ని విభాగాల్లో కూడా శ్రీచైతన్యయే స్టేట్ నెం.1 అని మరోసారి నిరూపించింది. అదే విధంగా గ్రేడ్ పాయింట్స్ అయినా లేక మార్కులైనా పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రమేదైనా ఎల్లప్పుడూ శ్రీ చైతన్యనే నెం.1 స్థానంలో నిలుస్తుందని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియెంటెడ్ టీచింగ్ మెథడాలజీ,సి-ఐపిఎల్,ఎంపిఎల్,ఐకాన్,సీ-బ్యాచ్,సివిల్స్,మెడికాన్,టెక్నో వంటి పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్,మైక్రో లెవల్ టీచింగ్ సిస్టమ్ అంకిత భావంతో పనిచేసే అధ్యాపకులు వల్ల మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నాయని సీమ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.




# తెలంగాణ పారిశ్రామికంగా నంబరు వన్‌కు పోలీసుశాఖే కారణం

### ఉత్తమ ప్రతిభావంతులైన 281మంది పోలీసు అధికారులకు అవార్డులు, ప్రత్యేక సేవా పతకాల ప్రదానం చేసిన హోంమంత్రి అలీ

హైదరాబాద్ (రవీంద్రభారతి), మే 10 ప్రభాతవార్త : దేశంలో 29వ రాష్ట్రమైన తెలంగాణ చిన్నది, కొత్తదే అయినా దేశంలో పారిశ్రామిక, తదితర అన్నిరంగాల్లో నంబరు వన్‌గా ఎదగడానికి మూలకారణం తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖనేనని, రాష్ట్రమేర్పడిన తర్వాత నుండి నేటి వరకు రాష్ట్రంలో సంపూర్ణ శాంతిభద్ర తలను, దోపిడీలు దౌర్జన్యాలు అరికడుతూ అన్నివిధాలా సజావుగా సాగేవిధంగా రాష్ట్రాన్ని ప్రశాంత వాతావరణంతో కాపాడుతుండడం వల్ల దేశ విదేశాల నుండి ఎన్నో కంపెనీలు, పరిశ్రమలు, సంస్థలు రాష్ట్రానికి తరలిరావడమే కాక పెద్దయెత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని, తద్వారా ఎంతోమంది ఉపాధి కూడా లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాల శాఖామంత్రి మహ్మద్ మహ్మూద్‌అలీ అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచే పోలీసు అధికారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన పలు అవార్డులు, ప్రత్యేక సేవా సేవాపతకాల ప్రదానోత్సవం బుధవారం మధ్యాహ్నం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి మహ్మద్ మహ్మూద్ అలీ, విశిష్ట అతిథి తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీకుమార్‌తో కలిసి ఆయా అవార్డులు, పతకాలను పొందిన ప్రతిభావంతులైన పోలీసు అధికారులకు అందించి అభినందించారు. ఇందులో భాగంగా అతి ఉత్రిష్ట్ సేవాపథకాలు 2022కుగాను 30మంది పోలీసు అధికారులకు, ఉత్రిష్ట్ సేవాపతాలు 2022కుగాను 28మందికి, అసాధారణ అసూచన కుశలత పథకాలను 7గురికి, పరిశోధనలో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి కేంద్ర హోంమంత్రి మెడల్స్ 8మందికి, ట్రైనింగ్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి కేంద్ర హోంమంత్రి మెడల్స్ 11 మందికి, శౌర్యపథకం 2022కుగాను 11మందికి, మహోన్నత సేవాపథకం 2022కుగాను 7గురు పోలీసు అధికారు లకు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఉత్తమ సేవాపథకం 2019కుగాను 84మంది పోలీసు అధికారులకు, ఆంత్రిక్ సురక్ష సేవా పథకం 2019కుగాను 67మంది పోలీసు అధికారులకు, ఆంత్రిక్ సురక్ష సేవాపథకం 2021కుగాను 28మంది పోలీసు అధికారులకు అందజేశారు. నేడు పతకాలను అందుకున్న వారిలో రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ అతి ఉత్కృష్ట సేవాపథకం, రాజీవ్‌రతన్ అతి ఉత్కృష్ట సేవాపథకం, సి.వి.ఆనంద్ అతి ఉత్కృష్ట సేవాపథకం, వి.వి.కమలాసన్‌రెడ్డి అతి ఉత్కృష్ట సేవాపథకం, హైదరాబాద్ ఐజి వి.శివశంకర్ 2021కిగాను అసాధాకరణ ఆసూచన కుశలత పతకంతోపాటు అడిషనల్ డిజిలు ఇద్దరు, ఐజిలు ఇద్దరు, డిఐజిలు ఒకరు, ఎస్పీలు ఇద్దరు, అడిషనల్ ఎస్పీలు 5గురు, డిఎస్పిలు 22మంది ఉన్నారు. వీరితోపాటు 39మంది ఇన్‌స్పెక్టరులు, 57మంది ఎస్‌ఐలు, 31మంది ఎఎస్‌ఐలు, 22మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 96మంది కానిస్టేబుళ్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హోమ్‌శాఖ ముఖ్యకార్యదర్శి జితేందర్, ఏసిబి డిజి రవిగుప్త, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి రాజీవ్‌రతన్, కమిషనర్ ఆఫ్ పోలీసు సి.వి.ఆనంద్, అడిషనల్ డిజిలు షీకాగోయల్, స్వాతిలక్రా, సి.విజయకుమార్, సంజయ్‌కుమార్, వి.వి.కమలాసన్‌రెడ్డి, రాచకొండ, సైబరాబాద్ కమిషనర్లు తదితర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




హోంమంత్రి మహ్మూద్‌అలీ నుండి అతి ఉత్కృష్ట్ సేవాపథకాలు అందుకుంటున్న అంజనీకుమార్

## హెచ్‌యుటి ఉగ్రవాదుల అరెస్టులో కొత్త కోణం

### నగరంలో పట్టుబడ్డ ఆరుగురిలో ముగ్గురు మత మార్పిడి అయినట్లు వెల్లడి

హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన హిజ్బ్ ఉత్ తహ రీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ఉగ్రవాదుల కార్యకలాపాలలో కొత్త కోణం వెలుగు చూసింది. ఈ సంస్థకు చెందిన ఆరుగురు హైదరాబాద్‌లో పట్టుబడడం తెలిసిందే. ఇందులో ఐదుగురు మంగళవారం ఒకతను బుధవారం పట్టుబడడం విదితమే. కాగా పట్టుబడ్డ ఆరుగురిలో ముగ్గురు ఉగ్రవాదులు హిందూమతం నుంచి ముస్లిం మతంలోకి మారినట్లు తాజాగా వెలుగు చూసింది. వీరిలో భోపాల్‌కు చెందిన మహమ్మద్ సలీం (ఇతను నగరంలోని వైద్య కళాశాలలో ఓ కీలక విభాగానికి హెచ్ఓడిగా వున్నాడు)తో పాటు ఒడిషాకు చెందిన అబ్దుల్ రెహమాన్ (ఇతను నగరంలోని ఓ బడా కంపెనీలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్నాడు), పాత బస్తీకి చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ అబ్బాస్‌లు జన్మతా హిందువులు అయినప్పటికీ మత ం మార్చుకుని ముస్లిం మతంలోకి మారినట్లుగా పోలీసుల విచారణలో తేలింది. వీరు ఎందుకు మతం మారారు...? దీని వెనుక ఎవరున్నారు...? కేవలం ఉగ్రవాద స ంస్థలో చేరేందుకే వీరు మతం మారారా...? మరేదైనా కారణాలు వున్నాయా...? అనే విషయమై మధ్యప్రదేశ్ పోలీసులతో పాటు తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇదే విషయమై కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు సైతం హైదరాబాద్ వచ్చి దీనిపై రెండు రాష్ట్రాల పోలీసులతో మాట్లాడి వివరాలను సేకరించారు. కాగా హైదరాబాద్‌లో పట్టుబడ్డ ఆరుగురు ఉగ్రవాదులతో పాటు ఇంకా ఎవరైనా వున్నారా...? వీరికి ఎవరైనా అనుచరులు వున్నారా...? అనే కోణంలో వి చారణ సాగుతోంది.

**కోటలా వున్న సల్మాన్ ఇల్లు:** ఇదిలావుండగా హెచ్‌యుటికి చెందన సలాం అలియాస్ సల్మాన్ (27) అనే మరో ఉగ్రవాది బుధవారం పట్టుబడగా శివార్లలోని జవహర్‌నగర్‌లో గల బాలాజీ నగర్ లో గల ఇతని ఇల్లు ఓ కోటలా వుండడం పోలీసులను సైతం ఆశ్చర్య పరిచింది. పెద్ద ఇంటిని నిర్మించుకున్న ఇతను తన ఇంటి చుట్టూ ఎత్తైన గోడను నిర్మించుకుని దానిపై గాజు పెంకులు అమర్చి ఎవరూ గోడ దూకి రాకుండా భారీ ఏర్పాట్లు చేసుకున్నాడు. దీంతో పాటు ఇంటి చుట్టూ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకున్నాడు. ఇంటి పరిసరాలలోకి ఎవరు వచ్చినా దూరం నుంచే గమనించే వీలుండేలా వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నాడు. ఇతని ఇ ంటికి కొద్ది దూరంలో అంతా అటవీ ప్రాంతం కావడం తో ఇక్కడికి ఎవరూ పెద్దగా రారు. ఇదే సమయంలో ఇక్కడ జన సంచారం కూడా పెద్దగా వుండదు. సరిగ్గా ఈ క్రమంలోనే సల్మాన్ ఈ ప్రాంతంలో ఓ ఇంటిని నిర్మిం చుకుని హైదరాబాద్ కేంద్రంగా హెచ్‌యుటి కార్యకలాపాలను సాగిస్తున్నట్లు పోలీసులు తేల్చారు. ఇతని ఇంట్లో మారణాయుధాలు పట్టుబడినట్లు సమాచారం. ఈ విషయాన్ని పోలీసులు ధృవీకరించడం లేదు.

## సొంతగడ్డపై ఢిల్లీని చిత్తుచేసిన చెన్నై సూపర్‌కింగ్స్

### 27 పరుగుల తేడాతో ఢిల్లీకేపిటల్స్ ఓటమి

చెన్నై: ఐపిఎల్ 2023 సీజన్‌లో 55వ మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. ముందు బౌలింగ్‌లో ఢిల్లీకేపిటల్స్ జట్టుసభ్యులు రాణించినా పోటీ జట్టు చెన్నై సూపర్‌కింగ్స్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ కేపిటల్స్ బౌలర్లకు చెక్‌పెట్టారు. స్పిన్‌కు అత్యంత సహకారిగా ఉన్న చేపాక్ స్టేడియంలో ఢిల్లీ బ్యాటర్లు కష్టపడాల్సిందే. చేపాక్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో బుధవారం టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 167 పరుగులుచేసింది. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన ఢిల్లీకేపిటల్స్ ఎనిమిది వికెట్ల నష్టానికి 140 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీనితో సూపర్‌కింగ్స్ 27 పరుగులతో విజయం సాధించింది. చెన్నై బ్యాటర్లలో శివమ్‌దూబె 12 బంతుల్లో 25 పరుగులుచేసాడు. మూడు సిక్సర్లు కూడా రాబట్టాడు. రుతురాజ్‌గైక్వాడ్ 18 బంతుల్లో నాలుగుఫోర్లతో 24 పరుగులుసాధిస్తే అంబటిరాయుడు 17 బంతుల్లో 23 పరుగులు చేసాడు. ఒకఫోర్, మరోసిక్సర్‌కూడా సాధించాడు. చివరిలో జడేజా 16 బంతుల్లో 21 పరుగులుచేస్తే కెప్టెన్ కూల్ ధోనీ తొమ్మిది బంతుల్లో 20 పరుగులుచేసి మెరుపులు మెరిపించాడు. ఢిల్లీ బౌలర్లలో మిచెల్‌మార్ష్ మూడు వికెట్లు తీసి దుమ్మురేపాడు. అక్షర్‌పటేల్ రెండు వికెట్లతో సత్తాచాటాడు. ఖలీల్ అహ్మద్, లలిత్‌యాదవ్, కుదల్దీప్ యాదవ్‌లకు తలో వికెట్ దక్కింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న చెన్నైకి ఢిల్లీ స్పిన్నర్లు సవాల్ విసిరారు. స్పిన్‌ఫ్రెండ్లీ పిచ్ చేపాక్‌లో చెన్నై ఓపెనర్లు ఆరంభంలో వ్యూహాత్మకంగా ఆడారు. వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. కాన్వే యాంకర్‌రోల్ కొనసాగించాడు. రుతురాజ్ గైక్వాడ్ దూకుడుగా ఆడాడు. అయితే ఇద్దరి జోరుకు అక్షర్‌పటేల్ బ్రేకులువేసాడు. 10 పరుగులుచేసిన డేవాన్ కాన్వేను ఎల్బీగా ఔట్‌చేసి మొదటి వికెట్ సాధించాడు. దీనితో 32 పరుగులవద్ద తొలివికెట్ కోల్పోయిన చెన్నై సూపర్‌కింగ్‌స ఆకాసేపటికే రుతురాజ్‌గైక్వాడ్ ఔట్ అవడంతో చెన్నైకు షాక్ తగిలింది. ఈసారికూడా చెన్నైని అక్షర్‌పటేల్ దెబ్బతీసాడు. 24 పరుగులుచేసిన రుతురాజ్ అక్షర్‌బౌలింగ్‌లో అమన్‌కి క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. దీనితో 49 పరరుగులవద్ద రెండో వికెట్‌ను చెన్నై నష్టపోయింది. ఇక మొయిన్ ఆలీ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. ఏడు పరుగులుచేసిన ఆలీని కుల్దీప్ యాదవ్ పెవిలియన్ బాటపట్టించాడు. దీనితో 64 పరుగులవద్ద మూడో వికెట్ కూడా నష్టపోయింది. రహానె కూడా 21 పరుగులుచేసి లలిత్‌యాదవ్ బౌలింగ్‌లో క్రీజును వీడాడు. 77 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన చెన్నైఇ శివమ్‌దూబె ఆదుకున్నాడు. ఈ పవర్ హిట్టర్ సిక్సర్లతో కాసేపు చెన్నై స్పిన్నర్లను భయపెట్టాడు. మూడు సిక్సర్లసాయంతో 12 బంతుల్లోనే 25పరుగులుచేసాడు. రాయుడుతో కలిసి ఐదో వికెట్‌కు 36 పరుగుల కీలక భాగస్వామ్యం నిర్మించాడు. అయితేప్రమాదకరంగా మారుతున్న శివమ్ దూబేను మిచెల్ మార్ష్ ఔట్‌చేసాడు. దీనితో 113పరుగులవద్ద ఐదో వికెట్ నష్టపోయింది. తర్వాత క్లాసీషాట్లతో కాసేపు అలరించిన రాయుడిని ఖలీల్‌అహ్మద్ ఔట్‌చేసాడు. ఖలీల్ బౌలింగ్‌లో 23పరుగులుచేసినరాయుడు రిపల్ పటేల్‌కు క్యాచౌట్ అయ్యాడు. అయితే చివరిలో దోనీ జడేజా మెరుపులు మెరిపించారు. ఇద్దరిధాటికి చెన్నై సూపర్‌కింగ్స్ మంచి స్కోరుసాధించింది. లక్ష్యఛేదనలో ఢిల్లీకేపిటల్స్ 140 పరుగులకే పరిమితం అయింది. ఢిల్లీ జట్టు బ్యాటర్లలో రిలీ రుస్సో 37 బంతుల్లో 35 పరుగులుచేసాడు. మనీష్ పాండే 29 బంతుల్లో 27 పరుగులుచేస్తే చివరిలో అక్షర్‌పటేల్ 12 బంతుల్లో 21పరుగులుసాధించి మెరుపులు మెరిసినా అప్పటికే ఓటమి ఖరారయింది. చెన్నై బౌలర్లలో పతిరణ మూడు వికెట్లతో దుమ్మురేపాడు దీపక్ చాహర్ చెరో రెండు వికెట్లతో సత్తా చాటాడు. రవీంద్రజడేజా ఒక వికెట్ సాధించాడు. ఢిల్లీకేపిటల్స్‌లో ఆదిలోనే కెప్టెన్ వార్నర్ డకౌట్ అయ్యాడు. ఖాతా తెరవకుండానే తొలివికెట్‌ను ఢిల్లీనష్టపోయింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్‌కాసేపు మెరిసాడు. రెండు సిక్సర్లు ఒకఫోర్‌సాయంతో 11 బంతుల్లోనే 17 పరుగులుచేసాడు. అయితేప్రమాదకరంగా మారుతున్న సాల్ట్‌ని దీపక్‌చాహర్ ఔట్‌చేసాడు. కాసేపటికే మిచెల్‌మార్ష్ ఐదుపరుగులకే ఔట్ అయ్యాడు. దీనితో 25 పరుగులకే మూడు వికెట్లుకోల్పోయిన ఢిల్లీకి కష్టాలు కొనసాగాయి. ఈసమయంలోనే ఢిల్లీని మనీష్,రుస్సోలు ఆదుకున్నారు. ఇద్దరూ 50 పరుగులకుపైగా భాగస్వామ్యం తెచ్చారు. మనీష్‌ను చెన్నై బౌలర్ మతీషా పతిరణ బ్రేకులువేసి పెవిలియన్‌కు పంపించాడు. మనీష్ 29 బంతుల్లో 27 పరుగులు చేసాడు. తర్వాత రిలీ రుసో కూడా ఔట్ అయ్యాడు. రుసోను జడేజా ఔట్‌చేసాడు. 89 పరుగులవద్ద ఐదు వికెట్లుకోల్పోయింది. క్రమేపీ చేయాల్సి నరన్‌రేట్ పెరుగుతూ పోయింది. చివరిలో అక్షర్‌పటేల్ మెరుపులు మెరిపించినా అప్పటికే ఢిల్లీకి ఓటమి తేలిపోయింది. 12 బంతుల్లో 21పరుగులుచేసిన అక్షర్‌ను పతిరణ ఔట్‌చేసాడు. చివరి రెండు ఓవర్లలో చెన్నై 48పరుగులుచేయాల్సి నపరిస్థితి వచ్చింది. చివరి రెండు ఓవర్లుకూడా చెన్నై బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఢిల్లీకి ఓటమి తప్పలేదు.



## తెలంగాణ ఎస్ఎస్‌సి-2023 ఫలితాల్లో నారాయణ స్కూల్స్ విజయదుందుభి!

**అన్ని బ్రాంచీల సీఓ విద్యార్థుల్లో 17.5శాతం విద్యార్థులకు 10/10 జి.పి.ఏ.**

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే10: తెలంగాణ ఎస్ఎస్‌సి-2023 ఫలితాల్లో నారాయణ హవా కొనసాగింది. ఎప్పటిలాగే నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో పైచేయి సాధించారు. నారాయణ సీఓ విద్యార్థుల్లో 17.5శాతం,ఒలింపియాడ్ విద్యార్థుల్లో 10.1శాతం ఓవరాల్ స్కూల్స్ నుంచి 9శాతం మంది విద్యార్థులు 10/10 జి.పి.ఏ సాధించి రికార్డ్ సృష్టించినట్లు నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ తెలిపారు. అదే విధంగా జి.పి.ఏ. ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 2101, 9.0 జిపిఏ ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 2342 ఉన్నారని పేర్కొన్నారు. అదే విధంగా నారాయణ సీఓ-స్కూల్స్ ఓవరాల్ జిపిఏ 10కిగాను 9.4, పాస్ పర్సంటేజ్ 99శాతం,100 ఉత్తీర్ణత సాధించిన బ్రాంచీలు 46శాతంగా ఉన్నట్లు తెలిపారు. మాథ్స్,సైన్స్,సోషల్ సబ్జెక్టులలో 11468 మంది విద్యార్థులు ఏ గ్రేడ్ పాయింట్స్ సాధించారని తెలిపారు. అదే సమయంలో రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను తమ రోజు వవారి సిలబస్‌లో భాగంగా బోధించటం ద్వారా నారాయణ విద్యార్థులుఅంతర్జాతీయ స్థాయిలోఅత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. నారాయణ సీఓ-స్పార్క్,ఒలింపియాడ్, ఈ-టెక్నో,మెడిస్పార్క్ ప్రోగ్రామ్స్‌తో బోధన చేయటం కారణంగానే ఘన విజయాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఎగ్జామ్స్ అన్ని ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నందున నారాయణ సంస్థ కూడా తన విద్యార్థుల కోసం స్కూల్ స్థాయి నుంచే ఆన్‌లైన్ ఎగ్జామ్స్‌పై శిక్షణ అందించేందుకు ఎన్-లెర్న్ ప్లాట్ ఫామ్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ ప్లాట్ ఫామ్‌లో ముఖ్యంగా అంశాలవారీగా, అధ్యాయాల వారీగా పాఠ్యాంశాలపై పట్టు కోసం పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి అంశంపై అవగాహన కోసం ప్రత్యేకంగా రూపొందించిన యానిమేటెడ్ వీడియో మాడ్యూల్స్ ఉంటాయన్నారు. సంక్షిప్తమైన అధ్యాయాల్లో అవగాహన కోసం లోతైన విశ్లేషణతో కూడిన మాడ్యూల్స్‌ను అందించనున్నట్లు వివరించారు. అలాగే పరీక్షా సమయంలో ఆందోళనకు గురయ్యే విద్యార్థుల కోసం దిశ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఏదేని కారణం చేత విద్యార్థులు ఒత్తిడికి గురై ప్రవర్తనలో విపరీతమైన మార్పులు వచ్చినట్లయితే వారి కోసం ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి,. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించటమే దిశ ప్రోగ్రామ్ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను నారాయణ సంస్థల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కె.పునీత్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఓఆర్ఆర్ లీజ్‌పై సిబిఐ విచారణకు మేము సిద్ధం: సుధీర్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే10: నెహ్రూ ఔటర్ రింగ్‌రోడ్డు లీజ్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేసిన ఆరోపణల్లో నిజం లేదని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయంలో కిషన్‌రెడ్డి డిమాండ్ చేసినట్టుగా తాము సిబిఐ విచారణకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. కిషన్‌రెడ్డి సిబిఐ విచారణకు సిద్ధమేనా ప్రశ్నించారు. ఆదానీ వ్యవహారాలపై జేపీసీ వేయని వారు సిబిఐకి డిమాండ్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పూణేలో లీజ్‌కు తీసుకున్నవారే ఇక్కడ లీజ్‌కు తీసుకున్నారని ఆయన వివరించారు.

బుధవారం ఆయన మరో ఎమ్మెల్యే కెపి వివేకానందతో కలిసి టిఆరెసెల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఓఆర్ఆర్ నిర్వహణ లీజ్ కాంట్రాక్ట్ విషయంలో బిజెపి చేసిన ఆరోపణల్లో పసలేదన్నారు.



## రాష్ట్ర గీతకార్మిక సహకార ఆర్థిక సంస్థ చైర్మన్‌గా పల్లె రవికుమార్‌గౌడ్ బాధ్యతల స్వీకారం

హైదరాబాద్, మే 10,ప్రభాతవార్త: రాష్ట్ర గీతకార్మిక సహకార ఆర్థిక సంస్థ చైర్మన్‌గా పల్లె రవికుమార్‌గౌడ్ బుధవారం బాధ్యలు స్వీకరించారు. మాసబ్ ట్యాంక్‌లో దామోదర సంజీవయ్య సంక్షేమభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి హోంమంత్రి మహమూద్‌అలీ, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్, ఎక్సైజ్‌మంత్రి శ్రీనివాస్‌గౌడ్, రాజ్యసభ సభ్యుడు బుడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు గాదరి కిశోర్ , కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశంతోపాటు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,గౌడ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఉద్యమ నాయకులైన ప్రతిఒక్కరికీ సిఎం కెసిఆర్ అవకాశం కల్పిస్తున్నారనడానికి పల్లె రవికుమార్‌గౌడ్ నియామకమే నిదర్శనమని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తనకులబంధువలకు సేవ చేసే అకవాశం రావడం పల్లె రవి అదృష్ట మని ఆయనకు తనసహాకరం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ కులవృ త్తులను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నారన్నారు. కుల వృత్తులను గౌరవించిన ప్రభుత్వం తమదేనని తెలిపారు. రాబోయే రోజుల్లో గీత కార్మికుల రక్షణ కోసం అన్ని చర్యలు చేపడతామన్నారు. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పల్లెరవి తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇతర జర్నలిస్టులను కలుపుకుని ,తెలంగాణ జర్నలిస్టుల ఫోరం పేరుతో జర్నలిస్టుల ఐక్య పోరా టానికి పల్లె కృషి చేశారని గుర్తుచేశారు. నల్గొండ జిల్లా అభివృద్ధిలో ఆయన సేవలను తప్పకుండా వినియోగించుకుంటామని అన్నారు. చైర్మన్ పల్లెరవి మాట్లాడుతూ తనకు ఈఅవకాశం కల్పించిన సిఎం కెసిఆర్‌కు ,సహకరించిన మంత్రులు కెటిఆర్, వి.శ్రీనివాస్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి తనకు అప్పగించిన బాధ్యతను, కర్తవ్యాన్ని చిత్తశుద్ధి,నిబద్ధతతో నిర్వహిస్తానని పేర్కొన్నారు.

## ఎస్ఎస్‌సి ఫలితాల్లో సత్తా చాటిన బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్స్ విద్యార్థులు




ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే10: ఎస్ఎస్‌సి-2023 ఫలితాల్లో రాష్ట్ర వ్యాప్తంగా బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్స్ విద్యార్థులు తమ సత్తా చాటారు. 1890 విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 99శాతం ఉత్తీర్ణత సాధించారు. 117 మంది 10జిపిఏ సాధించగా 612 మంది ఏ1 గ్రేడు, 408 మంది ఏ1 2 గ్రేడు, మిగిలిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులందరికీ బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్,ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విద్యాసంస్థలలో విద్యనభ్యసించి గత 37 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలిచారు. అలాగే, ఈ సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన ఈ విద్యార్థులు కూడా ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. డైరెక్టర్ ప్రసాద్‌రావు, ప్రధానోపాధ్యాయురాలు వేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## యుకె పర్యటనకు బయలుదేరిన మంత్రి కెటిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే10: తెలంగాణ రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు ఆకర్శించే లక్ష్యంతో తెలంగాణపరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు బుధవారం ఉదయం యుకేకు బయలుదేరారు. ఈనెల 13వ తేదీ వరకు ఆయన పర్యటనను కొనసాగించనున్నారు. యుకెలోని పారిశ్రామిక దిగ్గజ సంస్థలతో పాటు వ్యాపార వాణిజ్య సంఘాలతో సమావేశం అవుతారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పెట్టుబడుల అనుకూల వాతావరణాన్ని వివరిస్తారు.

# బ్యూటిఫుల్ మెలోడీయస్‌గా ఖుషీ సాంగ్



డాషింగ్ హీరో విజయ్ దేవరకొండ బర్త్‌డే స్పెషల్‌గా ఖుషీ మూవీ నుంచి ఓ బ్యూటిఫుల్ మెలో డియస్ సాంగ్‌ను విడుదల చేశారు.. శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందు తున్న ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మి స్తోంది.. ఇప్పటికే ఈచిత్రంపై భారీ అంచనాలున్నాయి.. వాటిని రెట్టింపు చేస్తూ విజయ్ దేవరకొండ బర్త్‌డే స్పెషల్‌గా సాంగ్ కన్పిస్తోంది.. హెషమ్ అబ్దుల్ వాహబ్ స్వరపరిచి ఈ పాటను తనే పాడా రు.. ఈ గీతాన్ని దర్శ కుడు శివ నిర్వాణ రాయటం విశేషం... నా రోజా నువ్వే.. అంటూ పాట మొత్తం లో లెజెండరీ డైరెక్టర్ మణి రత్నం సినిమాల పేర్లు కలిసి వచ్చేలా సాహిత్యం ఉండటం విశే షం.. నా కడలి కెరటంలో ఓమౌన రాగం,,, నువ్వేలే.. నీ అమ్మృపు జడిలో ఓ ఘర్షణే మొదలైంది.. అంటూ మంచి సాహిత్యం కూడ ఈ పాటలో కన్పిస్తోంది.. ఏ సినిమా నుంచి అయినా మొదటి పాట వస్తోందంటే అది ఆ మూవీ ఫ్లేవర్‌ను తెలియజేస్తుంది. ఖుషీ నుంచి వచ్చిన ఈ గీతం కూడ ఓ ప్లెజెంట్ లవ్‌స్టోరీని చూడబోతున్నాం అనేలా కన్పిస్తోంది.. శివ నిర్వాణే నృత్యరీతులు సమకూర్చిన ఈ గీతాన్ని కశ్మీర్‌లోని అందమైన లొకేషన్స్‌లో చిత్రీకరించారు.. సమంత ఓ కశ్మీరి యువతిగా కన్పిస్తోంది. తన ప్రేమను గెలుచుకునే యువకుడిగా విజయ్ నటిం చారు.. వీరి మధ్య కెమిస్ట్రీ అధ్భుతంగా కుదిరిందని పాటను చూస్తే తెలుస్తోంది.. ఫస్ట్ సాంగ్‌తోనే బెస్ట్ ఇంప్రెషన్ వేసిన ఖుషీ చిత్రాన్ని తెలుగుతోపాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాటు హిందీలోనూ సెప్టెంబర్ 1న విడుదల చేయబోతున్నారు.

# విజయ్ దేవరకొండ బర్త్‌డే కానుకగా విడి12 పోస్టర్



యువ సంచలనం విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్‌సినిమాస్‌తో కలిసి ఓచిత్రాన్ని రూపొందిస్తోంది.. విజయ్ దేవరకొండ కెరీర్‌లో12వ చిత్రంగా తెరకెక్కనునన ఈచిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఎస్. నాగవంశీ ,సాయిసౌజన్య సంయు క్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం మే3న సినీప్రముఖుల సమక్షం లో పూజా కార్యక్రమాల తో ఘనంగా ప్రారంభమైంది.. కాగా మే 9న విజయ్ దేవరకొండ బర్త్‌డే సంద ర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఓప్రత్యేక పోస్టర్‌ను విడుదలచేశారు.. పోస్టర్ చాలాక్రియేటివ్‌గా ఉంది. పియానోని తలపిస్తూ పేర్చిన కాగితపు ముక్కలపై హీరో రూపం కన్పించటం ఆకట్టుకుంది.. హీరోకళ్లల్లో ఇంటెన్స్ కన్పిస్తోంది.. అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అద్భుతమైన చిత్రంగా అందిస్తామని యూనిట్ నమ్మకంగా చెబుతోంది.. ఈచిత్రంలో విజయ్ సరసన శ్రీలీల నాయికగా నటిస్తోంది. తన అందం, అభినయం నాట్యంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వరుస సినిమాలతోదూసుకుపోతున్న ఈ యువ తార తొలిసారిగా విజయ్‌తో జోడీగా నటిస్తోంది.. ఈసినిమా షూటింగ్ జూన్ నుంచి ప్రారంభం కానుంది.

**ప్రముఖ నిర్మాణ సంస్థ స్వప్న సినిమా నిర్మాణంలో నందినిరెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం అన్నీ మంచి శకునములే.. సంతోష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధానపాత్రల్లో రూపొందించిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచాలను పెంచేసింది.. మే 18న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో ఈచిత్రంలో కీలకపాత్రలోనటించిన నటి వాసుకి మీడియాతో మాట్లాడింది.**

# కంఫర్ట్ జోన్ ఫీలయ్యా



**తొలిప్రేమ చేశాక దాదాపు 23 ఏళ్లు తర్వాత ఇపుడు ఈచిత్రంలో చేశారు కదా.. ఈ కథతోనే రావాలని ఎందుకు అన్పించింది?**

తొలిప్రేమ తర్వాత చాలా అవకాశాలు వచ్చాయి..నాకు నచ్చిన అవకాశాలు కూడ వచ్చాయి. కానీ చేయం నాకు కుదరలేదు.. ఎందుకంటే నేను మల్టీ టాస్కర్‌కాదు.. అన్ని పనులు ఒకేసారి చేయలేను.. ముందు పిల్లలు, వాళ్ల చదవులు, ఇపుడు ఇద్దరు పిల్లలు యూకేలో చదువుకుంటు న్నారు. పాప మెడిసిన్ (ఫోర్త్ ఇయర్) బాబు సెకండ్ ఇయర్ ఆర్కి టెక్చర్.. ఆనంద్‌గారు ఆయన పనిలో బిజీగాఉంటారు. ఇపుడు ఏదైనా చేయ టానికి నాకు సమయం కుదిరింది.. ఇలాం టి సమయంలో నందినిరెడ్డిగారు ఈ కథతో వచ్చారు. నాకు నచ్చింది సినిమాతోపాటు చదువుపై కూడ దృష్టి పెట్టాను.. సైకాలజీలో పిహెచ్‌డి చేస్తున్నాను.

**ఇండస్ట్రీకి దూరం అయ్యారనే ఫీలింగ్ ఉండేదా?**

లేదండి.. ఇరవై మూడేళ్లుగాసినిమాలు చేయకపోయినప్పటికీ ఆనంద్‌గారి వలన ఏదో ఒక సినిమా గురించి ఇంట్ల చర్చ జరుగుతూనే ఉంటుంది.. అలాగే సినిమా చేసినపుడు కూడ నేను ఇండస్ట్రీ దగ్గర ఉన్నాననే ఫీలింగ్ లేదు (నవ్వుతూ)

**యాక్టింగ్ కెరీర్‌ను ఎందుకు సీరియస్‌గా తీసుకోలేదు?**

యాక్టింగ్ కాదు. నేను దేన్ని సీరియస్‌గా తీసుకోను.. ఇదే మన దారి. ఇదే చేయాలని అనుకోను.. అది నా తత్వం.. కొంచెం ఫిలసాఫికల్‌గా వెళ్లిపోతాను.

**ఇంత విరామం తర్వాత ఇందులో పాత్ర చేయటానికి మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు?**

ఒక విరామం తర్వాత మళ్లీ సినిమా చేస్తున్నామంటే మన కంఫర్ట్‌జోన్‌ముఖ్యం.. తొలిప్రేమ చేసినపు డు నాకు 18 ఏళ్లు.అపుడు డైలాగ్ రాకపోయినా తెలుగు రాకపోయినా , కొత్త స్థలమైనా ఏదైనా ఒక ధైర్యంతో ముందుకు వెళ్లిపోతాం.. ఈ ఏజ్‌లోరీఎంట్రీ చేయాలంటే మాత్రం ఒక సేఫ్ అండ్ కంఫర్ట్‌జోన్ చూస్తాం... స్వప్న ఎపుడూ సినిమా చేయమని అడుగుతుండేది.. ఫైనల్‌గా నాకు సినిమా చేయాటానికి వీలు కుదిరింది..

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో చాలా క్యూట్ సిస్టర్ పాత్రలో కన్పిస్తా.. అన్నీ ఫ్యామిలీస్‌లో ఉన్న సిస్టర్ క్యారెక్టరే.. తమ్ముడు ఏం చేసినా, సపోర్ట్ చేసే ఒక అక్క ఉంటుంది.. అలాంటి పాత్రే నాది.. సంతోష్ పాత్రకు చాలా మంచి బాండింగ్ ఉంటుంది.. ప్రేక్షకులు కచ్చితంగా కనెక్ట్ అవుతారు

**మీరు చాలా రోజుల తర్వాత సినిమాచేస్తున్నారంటే ప్రేక్షకులకు కచ్చితంగా అంచనాలు ఉంటాయి కదా.. తొలిప్రేమ ప్రభావం ఉంటుంది కదా?**

అంచనాలు గురించి నాకు తెలియదు.. కానీ తొలిప్రేమ అనేది సపరేట్ ఏరా (యుగం),, అందులో ఉనన కొన్ని అంశాలు ఇందులో ఉంటేనే ఈ పాత్రని అంగీకరించిఉంటాను.. ఆ పేరుని పాడుచేసుకోను కదా..తొలిప్రేమకు దగ్గరగాఈ పాత్ర కన్పించింది..

**యాదాద్రి నిర్మాణంలో ఆనంద్‌గారి పనితీరుకు చాలా మంచి పేరు వచ్చింది..ఇందులోమీ పాత్ర ఎలా ఉండేది?**

యాదాద్రి ప్రాజెక్టు ఆరంభం నుంచి చివరిదాకా నేను ఆయనతోనే ఉన్నాను. చిన్న కాగితంలో కొండను గీసి చూపించినప్పటి నుంచిసిఎం కెసిఆర్‌గారు ఆయనకి సన్మానం చేసిన రోజు వరకూ ప్రాజెక్టుకు సంబంధించి ప్రతి డెవలప్‌మెంట్ నాకు తెలుసు.. ఆయనప్రతిది చెప్పేవారు.. యాదాద్రి ప్రాజెక్టుచేయటం మాకు దొరికిన గొప్ప ప్రాప్తం.. అది చరిత్రలో నిలిచిపోతుంది..

**భవిష్యత్‌లో ఎలాంటి పాత్రలు చేయాలని అనుకుంటున్నారు?**

నాకు నచ్చే విధంగా ఉండాలి... నాకు నచ్చాలి.. ఒక మార్క్ క్రియేట్ చేసేలా ఉండాలి... అలాంటి పాత్రలే నాకు వస్తాయని భావిస్తున్నాను.



# గర్వంగా ఫీలవుతున్నా: శ్రియశరణ్

శర్మన్ జోషి, శ్రియాశరణ్, షాన్,సుహాసిని మూలే, ప్రకాష్‌రాజ్ తదితరులు ప్రధానపాత్రలోల నటించిన చిత్రం మ్యూజిక్ స్కూల్... ఇళయరాజా సంగీత సారధ్యం వహిస్తున్న ఈ మల్టీ లింగ్వల్ మ్యూజికల్ మూవీ ఈనెల 12న రిలీజ్‌కాబోతోంది.. ఈనేపథ్యంలో నాయిక శ్రియాశరణ్ మీడియాతో కాసేపు మాట్లాడారు.. ఇదొక అందమైన సినిమా అన్నారు. ఇళయరాజాగారితో వర్క్ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు, నిర్మాత పాపారావుగారుచాలా ప్యాషన్‌తో ఈసినిమానుచేశారన్నారు. నేటి తరంలో చదువు పేరుతోపిల్లలపై ఒత్తిడి తీసుకొచ్చి, వాళ్ల క్రియేటివిటీని చంపేస్తున్నారని అన్నారు. అయితే ఈ విషయాన్నిమంచి పాటలతో, ఆహ్లాదకరంగా చూపించబో తున్నామని తెలిపారు. ఇలాంటి సినిమాలో భాగమైనందుకు గర్వంగా ఉందన్నారు.

# 'చాంగురే బంగారురాజా' నుంచి పాట



మాస్ మహారాజ రవితేజ యువ ప్రతిభావంతులైన ఫిల్మ్ మేకర్స్‌తో కంటెంట్‌రిచ్ సినిమాలను తీయ టానికి ఆర్టీ టీమ్ వర్క్స్‌ను స్థాపించారు. లేటెస్ట్ ప్రొడక్షన్ చాంగురే బంగారు రాజా..ప్రేమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి రవితేజ నిర్మిస్తు న్నారు. ఈచిత్రానికి సతీష్ వర్మ దర్శకత్వం వహిస్తు న్నారు. శ్వేత కాకర్లపూడి, షాలిని నంబు ఈచిత్రానిక క్రియేటివ్ ప్రొడ్యూసర్స్‌గా వ్యవహ రిస్తున్నా రు.. ఈచిత్రంలో కార్తీక్ రత్నం హీరోగా, గోల్డీ విస్సీ హీరోయిన్‌గా నటిస్తోంది.. రవిబాబు, సత్య ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. టీజర్‌కు మంచి స్పందన వచిచంది. తాజాగా ఈచిత్రం ఫస్ట్ సింగిల్ సామిరంగా.. పాటను విడుదల చేశారు.. కృష్ణసౌరభ్ క్యాచీ ట్యూన్‌గా కంపోజ్‌చేశారు.. ఈచిత్రం కోసం సతీష్ వర్మ కామెడీ ఎంటర్ టైనర్‌లో ఫ్రెష్‌క్రైమ్ జానర్‌ను ఎంచు కున్నారు. ఈచిత్రం విడుదలకు రెడీ అవుతోంది.

# కథ వెనుక కథ.. రిలీజ్‌కు రెడీ



కొత్త కాన్సెప్ట్ చిత్రాలను అందిస్తూ న్యూటాలెంట్‌ను ఎంకరేజ్ చేయ టానికి ప్రారంభమైన నిర్మాణ సంస్థ దండమూడి బాక్సాఫీసు.. ఈ బ్యానర్‌పై రూపొందిన తొలి చిత్రం ' కథ వెనుక కథ'.. విశ్వంత్ దుద్దుంపూడి, శ్రీజిత గౌష్, శుభ శ్రీ ప్రధాన తారాగణంగా నటించారు. కృష్ణచైతన్య దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రానికి అవనీంద్ర కుమార్ నిర్మించారు. సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందిన ఈమూవీని మే 12న విడుదల చేస్తున్నారు. ఈసం దర్భంగా చిత్ర నిర్మాత అవనీంద్ర కుమార్ మాట్లాడారు.. కథ వెనుక కథ సినిమాను మే12న విడుదల చేస్తున్నామని తెలిపారు. మా సాయి సినిమాను ముందుండి నడిపించారని అన్నారు. సినిమా చాలా బాగా వచ్చింది.. సీట్ ఎడ్జ్ మూమెంట్స్ తో ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటుందన్నారు. హీరో విశ్వంత్ దుద్దుంపూడి, శ్రీజిత గౌష్, శుభశ్రీ సహా నటీనటులు, టెక్నీ షియన్లకు థాంక్స్ అన్నారు.. ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్ గొట్టిపాటి సాయి మాట్లాడుతూ ఇండస్ట్రీ లోకి వచ్చి 30ఏళ్లు అయ్యిందని, 80కిపైగా చ్రిరాలు చేశానని అన్నారు.. మే 12న వస్తున్న ఈచిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు.

# విజువల్ ఫీస్ట్‌లా 'ఆదిపురుష్' ట్రైలర్

ప్యాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్,కృతిసనోన్ సీతారాములుగా నటించిన సినిమా ఆదిపురుష్...సైఫ్ ఆలీఖాన్, సన్నీసింగ్, దేవదత్త వాగే, వత్సల్ సేన్, సోనాల్ చౌహాన్ ప్రధానపాత్రల్లో నటిం చిన చిత్రమిది.. ఓంరౌత్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ మూవీ ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు.అంచనాలకు భిన్నంగా ట్రైలర్ ఈ సారి అద్భుతం అనే టాక్ తెచ్చుకుంటోంది.. ఎఎంబి మాల్‌లోజరిగిన ట్రైలర్ ప్రివ్యూ కు మూవీ టీం హాజరైంది.. ట్రైలర్ విజువల్ వండర్‌గా ఉంది.. హనుమంతుడి కోణంలోసాగే కథలా ఈ ట్రైలర్ ఆరంభంలోనే కన్పిస్తోంది.. ఇదే నా రాముడి కథ..



ఆయన మనిషిగా పుట్టిన భగవంతుడైన మహనీయుడు. ఆయన జీవితం ధర్మానికి, సన్మార్గానికి నిదర్శ నం.. ఆయన నామం రాఘవ.. ఆయన ధర్మం, అధర్మానికి ఉన్న అహంకారాన్ని అంతం చేసింది.. ట్రైలర్‌ను బట్టిచూస్తే ఆదిపురుష్ రామాయణ కావ్యం మొత్తం కాకుండా కేవలం సీతా పహరణం ఎపిసోడ్‌ను మాత్రమే చూపించేలా కన్పిస్తోంది.. చివర్లో వచ్చిన రామ, రావణ యుద్ధానికి నేటి ఆధునిక టెక్నాలజీని జోడించినట్టు కన్పిస్తోంది.. ఇది సినిమాకు ప్రధాన బలంగా ఉండే అవకాశం ఉంది.. విజువల్స్ పరంగా సింప్లీ సూపర్బ్‌గా ఉన్నాయి.. మొదట్లో వచ్చిన విమర్శలకు ధీటైన జవాబుగావిజువల్ ఎఫెక్ట్స్ , గ్రాఫిక్స్ కన్పిస్తున్నాయి.. రాముడు ప్రభాస్, సీతగా కృతిసనోన్ జోడీ బాగుంది.. ఈఏడాది మోస్ట్ అవెయిటెడ్ మూవీగా ఉన్న ఈచిత్రం జూన్16న ప్రపంచ వ్యాప్తంగా రాబోతోంది.

**అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు తెలుగు,. తమిళ చిత్రం కస్టడీ.. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు.. పవన్‌కుమార్ సమర్పిసుతన్నారు.. మే 12న ఈచిత్రం విడుదల సందర్భంగా దర్శకుడు వెంకట్ ప్రభు మీడియాతో మాట్లాడారు.**

# ఆడియెన్స్ ఎక్సయిట్ అవుతారు



**కస్టడీ జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?**

కోవిడ్ సమయంలో ఈ కథ ఆలోచన వచ్చింది.. అపుడే రాసుకున్నా.. ఈ కథ ఆలోచనకు స్ఫూర్తి మలయాళం సినిమా నయట్టు.. అయితే అందులో కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండవు.. తెలుగు తమిళ ప్రేక్షకుల కోసం చేసినపుడు కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండాలి.. పెద్ద ఆశయాతో ఉన్న ఒక సాధారణ కానిస్టేబుల్‌కథ చెప్పాలనేది ఆలోచన.. అలా రాయటం స్టార్ట్‌చేశాను.. అలా కస్టడీ పుట్టింది.. లవ్‌స్టోరీ లో ఒక పాట చూశాను.. అందులో నాగచైతన్య ఈ పాత్రకు సరిపోతాడని అన్పించింది.. నాగ చైతన్య కు కథచెప్పా... ఆయనకు నచ్చింది. అలాగే నిర్మాత శ్రీనివాసగారు జాయిన్ అయ్యారు.. ఆయనకు ఎప్పటి నుంచో తానుసినిమా చేయాలని ఉంది. అలా జర్నీ మొదలైంది.

**కస్టడీలో ప్రేమకథ ఉంటుందా?**

శివ ఒక చిన్న టౌన్ నుంచి వచ్చిన కానిస్టేబుల్.. తనకు కుటుంబం ఉంటుంది.అలాగే ప్రేమగా కూడ ఉంటుంది.. సినిమా శివకి వచ్చిన సమస్యతో మొదలౌతుంది.. తనది కాని సమస్యను తను ఎదుర్కో వాల్సి వస్తుంది.. ప్రీ ఇంటర్వెల్ నుంచి క్లైమాక్స్ వరకు సినిమా ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్‌గా ఉంటుంది.. తెలుగు, తమిళ ఆడియెన్స్ అభిరుచికి తగ్గట్టుగా ఈచిత్రాన్ని రూపొందించాం.. ఇది యూనివర్సల్ సబ్జెక్టు.. అందరూ ఎంజాయ్ చేసేలా ఉంటుంది.స్క్రీన్‌ప్లే ఫాస్ట్ ఫేస్ట్‌గా ఉంటుంది.

**నాగ చైతన్య నటన గురించి?**

నాగచైతన్య అద్భుతమైన నటుడు. ఈచిత్రంలో కొత్త చై..ని చూస్తారు. నాసినిమాల్లో హీరోలని డిఫరెంట్‌గా చూపించటానికి ఇష్టపడతాను.. ఇందులో కూడ చై .చాలా కొత్తగాకన్పిస్తారు.. యాక్షన్‌ఉ చాలా యూనిక్‌గా డిజైన్ చేశాం.. అన్నీ ఫ్రెష్‌గా ఉంటాయి.

**కృతిశెట్టి పాత్ర గురించి?**

ఇందులో కృతి పేరు రేవతి... చాలా అద్భుతంగా చేసింది..తన పాత్ర కథలోకీలకంగా ఉంటుంది.నేను రాసుకున్న పాత్రకు తగ్గట్టుగా స్క్రీన్‌పై కన్పించింది..

**కొత్త ప్రాజెక్టుల గురించి?**

ఒక పెద్ద ప్రాజెక్టు ఉంటుంది.త్వరలోనే చెబుతాను.

# 'చత్రపతి'తో హిందీలో శ్రీనివాస్ బెల్లంకొండ స్టార్ అవుతాడు...

డైనమిక్ హీరో శ్రీనివాస్ బెల్లంకొండ, స్టార్ డైరక్టర్ వివి వినాయక్ దర్శకత్వంలోప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్‌లోరూపొందుతున్న చిత్రపతి తోబాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు.. రాజమౌళి బ్లాక్‌బస్టర్ చత్రపతికి రీమేక్‌గా అదే టైటిల్‌తోఈచిత్రాన్ని హిందీలోతెరకెక్కించారు.. ఈనెల 12న ఈచిత్రం విడుదల కానుంది. తాజాగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు వివి వినాయక్ మాట్లాడారు.. మంచి కథను అందించిన విజయేంద్ర ప్రసాద్‌గారికి కృతజ్ఞతలు అన్నారు.



రాజమౌళిగారు చత్రపతిని అద్భుతంగా తీశారన్నారు.. వారు చేసిన దాన్ని పాడుచేయకుండా ఐకానిక్ సీన్స్ షాట్‌స ఏమీ మార్చకుండా చాలా జాగ్రత్తగా చేశామన్నారు. ఏదన్నాచిన్నమార్పు ఉన్నా ప్రసాద్‌గారితో మాట్లాడి చాలాజాగ్రత్తగా చేశామని తెలిపారు.. సాయి సినిమాలన్నీ నార్త్‌లో బాగా ఆడాయని, ఆ నమ్మకంతో పెన్‌స్టూడియోస గడా గారు ఈసినిమా చేశారన్నారు.. బెల్లంకొండ సురేష్‌గారు మాకు బ్యాన్‌బోన్ అన్నారు.. ఈచిత్రంతో సాయిచాలా పెద్ద హీరోగా హిందీలోనిల బడతాడని అన్నారు. కార్యక్రమంలో బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ, అరవై కోట్లుతో పెన్ స్టూడియోస్ లాంటి నిర్మాణ సంస్థ మా అబ్బాయితో సినిమా చేయటం తండ్రిగా నేను ఎంతో గర్వపడే విషయం అన్నారు. నార్త్‌లో చాలా అద్భుతంగా ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. కచ్చితంగా అందరూ ఎంజాయ్ చేస్తారని అన్నారు.

# మందారంతో హెయిర్ ప్యాక్స్



జుట్టు ఆరోగ్యం కోసం కొబ్బరినూనె వాడుతుంటాం. అయితే మందార పూలతో చేసే ప్యాక్‌లు కురుల్ని బలంగా చేస్తాయి. వారానికోసారి అయినా, జుట్టు కోసం మనకు అందుబాటులో ఉండే మందారాలతో హెయిర్ ప్యాక్స్ తయారుచేసుకోవచ్చు. మందారం ప్యాక్స్‌తో జుట్టు మరింత ఆరోగ్యకరంగా ఉంటుంది.

- సూర్యకాంతిలో ఎండబెట్టిన పది మందారం పూలను తీసుకోవాలి. కొంచెం కొబ్బరి నూనెను గోరు వెచ్చగా వేడి చేసి అందులో పూలను వేయాలి. వీటికి మెంతులు జతచేసి మిక్స్ చేయాలి. రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయాన్నే ఇందులోకి రెండు టేబుల్ స్పూన్ల ఆయుదం నూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కదుళ్లకు తగిలేట్లు పట్టించాలి దీనివల్ల జుట్టు పెరుగుతుంది.
- రెండు మందారాలు, ఏడు మందారం ఆకులను గ్రైండ్ చేసుకోవాలి. ఆ పేస్ట్‌లోకి గోరు వెచ్చగా కాచిన మూడు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేయాలి. దీనికి మూడు టేబుల్‌స్పూన్ల ఉసిరిపొడిని జతచేయాలి. ఈ మిశ్రమాన్ని పట్టిస్తే జుట్టు మృదువుగా తయారవుతుంది. జుట్టులో ఇన్‌ఫెక్షన్స్, చుండ్రు ఉన్నా తొలగిపోతాయి
- టేబుల్ స్పూన్ మెంతుల్ని మంచి నీళ్లలో నానబెట్టాలి. ఉదయాన్నే ల ేచాక పది మందారం పూలతో కలిపి మెంతులనూ పేస్ట్‌చేయాలి అందులోకి అరకప్పు మజ్జిగ వేసి ఆ పేస్ట్‌ను జుట్టుకు పట్టించుకుంటే. జుట్టురాలే సమస్య తగ్గిపోతుంది.
- పదిహేను మందార పూలను పేస్ట్ చేసి అందులోకి అరకప్పు గోరింటాకు పొడి, కాసింత పెరుగు కలపాలి. ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించాలి. ఇలా చేయడం వల్ల తెల్ల వెంట్రుకలు రాకుండా నివారించొచ్చు. ❑

# మహిళలు వ్యాపారంలో రాణించాలంటే..

ఇంటి అలంకరణ వస్తువులంటే మన కంటికి ఇంపుగా కనిపించడమే కాదు.. ఇంటికీ సరికొత్త హంగులద్దాలి.. అలాంటి ఇంటీరియర్స్‌కి హస్తకళలతో హంగులద్ది ఎంతోమంది వినియోగదారుల్ని ఆకట్టుకుంటున్నారు కోల్‌కతాకు చెందిన అదితి మురర్కా. ప్రయాణాలంటే మక్కువ చూపే ఆమె. తాను వెళ్లిన ప్రదేశానికి చెందిన ప్రత్యేకతను ఇట్టే పసిగడతారు. ఆసియా వ్యాప్తంగా వివిధ దేశాల్లో పర్యటించిన ఆమె.. అక్కడి హస్తకళా నైపుణ్యాలకు ముగ్ధులయ్యారు. ఈ ఆలోచనతోనే ఈశాన్య రాష్ట్రాల్లోని హస్తకళలకు ఇంటీరియర్స్ రూపంలో జీవం పోస్తున్నారామె. కిచెన్ నుంచి డైనింగ్ దాకా.. ఫర్నిషింగ్ నుంచి హోమ్ ఆక్సెసరీస్ దాకా తన క్రియేటివిటీకి పదునుపెడుతూ, హస్తకళా నైపుణ్యాలను జత చేస్తూ ఆకర్షణీయమైన ఇంటీరియర్ ఉత్పత్తుల్ని తయారుచేస్తోంది. మహిళలు వ్యాపారంలో రాణించాలి అంటున్న అధితి వ్యాపార ప్రయాణం గురించి తెలుసుకుందాం..

కోల్‌కతాకు చెందిన అదితి.. వృత్తిరీత్యా తన భర్తతో కలిసి సింగపూర్‌లో స్థిరపడ్డారు. ఆమెకు ప్రయాణాలంటే మక్కువ. ఈ క్రమంలో ఉద్యోగం నుంచి విరామం దొరికిన ప్రతిసారీ తన భర్తతో కలిసి కంబోడియా, వియత్నాం, ఇండోనేషియా, మలేషియా, థాయ్‌ల్యాండ్, ఫిలిప్పీన్స్.. వంటి దేశాల్ని సందర్శించేవారామె.

**ఆ కళల స్ఫూర్తితో..** చాలామంది ప్రయాణాలంటే సరదా కోసమే చేస్తుంటారు. కానీ అదితికి తాను వెళ్లిన చోట్లలో ఉన్న ప్రత్యేకతల్ని పసిగట్టడం అలవాటు. ఈ క్రమంలోనే తాను పర్యటించిన ప్రాంతాల్లో ఉన్న ప్రత్యేకమైన హస్తకళలు క్రాఫ్ట్స్.. వంటి చేతి వృత్తులు ఆమెను ఆకట్టుకున్నాయి. ఇవి చూసినప్పుడు ఈశాన్య రాష్ట్రాల్లోని చేతి వృత్తి నైపుణ్యాలే తన మదిలో మెదిలాయని చెబుతోందామె. 'నేను సింగపూర్‌లో ఓ ఫ్యాషన్ సంస్థతో కలిసి పనిచేస్తున్నప్పుడు..



అక్కడి హస్తకళా నైపుణ్యాల గురించి నాకు పూర్తి అవగాహన ఏర్పడింది. అయితే నాకు ఇంటీరియర్ వ్యాపారం ప్రారంభించాలన్న ఆలోచన ఎప్పట్నుంచో ఉంది. దీనికి ఈశాన్య రాష్ట్రాల్లోని హస్తకళల్ని జోడిస్తే ఎక్కువమంది వినియోగదారుల్ని ఆకట్టుకోవచ్చనిపించింది. ఆ ఆలోచనే 2019లో 'నెస్టేషియా' అనే సంస్థకు బీజం వేసింది. నా భర్త అనురాగ్‌తో కలిసి అదే ఏడాది నా వెంచర్‌ని ప్రారంభించా.. అంటూ చెప్పుకొచ్చింది అదితి.



**పదివేలకు పైగానే..** ఇంటి అలంకరణలో భాగంగా తాము తయారుచేసే ప్రతి వస్తువూ ఇంటికి ప్రత్యేకంగా మార్చేయాలన్న లక్ష్యం తోనే రూపొందిస్తున్నాంటున్నారు అదితి. 'మేక్ హోమ్ స్పెషల్ అనేది మా సంస్థ నినాదం. అంటే. మేం తయారుచేసే ప్రతి వస్తువూ ఇంటికి ప్రత్యేకంగా మార్చేయాలనేది దీని వెనకున్న ముఖ్యోద్దేశం. ఈ క్రమంలో డైనింగ్, కిచెన్, డెకార్ పీసెస్, ఫర్నిషింగ్ వస్తువులు బాత్‌రూమ్ యాక్సెసరీస్ వంటివి తొలుత అందుబాటులోకి తీసుకొచ్చాం. ఇందులో భాగంగా ఆయా వస్తువులపై హ్యాండ్‌ప్రింటెడ్, హ్యాండ్ క్రాఫ్ట్స్ డిజైన్స్‌తో హంగులద్దాం. ఇక వీటితో పాటు సోఫా-బెడ్‌కు అందాన్నిచ్చే కుషన్స్, రగ్గులు.. వంటివివిభిన్న హ్యాండ్ వర్క్, ఎంబ్రాయిడరీ, బొహో స్టైల్స్‌తో డిజైన్ చేసినవి. చేనేత-జ్యూట్.. వంటి మెటీరియల్‌తో తయారుచేసినవి మా వద్ద లభ్యమవుతున్నాయి. ఇక సంస్థను విస్తరించే క్రమంలో ఇలాంటి ఇంటీరియర్స్‌తో పాటు ఫ్యాషనబుల్ బ్యాగ్స్, బ్యూటీ యాక్సెసరీస్, గిఫ్ట్ బాక్సులు, ఇతర స్టేషనరీ ఐటమ్స్‌ని కూడా మా సంస్థలో భాగం చేశాం. ఇలా ఇప్పటివరకు సుమారు పది వేలకు పైగా విభిన్నమైన, ప్రత్యేకమైన అలంకరణ వస్తువుల్ని, ఇతర యాక్సెసరీస్‌ని అందుబాటులోకి తీసుకొచ్చాం. అలాగే వినియోగదారుల అభిరుచుల్ని బట్టి ఆయా ఇంటి అలంకరణ వస్తువుల్ని తయారుచేస్తున్నా. అంటున్నారీ బిజినెస్ ఉమెన్.



**తయారీ నుంచి ప్యాకింగ్ దాకా ...** తమ అలంకరణ వస్తువులతో ఆకట్టుకోవడమే కాదు.. వాటి తయారీ నుంచి ప్యాకింగ్ దాకా.. ప్రతి దశలోనూ పర్యావరణహితమైన ముడి సరుకుల్నే వాడుతున్నామంటున్నారు అదితి. వీటి తయారీలో ఉపయోగించే ముడి పదార్థాలన్నీ స్థానికంగా దొరికే సహజసిద్ధమైన మెటీరియల్‌నే ఎంచుకుంటున్నాం. అలాగే ప్యాకింగ్ విషయంలోనూ సహజ సూత్రాన్నే పాటిస్తున్నాం. ఈ క్రమంలో కాటన్-కార్డ్‌బోర్డ్ తుక్కు రీసైక్లింగ్ చేసి తయారుచేసిన బాక్సుల్లో.. ఉత్పత్తుల్ని ఆకర్షణీయంగా ప్యాక్ చేసి వినియోగదారులకు అందిస్తున్నాం. ఇక ఆయా చేతి వృత్తి కళాకారులకు సమకాలీన డిజైన్లు. అంశాల్లో నైపుణ్యాలు పెంచడానికి మా బృందం ప్రత్యేక శిక్షణ తరగతులు సైతం నిర్వహిస్తోంది. అంటోన్న ఈ బిజినెస్ లేడీ.. మహిళలు వ్యాపారంలో రాణించాలంటే తమలో ఉన్న భయాల్ని సందేహాల్ని తరిమేయాలంటున్నారు. ❑

# రాజీనామా చేసేముందు జాగ్రత్తలు..

చేసుకోబోయే వారికి నచ్చలేదనో.. కుటుంబం, ఆఫీసు రెండు బాధ్యతలతో సతమతమవుతున్నామనో, పిల్లలను చూసుకోవాలనో.. సాధారణంగా మనం ఉద్యోగాలకు దూరమవుతుంటాం. కారణమేదైనా.. రాజీనామా చేసేముందు ఈ అంశాలను మాత్రం ఓ సారి పరిశీలించుకోండి.

- రాజీనామాకు కారణం.. భర్తకు నచ్చపోవడం అనుకుందాం. మరి అప్పటి దాకా చదివిన చదువు, కెరియర్, సాధించిన నైపుణ్యాలు.. అన్నీ పక్కన పెట్టేయడం సబబేనా అని ఆలోచించుకోండి. ఉద్యోగమంటే అన్నిసార్లూ సంపాదన కోసమే కాదు. మీకంటూ లక్ష్యాలుంటే వాటిని వివరంగా చెప్పండి. ఏమో! మీ అభిప్రాయం విన్నాక వాళ్లే మనసు మార్చుకోవచ్చు. పిల్లల విషయంలోనూ ప్రత్యామ్నాయాలు దొరుకుతాయేమో ఆలోచించండి.
- ఆఫీసు వాతావరణం నచ్చకా ఈ నిర్ణయం తీసుకునేవారు చాలామందికి అదే కారణమైతే. వేరే ఉద్యోగం చూసుకున్నాకే రాజీనామా గురించి ఆలోచించండి. ఇక్కడ మీరు గుర్తించాల్సిన విషయమేమిటంటే. వేరే చోటా ఇలాంటి పరిస్థితి ఉండొచ్చు. అప్పుడే చేస్తారు? కాబట్టి, పైవాళ్ల ద్వారానో, హెచ్‌ఆర్ విభాగం ద్వారానో సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నించండి. అప్పటికీ ఫలితం లేకపోతే ఉద్యోగం వదలడం గురించి ఆలోచించండి. ప్రయత్నం మాత్రం తప్పనిసరి.
- ఇక కొనసాగే ప్రసక్తే లేదు అంటారా! మరి తర్వాతేంటి? ఆలోచించుకున్నారా! అప్పటిదాకా వృత్తిపనితో నిండిపోయే సమయం మిగిలిపోతుంది. కొద్దిరోజులు విశ్రాంతి తీసుకున్నా. తర్వాత ఏమీ తోయకపోవచ్చు. పైగా నెలనెలా కొంత డబ్బు చేతికొస్తుంది. అది రాకపోయినా ఫర్లేదా అన్నదీ ఆలోచించుకోవాలి.
- ఉద్యోగమున్నప్పుడు మీకంటూ డబ్బులుంటాయి. ఇంట్లో వాళ్లకి ఇచ్చినా.. సరదా ఖర్చులు చేసుకున్నా అడ్డు ఉండకపోవచ్చు. కానీ ఆపై అది కొనసాగకపోవచ్చు. ఇంకా.. తర్వాత తిరిగి మీరు చేరాలనుకున్నా.. అప్పుడు అవకాశం దొరక్కపోవచ్చు. కాబట్టి, మీ పైవాళ్లు ముఖ్యంగా మిమ్మల్ని అర్థం చేసుకుంటారన్న వాళ్లతో మాట్లాడండి. పరిష్కారం దొరకొచ్చు. ఒక్కోసారి వాళ్లే ప్రత్యామ్నాయ మార్గాలూ సూచించొచ్చు. వీలైతే దీర్ఘకాలిక సెలవు తీసుకోండి. ప్రశాంతంగా ఆలోచించి ఆపైనా అలాగే అనిపిస్తేనే.. అప్పుడు రాజీనామా పత్రం ఇవ్వండి. ❑





## చెలి చిట్కా

ప్లాస్టిక్ వస్తువులకు అంటిన నూనె మరకలు వదలాలంటే వంటసోడాలో నీళ్లు కలిపి ఆ మిశ్రమంతో రుద్ది కడిగితే సరి. ❑

# వేసవిలో శక్తినిచ్చే పానీయాలు

మండే ఎండల నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి బోలెడు సహజ సిద్ధమార్గాలున్నాయి. అందులో ఒకటి చల్లటి పానీయాలు తీసుకోవడం. ఇవి దాహార్తి తీర్చడంతో పాటు శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూస్తాయి. అందరికీ అందు బాటులో ఉంటే ఆ రసాలు/పానీయాలు ఏంటో చూద్దామా..



## ఆమ్ పన్నా...

**మామిడికాయను** ఉడికించి ఆ రసంలో చల్లటి నీళ్లను కలిపి కాస్తంత జీలకర్ర పొడి, ఉప్పు వేసి దీన్ని తయారు చేసుకోవాలి. ఇది శరీరానికి చలువ చేస్తుంది. కావాలనుకుంటే చక్కెర వేసుకోవచ్చు. దీంట్లో బోలెడు ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని అందిస్తాయి.

## వెలగపండు జ్యూస్..

**ఈ పండు** గుజ్జులో విత్తనాలను తీసేయాలి. ఇందులో చల్లని నీళ్లు పోసి చేత్తో రసం తీయాలి లేదా మిక్సీ పట్టాలి. ఈ రసాన్ని వడకట్టుకోవాలి. ఇప్పుడు మరికొన్ని నీళ్లు కలిపి చిక్కటి ద్రవంలా చేసుకోవాలి. కావాలనుకుంటే చక్కెర వేసుకోవచ్చు. ఎందుకంటే ఇది సహజంగానే తియ్యగా ఉంటుంది. ఇప్పుడు దీన్ని ఓ పెద్ద పాత్రలో పోసి, ఐసు ముక్కలు, పుదీనా ఆకులు వేసి మరికొన్ని నీళ్లు కలిపి గ్లాసుల్లో పోసి సర్వ్ చేసుకుంటే తియ్యతియ్యటి పోషకాల వెలగపండు జ్యూస్ రెడీ. పండు అందుబాటులో లేకపోతే దీని సిరప్ బజారులో దొరుకుతుంది. ఈ సిరప్‌ను చల్లని నీళ్లలో తీసుకుంటే చాలు.





ఇది శరీరానికి చాలా మేలు చేస్తుంది. వీటతోపాటు నిమ్మరసం నీళ్ల, కొబ్బరినీళ్ల, ఓఆర్‌ఎస్ ద్రావణం.. ఇవీ మేలు చేసేవే.

## సత్తు డ్రింక్..

ఇదొక చల్లటి సంపూర్ణ పానీయం. దీంట్లో ప్రొటీన్లు, క్యాల్షియం, ఐరన్ దండిగా ఉంటాయి. రోజూ ఈ పానీయాన్ని తాగితే ఉత్సాహంగా ఉంటారు. వేయించిన శనగల పిండినే సత్తుగా పిలుస్తాయి. గ్లాసు నీటిలో రెండు చెంచాల సత్తు పిండి, చెంచా చక్కెర, రెండు చిటికెల జీలకర్ర పొడి వేసి, కొద్దిగా నిమ్మరసం పిండి, తగినన్ని నీళ్లు పోసి బాగా కలపాలి. అంతే సత్తు డ్రింక్ సిద్ధం. దీంట్లో పుదీనా ఆకులు వేసి తాగితే ఆహా అనకుండా ఉండలేరు. దీన్ని తీపిగా కాకుండా ఉప్పు వేసి కూడా చేసుకోవచ్చు. అధిక వేడిమి నుంచి ఈ జ్యూస్ చల్లదనాన్ని అందిస్తుంది. తాగితే రోజంతా శరీరం తాజాగా ఉంటుంది. ఇది ఆకలిని కూడా కలిగిస్తుంది.



**మజ్జిగ..** దీంట్లో ప్రొటీన్లు, క్యాల్షియం, విటమిన్ బి12 మెండుగా ఉంటాయి. కప్పు పెరుగులో రెండు కప్పుల నీళ్లు పోసి తగినంత జీలకర్ర పొడి, నల్లుప్పు, చిటికెడు ఉప్పు వేసి బాగా గిలక్కొట్టి తాగితే సరి. రుచికరమైన మజ్జిగ సిద్ధం. దీని నతచూతాగుతూ ఉంటే శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. శక్తి కోల్పోకుండా ఉంటారు. ❑

# ఎండల్లో మెరిసే..

ఎండలు బాగా పెరిగి పోయాయి కదా! బయటకు వెళ్లొచ్చా మంటే వేడిక చర్మం నల్లబడటం, మెరుపును కోల్పోవడం, చెమట కారణంగా అలర్జీలు.. ఎన్ని సమస్యలో! ఈ పూతలను వేయండి.. వాటి నుంచి తప్పించుకోవచ్చు.

- రెండు చెంచాల చొప్పున గులాబీ రేకల పొడి, గంధం తీసుకొని, వాటికి తగినన్ని రోజ్‌వాటర్, పావు స్పూను తేనె, చిటికెడు పసుపు చేర్చాలి. వీటిని బాగా కలిపి ముఖానికి మెడకీ పట్టించి, 15 నిమిషాలయ్యాక కడిగేయండి. ముఖం చక్కగా, మృదువుగా తయారవుతుంది.



- రెండు స్పూన్ల బియ్యప్పిండికి స్పూను తేనె, తగినన్ని పాలు కలిపి కడిగిన ముఖానికి రాయాలి. ఆరాక కొద్దికొద్దిగా తడిచేసుకుంటూ ముఖాన్ని రుద్ది కడిగేస్తే సరి. మృతకణాలు తొలగడంతోపాటు ఎండ వేడికి నల్లబడిన చర్మం తిరిగి కాంతులీనుతుంది.
- చల్లారిన గ్రీన్‌టీ రెండు స్పూన్లు, టేబుల్ స్పూను చొప్పున పాలు, కోకో పౌడర్ తీసుకుని బాగా కలపాలి. దీన్ని ముఖానికి పట్టించి 15 నిమిషాలు ఉంచి కడిగేయాలి. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మానికి పోషణనివ్వడంతోపాటు దద్దుర్లు, కమలడం వంటి వాటినీ దూరం చేస్తాయి. ❑

# మహా సరస్వతి

దేవీ నవరాత్రులలో మూలానక్షత్రం రోజున మహాసరస్వతీని అర్చించడం శాస్త్రీయ సంప్రదాయం. బ్రహ్మను గూర్చి తపస్సు చేసి వరాలను పొందిన శుంభనిశుంభులు ఇంద్రుడిని, దిక్పాలకులను పరాజితులను చేయడం, దేవతలు అమ్మవారిని శరణువేడడం, ఆదిశక్తి మహాసరస్వతిగా అవతరించి ఆ రాక్షసులను వధించడం దేవీ సప్తశతి ఉత్తర చరిత్రలో కనిపిస్తుంది. శుంభ నిశుంభులు రజస్తమోగుణాలకు, అహంకార మమకారాలకు ప్రతీకలు, అసురీభావాన్ని అణిచివేసే ప్రయోజ నానికై సత్వగుణ ప్రధానంగా మహా సరస్వతి అవతరించింది. అంతటా ఉన్నది ఒక్కటే. అదే అనేకంగా మారింది. ఏ ప్రయోజనాన్ని ఆశించి సాధకులు ధ్యాని స్తారో తదనుగుణమైన రూపంలో ఆది శక్తి అవతరిస్తుంది. ఇక్కడ శుంభని శుంభుల దౌర్జన్యాలను నిలువరించా ల్సి ందిగా దేవతలు ధ్యానించడం వల్ల అమ్మవారు మహా సరస్వతి రూపంలో దర్శనమిచ్చింది. ఇది దేవతల అందరి సమష్టి ఆశయం. అందుకే ఆమె సమష్టి దైవతత్వంగా చెప్పబడింది. ఈ సమష్టి తత్వాన్నే అపరాజితగా చెబుతారు. చంచలత, అభద్రతాభావన మనస్సు స్వభావం. వాటిని అహం కార మమ కారాలు ఆక్రమిం చాయి. బుద్ధి ప్రబోధనతో చాంచ ల్యాన్ని, రాక్షసత్వాన్ని అధిగమించడం సాధనాలక్ష్యం. ఆ లక్ష్యం వైపు నడిపిం చేది మహాసరస్వతీ ఉపాసన. ఆత్మావలోకం, చింతనాపరత, ధ్యానం వీటివల్ల అమ్మ సమగ్రతత్వాన్ని దర్శించడం సాధ్యపడుతుంది. భద్రలోకం నుండి భవ్యలోకం వరకు సాగే సాధకుని ప్రస్థానంలో మహాసరస్వతి ఆరాధన మంగళప్రదమైన ఆలోచనలను జాగృతం చేసి, బుద్ధిని ప్రచోదన చేస్తుంది. మహాసరస్వతి కృపాకటాక్షాలు పొందిన వారు ఋషులు, బ్రహ్మజ్ఞానులు అవుతారు అంటుంది మేధాసూక్తం. ❑



ఆధ్యాత్మికం

# చాడీలు ప్రోత్సహించొద్దు..

కొంతమంది పిల్లలు తోటి పిల్లలపై చాడీలు చెబుతారు. ఇంట్లో వాళ్లపైనా ఫిర్యాదులే. ఈ అలవాటు చిన్నప్పుడే దూరం చేయాలంటున్నారు మానసి క నిపుణులు. దీన్ని ఖండిచకపోతే అందరినీ విమర్శించడమే అలవరుచుకుం టారు.

**అక్క కొడుతోందంటూ..** తోబుట్టువులు తాము కోరిన బొమ్మలు ఇవ్వకపోతే తల్లికి ఫిర్యాదు చేస్తారు. మరికొందరు ఏకం అక్క కొడుతోందంటూ అబద్ధం చెబుతారు. అప్పుడే తల్లి తమను సమర్థిస్తుందని నమ్ముతారు. చిన్నవాడుకదా అంటూ..చాడీలు చెబుతున్న వారికి పెద్దవాల్లు మద్దతిస్తే దాన్నే పిల్లలు కొనసాగిస్తారు. ఈ అలవాటును ప్రోత్సహించకుండా విషయాన్ని గుర్తించి, అబద్ధం చెప్పిన చిన్నారులకు అది తప్పు అని వివరించాలి. ఇద్దరూ కలిసి ఆడుకోవాలని చెప్పాలి. క్రమేపీ పిల్లలు తోబుట్టువులను ప్రేమిస్తారు.



**సమస్య ఉంటే..** పిల్లలు ఆడుకుంటున్నప్పుడు చిన్నచిన్న గొడవలొస్తుంటాయి. గోరంతది కొండంతగా మార్చి వాల్లు పెద్ద వాళ్లకు చెబుతుంటారు. దాన్ని పూర్తిగా ఆలకించాలి. లేదంటే తాము చెప్పింది వినడం లేదనే ఒత్తిడికి గురవుతారు. ముందుగా సమస్యను గుర్తించాలి. దాన్ని పరిష్కరించుకోవడం ఎలాగో నేర్పాలి. ఇది ఫిర్యాదులను తగ్గించుకోవడమే కాకుండా, పరిష్కరించుకోవడం కూడా నేర్పుతుంది.

**విమర్శ..** అమ్మానాన్నలు, చుట్టుపక్కల వారి నుంచి పిల్లలు ఫిర్యాదులు చెపపడం నేర్చుకుంటారు. ఇట్లో ప్రతి చిన్న విషయానికీ ఫిర్యాదులు చేసుకోవడం, లేదా బయటి వరిని నిత్యం విమర్శిస్తూ మాట్లాడుకోవడం వింటే, తామూ అలానే ప్రవర్తించడానికి ప్రయత్నిస్తారు. అందుకే పిల్లలెదుట పెద్దవాళ్ల ప్రవర్తన హుందాగా ఉండాలి. అప్పుడే చిన్నారులూ. మంచి వ్యక్తులుగా ఎదుగుతారు. ఎందుటి వారిని విమర్శనాత్మక దృష్టితో చూడకుండా సానుకూలంగా ఆలోచించడం నేర్పాలి. ❑

# కొలెస్ట్రాల్ అదుపులో..

పుట్ట గొడు గుల్లో కెలోరీలు, పిండి, కొవ్వు పదార్థాలు తక్కువ. ఇందులో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇవి కొలెస్ట్రాల్ స్థాయులు అదుపులో ఉంచి గుండెని ఆరోగ్యంగా ఉంచు తాయి. బరువు తాగ్గాలనుకునే వారు వీటిని తినడం మంచిది.

- మష్రూమ్స్‌లో విటమిన్- సి అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని హాని కలిగించే ఫ్రీ రాడి కల్స్‌ను తొలగించడంలో సహాయ పడు తుంది. వీటిని తినడం వల్ల మధుమేహం మచ్చే ముప్పు తక్కువగా ఉంటుంది.
- పొటాషియం, మెగ్నీయం ఖనిజాలు పుట్ట గొడుగు ల్లో ఎక్కువగా ఉం టాయి. ఇవి రక్తపోటును క్రమబద్ధీకరించి, ఎముకలు బలంగా మారడానికి ఉపయోగపడతాయి.
- ఇందులో సెలీ నియం సమృద్ధిగా ఉండడం వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది. అంతేకాకుండా ఇదిథైరాయిడ్ గ్రంథి పనితీరునూ మెరుగుపరుస్తుంది.
- పుట్టగొడుగుల్లోని కాపర్ ఎర్ర రక్తకణాలు పెరగడానికి తోడ్పడుతుంది. రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చూస్తుంది.





# డీహైడ్రేషన్‌తో దినేష్‌కార్తీక్‌కు అస్వస్థత

**బెంగళూరు:** ముంబయి ఇండియన్స్ చేతిలో ఓటమి చవిచూసిన ఆర్సీబీజట్టుకు మరోషాక్ తగిలింది. ఆ జట్టులో ఫినిషర్ దినేష్‌కార్తీక్ అనారోగ్యం పాలయ్యాడు. ఐపిఎల్ మొదలైనప్పటినుంచి డికె అంతగా ఫామ్‌లో లేడు. అయితే గత రెండుమ్యాచ్‌ల్లో కొంత టచ్‌లోకి వచ్చినట్లు కనిపించాడు. ముంబయితో మ్యాచ్‌లో మంచి ఇన్నింగ్స్ ఆడాడు.18 బంతుల్లోనే 30 పరుగులుచేసిన డీకే ఆర్సీబీ 199 పరుగులుచేయడంలో కీలకపాత్రపోసించాడు.

ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో ఔట్ అయి పెవిలియన్‌వెళ్లేసమయంలో డీకే తడబడ్డాడు. కిందకు వంగిపోయి ఇబ్బందిపడుతూ మైదానం వీడాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ ఆడలేదు. దీనితో అనూజ్‌రావత్ కీపింగ్‌చేసాడు. డీకే అనారోగ్యంపై ఫ్యాన్స్ కూడా కలత చెందారు. ఆర్సీబీ కోచ్ సంజయ్ బంగర్ స్పందిస్తూ బ్యాటింగ్‌చేస్తున్నపుడు డీకే డీహైడ్రేషన్‌కు గురయ్యాడని చెప్పాడు. ఆకారణంగానే ఆతడు అనారోగ్యం పాలయ్యాడని, క్రీజును వీడే క్రమంలో వాంతులు కూడా చేసుకున్నాడని వచ్చే మ్యాచ్‌సమయానికి ఆతడు రికవరీ అవుతాడనే భావిస్తున్నట్లు బంగార్ తెలిపాడు. మధ్యలో మూడునాలుగురోజుల గ్యాప్ ఉన్నందున మందులువాడి రికవరీ కాగలడని కోచ్ తెలిపాడు.

ఈసందర్భంగా సంజయ్ మాట్లాడుతూ యువ బ్యాటర్లు అవకాశాలు వినియోగించుకోవడం లేదన్నాడు. అనూజ్‌రావత్, షాబాజ్ అహ్మద్ వంటివారికి ఛాన్స్ ఇచ్చినా వాటిలో సక్సెస్ కాలేకపోతున్నారన్నాడు. వీరు రింకూసింగ్‌ను ఉదాహరణగా తీసుకోవాలని చెప్పాడు.

# వన్డే ప్రపంచకప్‌లో ఆసీస్‌తోనే భారత్‌పోరు!



## అక్టోబరు 5 నుంచి నవంబరు 18 వరకూ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా జరుగనున్న వన్డేప్రపంచకప్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూలును బిసిసిఐ రూపొందించింది. ఐపిఎల్ 2023 సీజన్‌ముగిసిన వెంటనే ఈషెడ్యూలును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్‌లమధ్య అహ్మదాబాద్‌లోనే నరేంద్రమోడీ స్టేడియం వేదికగా తొలిమ్యాచ్‌జరుగుతుంది. అక్టోబరు ఐదున ఈ మ్యాచ్‌తో వన్డేప్రపంచకప్‌కు శ్రీకారం జరుగుతుంది. నవంబరు 18న అహ్మదాబాద్ వేదికగానే ఫైనల్‌మ్యాచ్‌జరుగుతుంది.ఇక భారత్ తన తొలిమ్యాచ్‌ను చెన్నైలోని చేపాక్ వేదికగా ఐదుసార్లు ఛాంపియన్ ఆస్ట్రేలి యాతో తలపడుతుంది. 13వ ఎడిషన్ వన్డే కప్‌లో మొత్తం 10 జట్లు పోటీపడతాయి. ఆసీస్‌తో తొలి పోరు అనంతరం భారత్ అక్టోబరు 15న పాకిస్థా న్‌తో తలపడుతుంది. మొత్తం పది స్టేడియంలను సిద్ధంచేసింది. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ధర్మశాల, ముంబై, మొహాలి, రాజ్‌కోట్, గౌహతి, రాయ్‌పూర్, హైదరాబాద్‌మైదానాలు ప్రపంచకప్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక వన్డేకప్ కోసం భారత్ వచ్చేందుకు పాకిస్థాన్‌సైతం అంగీకరించింది. మొత్తం పదిజట్ల మధ్య 48 మ్యాచ్‌లు జరుగుతాయి. ఎనిమిది జట్లు ఇప్పటికే మెగా టోర్నీకి అర్హత సాధించాయి. భారత్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్ మెగా టోర్నీకి నేరుగా అర్హత సాధించగా మరోరెండుజట్లు క్వాలిఫయర్స్ ఆడి టోర్నీకి అర్హత సాధిస్తాయి. వెస్టిండీస్, శ్రీలంక, నేపాల్, యుఎఇ, ఐర్లాండ్, జింబాబ్వే, నెదర్లాండ్స్, ఒమన్, స్కాట్లాం డ్‌ల మధ్య ప్రపంచకప్ క్వాలిఫయర్స్ జరుగుతాయి.



# ఆస్కార్ విజేతలతో ధోనీ

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసులో పోటాపోటీగా ఆడుతు ఫైనల్ కప్పుకొట్టే లక్ష్యంతో ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ జట్టుకెప్టెన్ బుధవారం ఆస్కార్ విజేతలను కలుసుకున్నారు.డాక్యుమెంటరీ విభాగంలో ఎలిఫెంట్ విష్పరర్స్ చిత్రంలో కనిపించిన బొమన్, బెల్లీలతోపాటు దర్శకురాలు కార్తికి గోన్సాల్వెస్‌ను దోనీ ప్రత్యేకించి కలుసుకుని ఆస్కార్ పురస్కారం లభించడం పట్ల వారిని అభినందించారు.ఈ సందర్భంగా ధోనీ జెర్సీ నెంబరు ఏడుతోను, వారి ప్రత్యేక పేర్లను ముద్రించి ఉన్న జెర్సీలను వారికి బహూకరించారు. చెన్నై సూపర్‌కింగ్స్ యాజమాన్య ప్రతినిధులు ధోనీని వీరికి పరిచయం చేసారు. విశిష్టసేవలకు పురస్కారం లభించిందని ఈసందర్భంగా ధోనీ వారిని అభినందించారు. అత్యంత అరుదైన వ్యక్తులను కలుసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. వారితో ధోనీ దిగిన ఫోటోలను సిఎస్కే తన అధికారిక ట్విట్టర్‌లో షేర్‌చేసింది.

# కోహ్లీతో ఘర్షణను మళ్లీ రాజేస్తున్న హాక్!

### సోషల్‌మీడియాలో వెక్కిరిస్తూ పోస్టు

**ముంబయి:** ఆర్సీబీ, లక్నోజట్లమధ్య జరిగిన వివాదం మళ్లీ రాజుకుంది. ఆర్సీబీ స్టార్‌ప్లేయర్ విరాట్‌కోహ్లీ, లక్నోజట్టు ఆటగాడు నవీన్ ఉల్‌హక్, మెంటార్ గంభీర్‌మధ్య తలెత్తిన ఘర్షణ తెలిసిందే. కోహ్లీమరిచిపోయినా ఆఫ్ఘన్ ఆటగాడు లక్నో జట్టు ప్లేయర్ నవీన్ ఉల్‌హక్ మాత్రం వదిలేలాలేడు. ఈనెల 1వ తేదీనుంచి వివాదం రాజుకుంటూనే ఉంది. వాంఖడే మైదానంలో ముంబయి బెంగళూరు జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లోనాలుగు బంతులు ఎదుర్కొన్న విరాట్‌కోహ్లీ ఒక్క పరుగు మాత్రమేచేసి క్యాచ్‌ఔట్ అయ్యాడు. ఆసమయంలో నవీన్ ఉల్‌హక్ సోషల్‌మీడియాలో విరాట్‌నుద్దేశించి పరోక్షంగా పోస్టుపెట్టాడు. తన ఇన్‌స్టాలో ఒకఫోటోను స్టోరీగా పెట్టాడు. ముంబయి, బెంగళూరు, మ్యాచ్‌ను తాను టివిలోచూస్తున్న దృశ్యాన్ని ఇన్‌స్టాలో పెట్టిన నవీన్ ఉల్‌హక్ స్వీట్ మ్యాంగోస్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ముంబయి ఇండియన్స్ గెలుపునకు చేరువైనపుడు కూడా నవీన్ ఉల్‌హక్ మరోపోస్టుపెట్టాడు.రౌండ్‌నబర్‌టీ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ఈపోస్టులతో హక్ ఆర్సీబీకి, కోహ్లీకి కౌంటర్ ఇచ్చాడని ఫ్యాన్స్ భావిస్తున్నాడు. ఈ వివాదాన్ని మళ్లీ నవీన్ రాజేస్తున్నట్లు చెపుతున్నారు. అనవసరంగా రెచ్చగొట్టవద్దని కెరీర్‌లో తీవ్రంగా నష్టపోతావంటూ కోహ్లీఫ్యాన్స్ సోషల్‌మీడియాలో నవీన్‌ను హెచ్చరిస్తున్నారు.



# రోహిత్ ఔట్ పట్ల అంపైర్ల తప్పిదం!

**ముంబయి:** ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి కెప్టెన్ రోహిత్‌శర్మ పరుగులు చేయనప్పటికీ తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. రోహిత్ ఔట్‌పై ఫీల్డ్ అంపైర్లు తీసుకుంటున్న నిర్ణయాలే అందుకు కారణం. గతనెల 30న రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్‌శర్మ బౌల్డ్ అయిన తీరు వార్తల్లోకివచ్చింది. సందీప్‌శర్మ వేసిన బంతి వికెట్లకు తాకిందని అంపైర్ ఔట్ ఇచ్చాడు. కానీ వికెట్‌కీపర్‌సంజూశాంసన్ స్టంప్స్‌కి చాలా దగ్గరగా ఉండటంతో గ్లౌజ్‌లు తాకే బెయిల్స్ కింద పడ్డాయని రోహిత్‌ఫ్యాన్స్ ఆరోపించారు. అందుకు ప్రతిగా ఐపిఎల్ వివరణ ఇచ్చింది. సందీప్ వేసిన బంతి తగలడంతోనే బెయిల్స్ కిందపడినట్లు స్పష్టంగా ఉన్న విడియోను ఐపిఎల్‌షేర్‌చేసింది. మళ్లీ ముంబయి, బెంగళూరు మ్యాచ్‌లోను ఇదే తరహా ఘటన జరిగింది. 200పరుగుల ఛేదనలో రెండో ఇన్నింగ్స్‌లో హసరంగ వేసిన ఆరో ఓవర్‌లో రోహిత్‌క్రీజ్ వదిలి ముందుకొచ్చి ఆడేందుకు ట్రైచేసాడు. బంతి బ్యాట్‌కు తగలకుండా బ్యాటర్‌ప్యాడ్‌కు తగిలింది. హసరంగా అప్పీల్‌చేయగా అంపైర్‌నాటౌట్‌గా ప్రకటించాడు. బైలర్ రివ్యూకు ఆసక్తిచూపించలేదు. కానీ ఆర్సీబీ కెప్టెన్ ఫాప్ డుప్లెసిస్‌మాత్రం రివ్యూ తీసుకున్నాడు. అల్ట్రాఎడ్జ్‌లో బంతి రోహిత్ బ్యాట్‌కు తగలకుండా నేరుగా ప్యాడ్‌కే తగిలినట్లు తేలింది. బాల్‌ట్రాకింగ్‌చేయగా బంతి వికెట్లను తాకినట్లు తేలడంతో థర్డ్ అంపైర్ ఔట్‌గా ప్రకటించాడు. రోహిత్ క్రీజునుంచి వచ్చిన దూరం చెక్‌చేయకుండా బంతి వికెట్లకు తాకిందని గుడ్డిగా ఔట్ ఇచ్చారని రోహిత్‌ఫ్యాన్స్ మండిపడ్డారు. ఐసిసి నిబంధనలమేరకు స్టంప్స్‌నుంచి మూడు మీటర్లకంటే ముందుకువస్తే ఎల్బీడబ్ల్యు ఛాన్స్ లేదు. బెంగలూరు మ్యాచ్‌లో రోహిత్ స్టంప్స్‌నుంచి మూడు మీటర్లకంటే ఎక్కువదూరం వచ్చాడని, అక్కడే బంతి ప్యాడ్‌ను తాకిందని ఫ్యాన్స్ పేర్కొన్నారు. డిఆర్‌ఎస్‌లో దూరం చెక్‌చేయకుండా థర్డ్ అంపైర్ ఎలా డిసైడ్‌చేస్తాడని ప్యాన్స్ మండిపడ్డారు. రోహిత్ పరంగా అంపైర్లు తొందరపడ్డారని, అది ఔట్‌కాదని మహ్మద్‌కైఫ్, మునాఫ్ పటేల్‌వంటి మాజీలు కూడా పేర్కొన్నారు.


# ఐసిసి కొత్తమోడల్‌తో బిసిసిఐకి కాసుల పంట!



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) కొత్త మోడల్ ప్రకారం బిసిసిఐకి కాసుల వర్షం కురుస్తోంది. ఐసిసి సైకిల్‌లో ఏకంగా సాలీనా 230 మిలియన్ డాలర్లు అంటే మన లెక్కల్లో సుమారు 19వేల కోట్ల ఆదాయం రానున్నది. ఐసిసిలో మిగతా భాగస్వాములతోపోలిస్తే చాలా ఎక్కువ. ఐసిసికి వచ్చే 60 కోట్ల డాలర్ల ఆదాయంలో 38.5 శాతం బిసిసిఐకి దక్కుతుంది. వచ్చే ఐసిసి సైకిల్‌లో బిసిసిఐ ఏటా 230 మిలియన్ డాలర్లు అందుకుంటుంది. ఐసిసిలో బిగ్‌త్రీగా చెప్పే మూడు క్రికెట్‌బోర్డుల్లో బిసిసిఐ ఒకటి. మిగిలిన రెండు ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు, క్రికెట్ ఆస్ట్రేలియాలున్నాయి. ఇవిరెండూ అంత లాభసాటి ఆదాయాలతో లేవు. ఇసిబి ఏటా 41.33 మిలియన్ డాలర్లు, క్రికెట్ ఆస్ట్రేలియా ఏటా 37.53 మిలియన్ డాలర్లుసంపాదిస్తున్నాయి. ఐసిసి కేవలం మీడియా హక్కులరూపంలోనే నాలుగేళ్లలో 3.2 బిలియన్ డాలర్లు సంపాదిస్తోంది. వీటిలో అత్యధికంగా భారత మార్కెట్లనుంచే వస్తుంది. నాలుగేళ్ల ఐసిసి సైకిల్‌కు డిస్నీ స్టార్ ఏకంగా మూడు బిలియన్ డాలర్లు చెల్లించింది. ఈమూడుబోర్డుల తర్వాత పాకిస్థాన్ క్రికెట్‌బోర్డుకు ఏటా 30 మిలియన్ డాలర్లు అందుతాయి. బిసిసిఐకి మొత్తంగా ఈనాలుగేళ్లలో 924 మిలియన్ డాలర్లు ఆందుతాయి. ఐసిసి సంపాదన మరింతపెరిగితే బిసిసిఐ సంపాదన సులువుగానే బిలియన్ డాలర్ల మార్కు దాటేస్తుంది. ఇంగ్లండ్‌బోర్డుతోపోలిస్తే బిసిసిఐ ఆర్జన 82శాతం ఎక్కువ. ఇసిబి నాలుగేళ్లలో 165 మిలియన్ డాలర్లే సంపాదిస్తుంది. అయితే కొత్త పంపిణీ నమూనాపై మిగిలిన బోర్డులు ఫీడ్‌బ్యాక్ ఇవ్వాల్సి ఉంది. ఆ తర్వాతనే కొత్తమోడల్ అమలుకువస్తుంది.

# సుప్రీంకు అదానీ-హిండెన్‌బర్గ్‌పై నిపుణుల కమిటీ నివేదిక

**వాషింగ్టన్, మే 10:** అదానీ గ్రూప్‌పై అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ సంస్థ చేసిన సంచలన ఆరోపణలపై సుప్రీంకోర్టుకు నిపుణుల కమిటీ తన నివేదికను సమర్పించింది. అదానీగ్రూప్ మారిషస్ కేంద్రంగా కంపెనీలను ఏర్పాటు చేసి, వాటికి నిధులు మళ్లింపు చేసిందని, మారిషస్ నుంచి తన షేర్లను కొనిపిస్తూ కృత్రిమంగా వాటి ధరలు పెంచుకుంటూ పోయిందని, ఖాతాల్లో అవకతవకలకు పాల్పడిందని, రిలేటెడ్ పార్టీ లావాదేవీలను దాచి పెట్టిందంటూ హిండెన్‌బర్గ్ ఎన్నో సంచలన ఆరోపణలు చేసింది. అంతేకాకుండా తన ఆరోపణలకు మద్దతుగా ఓ నివేదికను విడుదలచేసింది. దీంతో అదానీ గ్రూపు షేర్లు యేడాది గరిష్టాల నుంచి 70శాతం వరకు పడిపోయి, తర్వాత కొంత కోలుకున్నాయి. హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు, అదానీ షేర్ల పతనం నేపథ్యంలో కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో హిండెన్‌బర్గ్ ఆరోపణలపై నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు సెబీని ఆదేశించింది. ఇందుకు రెండు నెలల గడువు ఇచ్చింది.



అలాగే సమాంతరంగా నిపుణులతో మరో కమిటీని నియమిస్తూ మార్చి 2న ఆదేశాలు జారీచేసింది. ఈ ఆరోపణల్లోని నిజా నిజాలపై నివేదిక సమర్పించాలని కోరింది. సెక్యూరిటీస్ చట్టం ఉల్లంఘనలు జరిగాయా, అదానీ గ్రూప్ విషయంలో నియంత్రణ సంస్థ వైఫల్యం ఉందా? ఇన్వెస్టర్లలో అవగాహన పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచించాలని ఆదేశించింది. దీంతో నిపుణుల కమిటీ తన నివేదికను సీల్డ్ కవర్‌లో ఈ నెల 8న సుప్రీంకోర్టుకు సమర్పించింది. చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ నెల 12న ఇది విచారణకు రానుంది.

మరోవైపు అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ సంస్థ చేసిన ఆరోపణల్లో వాస్తవాలను తేల్చేందుకు తమకు మరో ఆరు నెలల సమయం ఇవ్వాలంటూ సెబి సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై సుప్రీం కోర్టు విచారించాల్సి ఉంది.

# వాణిజ్యం

## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మే 10:** బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ వారం ప్రారంభం నుండి పెరుగుతున్న బంగారం ధరల దూకుడు తగ్గడం లేదు. బుధవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.250, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.280 మేర పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద ట్రేడవుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,100, 10 గ్రాముల 24 క్యారెట్లు



రూ.62,280 వద్ద కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950 వద్ద, 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద ట్రేడవుతోంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.57వేలు, 24క్యారెట్లు రూ.62,180 వద్ద ట్రేడవుతోంది. విశాఖపట్నం, విజయవాడ, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130గా ఉంది. కోల్‌కతాలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 22క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,420, 24 క్యారెట్లు రూ.62,640 వద్ద కొనసాగుతోంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 10:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. రోజంతా లాభనష్టాల మధ్య ఒడుదుడుకులకు గురైనప్పటికీ, చివర్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభాల్లోకి మళ్లాయి. ఓ వైపు ఆకర్షణీ య త్రైమాసిక ఫలితాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కలిసొచ్చినా, మరోవైపు అమెరికా ద్రవ్యోల్బణ గణాంకా లు వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో చివరికి సెన్సెక్స్ 179 పాయింట్లు పుంజుకొని 61,940.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 45.80 పాయింట్లు పెరిగి 18,311.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 8.199 రూపాయలుగా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## గో ఫస్ట్ దివాలా పిటిషన్‌కు ఎన్‌సిఎల్‌టి ఆమోదం


**ముంబై, మే 10:** ప్రముఖ విమానయాన సంస్థ గోఫస్ట్ దాఖలు చేసిన స్వచ్ఛంద దివాలా పరిష్కార ప్రక్రియ కోసం దాఖలు చేసిన పిటిషన్‌ను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ స్వీకరించింది. జస్టిస్ రామలింగం సుధాకర్, జస్టిస్ ఎల్ఎన్ గుప్తా నేతృత్వంలోని బెంచ్ ఈ మేరకు బుధవారం కీలక ఆదేశాలు వెలువరించింది. దివాలా పరిష్కారకర్తగా అభిలాష్ లాల్‌కు కంపెనీ నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. వాడియా గ్రూప్‌నకు చెందిన గోఫస్ట్ స్వచ్ఛంద దివాలా పిటిషన్‌పై విచారణ జరిపిన ఎన్‌సిఎల్‌టి, మే 4న ఆదేశాలు రిజర్వ్ చేసింది. త్వరితగతిన విచారణ జరపాలన్న విజ్ఞప్తి మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. గోఫస్ట్ చేయాల్సిన చెల్లింపులపై మారటోరియం విధించింది. అలాగే డైరెక్టర్ల బోర్డును సస్పెండ్ చేసింది. దివాలా పరిష్కార ప్రక్రియలో ఐఆర్‌పికి సాయమందించాలని సూచించింది. పరిష్కార ప్రక్రియ సమయంలో ఏ ఒక్క ఉద్యోగినీ తొలగించకూడదని ఆదేశం చింది.



ఎన్‌సిఎల్‌టి తీర్పును గోఫస్ట్ సిఇఒ కౌశిక్ కోనా స్వాగతించారు. ఈ ఆదేశాలను ఓ మైలురాయిగా చెప్పారు. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీ సంస్థ సకాలంలో ఇంజిన్లు సరఫరా చేయకపోవడం వల్ల తమ విమానాలు నిలిచిపోయాయని, తద్వారా ఆర్థికంగా నష్టం తలెత్తిందని గోఫస్ట్ వెల్లడించిన విషయం విదితమే.

## ఐపిఒకు జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రా

**ముంబై, మే 10:** గతకొన్ని నెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లలో ఐపిఒలు అడపదడప కనిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో తాజాగా జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ కంపెనీ కూడా తన ఐపిఒను మార్కెట్లో ఫ్లోట్ చేయాలని చూస్తోంది. జెఎస్‌డబ్ల్యూ గ్రూప్‌కు చెందిన జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపిఒ ప్రారంభించడానికి కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసింది. ఈ కంపెనీ పోర్టుల వ్యాపారంలో కొనసాగుతోంది. సజ్జల్ జిందాల్ నేతృత్వంలోని ఈ కంపెనీ ఐపిఒ ద్వారా 2,800 కోట్ల రూపాయలనుసమీకరించాలని నిర్ణయించింది. ఒక్కో షేరును రూ.2 ముఖ విలువతో ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థాపిత కార్గో హ్యాండ్లింగ్ కెపాసిటీ, హ్యాండిల్ చేయబడిన



కార్గో వాల్యూమ్‌లలో వృద్ధిపరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పోర్ట్ సంబంధిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల్లో ఒకటిగా ఉంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యంపరంగా దేశంలో రెండవ అతిపెద్ద వాణిజ్య పోర్ట్ ఆపరేటర్‌గా కంపెనీ కొనసాగుతోంది.

## టైర్ల తయారీ కంపెనీలకు భారీ లాభాలు!


**ముంబై, మే 10:** ప్రస్తుత యేడాది జనవరి-మార్చి త్రైమాసికంలో దేశీయ టైర్ల తయారీ సంస్థలు మెరుగైన లాభాలను సాధించాయి. తక్కువ రబ్బరు ఖర్చులు, భారత వాహన మార్కెట్లో అమ్మకాలు ఊపందుకోవడం వంటి అంశాలు కలిసొచ్చాయని కంపెనీలు తెలిపాయి. అంతేకాకుండా కంపెనీ మార్జిన్‌లను పెంచుకునేందుకు ఉత్పత్తుల ధరలు పెంచడం కూడా గణనీయమైన లాభాల వృద్ధికి కారణమని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడ్డాయి. సమీక్షించిన మార్చి త్రైమాసికంలో అపోలో టైర్స్ లాభాలు 4 రెట్లు వృద్ధితో రూ.113 కోట్ల నుంచి రూ.427 కోట్లకు పెరిగాయి. 2023 మొదటి మూడు నెలల్లో ఎంఆర్‌ఎఫ్, సియట్ వంటి



ఇతర దేశీయ టైర్ కంపెనీలకు కూడా లాభాలు తెచ్చిపెట్టాయి. సియట్ టైర్స్ లాభాలు ఐదు రెట్లు పుంజుకోగా, ఎంఆర్‌ఎఫ్ లాభం రెండింతలు పెరిగింది. గతేడాది మార్చి త్రైమాసికంతో పోలిస్తే టైర్ల తయారీలో వినియోగించే ముడి పదార్థాల ధరలు దాదాపు 11.2 శాతంతగ్గడంతో ఆదాయం 12శాతం పెరిగి రూ.6,247 కోట్లకుచేరుకుందని అపోలో టైర్స్ వెల్లడించింది. ఇటీవల కాలంలో కంపెనీ ఖర్చులు 5.6శాతం పెరిగాయి. ఇక అపోలో టైర్స్ ఒక్కో షేర్‌కు రూ.4 తుది డివిడెండ్‌ను ఇచ్చేందుకు కంపెనీ బోర్డు సిఫార్సు చేసింది.

## చిప్ వ్యాపారంపై వేదాంత ఫోకస్..

**ముంబై, మే 10:** వేదాంత లిమిటెడ్ తన సెమీకండక్టర్ వ్యాపారానికి సలహాదారుగా టెర్రీ డాలీని నియమించినట్లు ప్రకటించింది. దేశంలో అత్యాధునిక సెమీకండక్టర్ ఫ్యాబ్ యూనిట్, సెమీకండక్టర్ అసెంబ్లింగ్ అండ్ టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి వ్యూహాత్మక సలహాలు, ఇన్‌పుట్‌లను అందించేందుకు ఈ నియామకం దోహదపడనుంది.



టెర్రీ డాలీ నియామకంపై వేదాంత-ఫాక్స్‌కాన్ సెమీకండక్టర్స్ లిమిటెడ్ సిఇఒ డేవిడ్ రీడ్ సంతోషం వ్యక్తం చేశారు. శాంసంగ్‌తో అధునాతన సాంకేతికతపై వ్యూహాత్మక కూటమిని స్థాపించడంతో, ఐబిఎం మైక్రోఎలక్ట్రానిక్స్ వ్యాపారాన్ని కొనుగోలు చేయడంలో టెర్రీ కీలక పాత్ర పోషించారు. డాలీ ఐబిఎంలో 26 సంవత్సరాల పాటు పనిచేశారు. ఈ క్రమంలో కంపెనీలో అనేక హోదాల్లో సేవలు అందించారు. ఐబిఎం కంపెనీలో చేరడానికి ముందు టెర్రీ అమెరికా ఆర్మీలో అధికారిగా ఐదు సంవత్సరాల పాటు సేవలు అందించారు. ఆయన వెస్ట్ పాయింట్‌లోని యుఎస్ మిలిటరీ అకాడమీ నుంచి ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీతో గ్రాడ్యుయేట్, ఫ్లెచర్ స్కూల్ ఆఫ్ లా అండ్ డిప్లొమసీ, టఫ్ట్స్ విశ్వవిద్యాలయం నుంచి అంతర్జాతీయ సంబంధాలలో మాస్టర్స్ డిగ్రీని పూర్తిచేశారు. సెమీ కండక్టర్ పరిశ్రమ నుంచి నాయకులను ఆకర్షించడానికి వేదాంత ప్రపంచ వ్యాప్తంగా దూకుడుగా టాలెంట్ అక్విజిషన్ డ్రైవ్ నిర్వహిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.